ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-1-2023 బుధవారం సంపుటి : 28 సంచిక : 355, పేజీలు : 10+4 వెల : 6.50

**లక్నోలో కూలిన భవనం**
**ముగ్గురి మృతి**
**ఈ రిపబ్లిక్ డే పెరేడ్‌లో**
**అన్నీ ప్రత్యేకతలే**
5లో



## ఆస్కార్‌కు చేరువలో.. 'నాటు.. నాటు'

**ఉత్తమ ఒరిజినల్ సాంగ్‌కేటగిరీలోకి..**
**నామినేషన్‌రేసులో 10 భారత్ చిత్రాలు**

**లాస్‌ఏంజెల్స్,జనవరి 24:** భారీ టెక్నాలజీ విలువలతో దేశవిదేశాల్లోప్రకంపనలు సృష్టించిన ఎస్ఎస్ రాజమౌళి సినిమా ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటునాటు పాటకు ఆస్కార్ అవార్డు లభించింది. ఇప్పటికే అమెరికాలో గోల్డెన్‌గ్లోబ్ అవార్డులు సొంతంచేసుకున్నఈ పాటకు ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులుపెరిగారు. 95 అస్కార్ నామినేషన్స్‌లో నిలిచినసినిమాల జాబితాను మంగళవారం ఆస్కార్‌నిర్వాహకులుప్రకటించారు. ఈ జాబితాలో ఆర్‌ఆర్‌ఆర్ సినిమానుంచి నాటునాటు పాట ఉత్తమ ఒరిజినల్‌సాంగ్‌గా నామినేట్ అయింది. ఇటీవలే కాలిఫోర్నియా వేదికగాజరిగిన గోల్డెన్‌గ్లోబ్ అవార్డుల్లో ఈ చిత్రంలోని నాటునాటుపాటకి ఉత్తమ ఒరిజినల్‌సాంగ్‌కేటగిరీలో మొదటి బహుమ తిలభించిన సంగతి తెలిసిందే. చంద్రబోస్ రాసిన ఈ పాటకు ప్రముఖ సంగీతదర్శకుడు ఎంఎం కీరవాణి సంగీత దర్శకత్వం వహించారు. కేవలం గోల్డెన్ గ్లోబ్ అవార్డు ఒక్కటే కాదు. రెండురోజుల క్రితం జపాన్ 46వ అకాడమీ అవార్డుల్లో ఔట్‌స్టాండింగ్ ఫారిన్ ఫిల్మ్ కేటగిరీలోనూ అవార్డును ఆర్‌ఆర్‌ఆర్ దక్కించుకుంది. అవతార్:2, టాప్‌గన్, మావెరిక్ వంటి భారీ చిత్రాల్ని వెనక్కినెట్టి మరీ ఆర్‌ఆర్‌ఆర్ మూవీ అత్యుత్తమ విదేశీ చిత్రం కేటగిరీలో అవార్డునుసాధించింది. ఆస్కార్ నామినేషన్ రేసులో భారత్‌కిచెందిన మొత్తం 10 సినిమాలునిలిచాయి. రిషబ్‌శెట్టి నటించిన కాంతర సినిమా ఉత్తమచిత్రం, ఉత్తమనటుడు కేటగిరీల్లో ఆస్కార్‌నామినేషన్‌రేసులో నిలిచినా నిరాశే ఎదురైంది. ఆస్కార్ అవార్డులప్రధానోత్సవ కార్యక్రమం మార్చి 12న లాస్‌ఏంజెల్స్‌లోని ≫2



మంగళవారం హైదరాబాద్‌లో కొత్త సచివాలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సిఎం కెసిఆర్

# సర్వాంగుల సచివాలయం

**గడువులోగా నిర్మాణం పూర్తికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశం**
**అడుగడుగునా పరిశీలన జరిపిన సిఎం**
**పలు కట్టడాలలో మార్పులకు సూచనలు**
**కళాత్మకంగా దిద్దుతున్న మెరుగులు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి24:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సచివాలయ భవన నిర్మాణ పనుల పురోగతిని బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంగళవారం పరిశీలించారు. తుది మెరుగులు దిద్దుకుంటున్న సచివాలయ ముఖ ద్వారం మొదలుకొని నలు దిక్కులా కలియ తిరిగి అణువణువునా సిఎం కెసిఆర్ పరిశీలించారు. దాదాపు రెండు గంటలకు పైగా సాగిన సచివాలయ పనుల పురోగతి పరిశీలనలో,మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సహా ఇంజనీర్లకు వర్క్ ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. సిఎం కెసిఆర్ ప్రధాన ద్వారం గుండా పరిశీలన ప్రారంభించారు. రక్షణ వ్యవస్థలను అమరుస్తూ తుది దశకు చేరుకున్న కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పరిశీలిస్తూ ముందుకు సాగారు. ప్రధాన కట్టడానికి బయటి దిశగా నిర్మితమౌతున్న రోడ్లను పరిశీలించారు. అక్కడ నుంచి నేరుగా నైరుతి దిక్కుగా నడుచుకుంటూ వెళ్లిన ముఖ్యమంత్రి కెసిఆర్, అక్కడ బ్యాంకులు,క్యాంటీన్,ఏటీఎంలు,మీడియా సెంటర్ కోసం చేపట్టిన నిర్మాణాలను,సందర్శకుల కోసం నిర్మిస్తున్న వెయిటింగ్ గదులను కలియ తిరిగారు. అక్కడి సౌకర్యాలను తదితర వివరాలను, ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సిఎం కెసిఆర్‌కు తెలియజేశారు. సచివాలయ ఉద్యోగుల కోసం నైరుతి దిక్కున నిర్మితమౌతున్న ప్రార్థనా మందిరాన్ని సిఎం పరిశీలించారు. ఆ తర్వాత పడమటి దిక్కున ఉన్న అంతర్గత రోడ్లు, వాటి వైశాల్యం,తుది నిర్మాణాలకు వాడుతున్న సిమెంటు తదితర నాణ్యతా అంశాల గురించి ముఖ్యమంత్రి ఆరా తీశారు. సచివాలయం పడమటి భాగంలో సెక్రటేరియట్ ఉద్యోగుల ≫2

## వచ్చే 17న ప్రారంభం

**ఆవిష్కరణకు రానున్న స్టాలిన్, హేమంత్ సోరేన్, తేజస్వి యాదవ్**
**అదే రోజు పెరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి24:** తెలంగాణ నూతన సచివాలయ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఫిబ్రవరి 17(సిఎం కెసిఆర్ పుట్టిన రోజు)న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రెటేరియట్ బిల్డింగ్‌ను ఆవిష్కరించనున్నారు. ఆ రోజున మధ్యాహ్నం 11.30 గంటలకు ముహూర్తం నిర్ణయంచారు. మధ్యాహ్నం 12.30 గంటల వరకు నూతన సచివాలయ కార్యక్రమం పూర్తవుతుంది. సచివాలయ ప్రారంభోత్సవానికి ముందు వేద పండితులు వాస్తు పూజ, చండీయాగం, సుదర్శన యాగం,ఇతర క్రతువులు చేపట్టనున్నారు. అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా రాష్ట్ర కొత్త సచివాలయం ప్రారంభం కానుంది. తెలంగాణ సచివాలయ ఆవిష్కరణకు డిఎంకె అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, జార్కండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్,బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ తరఫున జెడీ(యు) జాతీయ అధ్యక్షుడు లలన్‌సింగ్, డాక్టర్ బి.ఆర్. ≫2

## ఫిబ్రవరి 5న నాండేడ్‌లో బిఆర్ఎస్ బహిరంగ సభ

**ఏర్పాట్లు చేస్తున్న నేతలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి24:** భారత్ రాష్ట్ర సమితి రెండో భారీ బహిరంగ సభ మహారాష్ట్రలోని నాందేడ్‌లో జరగనుంది. ఫిబ్రవరి 5న నిర్వహించే ఈ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు తెలంగాణ ప్రజా ప్రతినిధుల బృందం మంగళవారం నాందేడ్ తరలి వెళ్లింది. సభ కోసం నాందేడ్ నగరంలో న్యూ ముండా మార్కెట్ కమిటీ మైదాన్‌ను ఎంపిక చేశారు. తెలంగాణ ప్రభుత్వ విప్ బాల్కసుమన్, ఆదిలాబాద్, ఆర్మూర్, జుక్కల్ ఎమ్మెల్యేలు జోగు రామన్న, జీవన్‌రెడ్డి,షిండే,సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, టిఎస్ఐఐసి చైర్మన్ బాలమల్లుతో పాటు పలువురు సభ నిర్వహించే మైదానం,ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. బిఆర్ఎస్ మొదటి బహిరంగ సభ ఖమ్మంలో నిర్వహించగా, రెండో సభ మహారాష్ట్రంలోని నాందేడ్‌లో నిర్వహించనున్నారు. దీంతో సిఎం కెసిఆర్ సభకు ప్రాధాన్యం ≫7



నారాయణ పేటలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించి తీరుతాం

**జిల్లాలో మరికొన్ని లక్షల ఎకరాలకు సాగునీరు**
**తెలంగాణలోని రైతు పథకాలు దేశంలో ఇంకెక్కడా లేవు**
**సిరిసిల్లకు దీటుగా నారాయణపేట: మంత్రి కెటిఆర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 24 ప్రభాతవార్త:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు ఎవరెన్ని అవరోధాలు సృష్టించినా ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి పాలమూరు జిల్లాలో మరికొన్ని లక్షల ఎకరాలకు సాగునీరు అందించి తీరుతామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్‌శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లాలో శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మద్ అలీ. వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లతో కలిసి రూ.196 కోట్ల నిధులతో చేపట్టిన పలు అ అభివృద్ధి కార్యక్రమాలకు కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మిని స్టేడియం గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఉద్యమనేత తెలంగాణ సాధించిన కేసీఆర్ నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 11లక్షల ఎకరాలకు సాగు నీరు అందించి బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయా అని మంత్రి ప్రశ్నించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన 500 టీఎంసీ జలాలపై బీజేపీ ప్రజాప్రతినిధులు తీర్మానం చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. 24గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలు పక్క రాష్ట్రమైన కర్ణాటకలో ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. సిరిసిల్ల జిల్లా తరహాలో నారాయణపేట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరుతామని మంత్రి పేర్కొన్నారు. అంతకుముందు సింగారం చౌరస్తాలో రూ.62.10కోట్ల వ్యయంతో నిర్మించి సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. రూ.38.50కోట్ల వ్యవయంతో నిర్మించిన ఎస్పీకార్యాలయ భవనం,రూ.56కోట్ల వ్యవయంతో నిర్మించిన అప్పకపల్లి నుండి కోయిల్‌కొండ వరకు నిర్మించిన రెండు వరుసల రోడ్డును కోటి రూపాయలతో నిర్మించిన సేవాలాల్ భవనం మరో కోటి రూపాయలతో రజకుల దోబీగాట్ రూ.1.75కోట్లతో ధన్వాడ తహసిల్దార్ ≫7



కొండగట్టులో మంగళవారం అభిమానులకు అభివాదం చేస్తున్న పవన్

## బిజెపి కాదంటే ఒంటరి పోటీ

**తెలుగు ప్రజల కోసం తుది దాకా పోరాడుతా**
**అంజన్న ఆలయంలో 'వారాహి'కి పూజలు జరిపిన పవన్ కల్యాణ్**

**మల్యాల (జగిత్యాల జిల్లా), ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల అభివృద్ధి సంక్షేమ కోసం తాను తుది శ్వాస వరకు పనిచేస్తానని జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకున్న అనంతరం తన ప్రచారరథం వారాహికి వాహన పూజలను వేద పండితులతో శాస్త్రోత్సకంగా నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తాను గతంలో కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకున్న అనంతరం ≫2

**హైదరాబాద్ సిబిఐ కోర్టుకు వివేకా**
## హత్యకేసు ఫైళ్లు
**ఇక తెలంగాణ నుంచి సాగనున్న విచారణ** 7లో

## అమెరికాలో కాల్పుల మోత

**మూడు రోజుల్లో 20 మంది పైగా మృతి**



**వాషింగ్టన్, జనవరి24:** అగ్రరాజ్యం అమెరికాలో తుపాకీ సంస్కృతి పెట్రేగిపోతోంది. కాల్పుల గర్జనకు అనేక మంది అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నారు. విచ్చలవిడిగా పెరిగిన తుపాకుల వినియోగంతో కాలు బయటపెట్టాలంటేనే భయపడే పరిస్థితి నానాటికీ పెరుగుతోంది. తాజాగా గంటల వ్యవధిలో నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో దుండగులు జరిపిన కాల్పుల్లో 20 మందికి పైగా బలయ్యారు. కాలిఫోర్నియా లోని లాస్ ఏంజెలెస్ కౌంటీ ≫2



## కెసిఆర్ సర్కార్‌కు కౌంట్ డౌన్

**తెలంగాణలో సబ్బండ వర్గాలు రోడ్డున పడ్డాయి**
**బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్**
**రుణమాఫీ, నిరుద్యోగ భృతి ఏదీ?: బండి సంజయ్**
**మహబూబ్‌నగర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి24,ప్రభాతవార్త:** కేసీఆర్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది..నేను చాలా రాజకీయ పార్టీలను చూశాను.. తెలంగాణ కేసీఆర్ సర్కార్‌పై ఉన్న వ్యతిరేకత మరెక్కడా చూడలేదు.. ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ఈప్రభుత్వం మీద వారిలో ద్వేషం ఉన్నది..అహంకారంతో పని చేస్తున్నారు..7స్టార్ ఫార్మ్ హౌస్ నుంచి తాంత్రిక భావాలతో పాలన చేస్తున్న వ్యక్తి కేసీఆర్..అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్ల తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకు పోయిందన్నారు. ఎనిమిదేండ్లల్లో 5లక్షల కోట్ల అప్పు చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మత్తులో ఊగుతుందని, రాచరిక పాలన నడుస్తుందని విమర్శించారు. 60మందికి పైగా సర్పంచులు ≫7

## టీచర్ల బదలీల్లో జీరో సర్వీసు?

**రెండేళ్ల సర్వీస్ కొనసాగిస్తే నష్టమంటున్న సంఘాలు**
**మార్గదర్శకాలను సిద్ధం చేస్తున్న విద్య శాఖ**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న బదలీల్లో జీరో సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులకు అవకాశం కల్పిస్తారా? లేదా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. 2018లో జరిగిన బదలీల్లో 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి బదలీలకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తద్వారా అప్పటి వరకు 3 సంవత్సరాల సర్వీస్ కాస్త 2 సంవత్సరాలకు కుదించారు. అయితే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత పరిపాలన సౌలభ్యం కోసం 10 జిల్లాలను కాస్త 33 జిల్లాలుగా మార్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులను క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం జీవో 317 ప్రకారం 33 జిల్లాలకు కేటాయించారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులను కూడా జిల్లాలకు కేటాయించారు. అది 2021 జనవరిలో ఈ బదలీలు జరిగాయి. అంటే 317 ద్వారా జరిగిన బదలీలు పూర్తయి ఏడాది మాత్రమే పూర్తయింది. అయితే ఇందులో కొందరు స్పౌజ్‌ల ద్వారా.. మ్యూచివల్ ద్వారా బదలీలు పొందిన వారు బదలీ అయి ఏడాది కూడా కాలేదు. దీంతో ఇప్పుడు ఉపాధ్యాయులకు బదలీలకు 2018లో అమలు చేసిన 2 సంవత్సరాల సర్వీస్‌ను అమలు చేస్తే ఎక్కువ మందికి బదలీలకు అవకాశం రాదు. కేవలం లాంగ్ స్టాడింగ్‌లో ఉన్న వారికి మాత్రమే ఇందులో బదలీలకు అవకాశం ఉంటుంది. కాబట్టి బదలీలకు 2 సంవత్సరాల సర్వీసు కాకుండా జీరో సర్వీస్‌ను ప్రామాణికంగా తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. అయితే ఉపాధ్యాయ సంఘాలు ఇచ్చిన విజ్ఞప్తులను మంత్రులు, అధికారులు స్వీకరించారు.. కానీ వాటికి సంబంధించి ఉపాధ్యాయ సంఘాలకు మాత్రం జీరో సర్వీస్‌ను బదలీలకు అంగీకరిస్తామని ప్రభుత్వం గానీ, విద్యా శాఖ అధికారులు గానీ హామీ ఇవ్వలేదు. దీంతో మరో మూడు రోజుల్లో ప్రారంభం కానున్న బదలీలకు సంబందించి జీరో సర్వీస్‌కు అవకాశం ఇస్తారా? లేదా? అనేది సందిగ్ధంలో ఉపాధ్యాయ లోకం ఉంది. బదలీలకు సంబంధించి విద్యా ≫2



మంగళవారం హైదరాబాద్‌లో కొత్త సచివాలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సిఎం కెసిఆర్

# సర్వాంగుల సచివాలయం

≫ ఉపయోగార్థం నిర్మితమవుతున్న భవనాన్ని కూడా సిఎం పరిశీలించారు. దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న వసతులను పరిశీలించారు. వెహికల్ పార్కింగ్‌లను కూడా సిఎం కెసిఆర్ సందర్శించారు.
అక్కడి నుంచి తిరిగి నేరుగా సచివాలయ ప్రధాన ద్వారా గుండా మెట్లెక్కి మొదటి ఫ్లోరుకు చేరుకున్నారు. మెట్లకు కుడి ఎడమ పక్కన ఏర్పాటు చేయాల్సిన అంశాల గురించి ఇంజనీర్లకు సూచించారు. మొదటి ఫ్లోరు కలియదిరిగిన సిఎం కెసిఆర్ లిఫ్ట్ ద్వారా 6వ ఫ్లోరులోని సిఎం ఛాంబర్‌కు చేరుకున్నారు. అక్కడ జరుగుతున్న ఫాల్స్ సీలింగ్,వుడ్ పానెలింగ్,ఏసీ ఫిట్టింగ్స్,తదితర తుది మెరుగుల పనులను సిఎం కెసిఆర్ క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం చీఫ్ సెక్రటరీ ఛాంబర్‌ను,సిఎంవో కార్యదర్శులు,పీఆర్వోలు, తదితర సిఎంవో సిబ్బంది సహా ప్రభుత్వ సలహాదారుల కోసం నిర్మించిన కార్యాలయాలను సిఎం పరిశీలించారు. సిఎం ఛాంబర్‌లో మార్పులు చేపట్టాలని సూచనలు చేశారు. అదే ఫ్లోర్ మీద ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాల్లను వాటిల్లో చేపట్టిన ఫాల్స్ సీలింగ్ పనులను పరిశీలించారు.కారిడార్లలో తుది దశకు చేరుకున్న మార్బుల్ పాలిషింగ్,పెయింటింగ్ పనులను,ఎలివేషన్‌లో భాగంగా జీఆర్సీతో చేసే కళాకృతులను,చివరిదశ పనులను మరింత సృజనాత్మకంగా నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. సచివాలయంలో నిరంతరం ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే దిశగా ఏర్పాటు చేసిన సిగ్నల్ బూస్టింగ్ సిస్టమ్‌ను సిఎం పరిశీలించారు. 6వ అంతస్తు నుంచి అటు హుస్సేన్‌సాగర్ తీరం వైపు నిర్మితమౌతున్న కట్టడాలను కిటికీ నుంచి బయటికి వంగి క్షుణ్ణంగా పరిశీలించి చూశారు.
ఇంటీరియర్ డిజైన్లు,కరెంటు పనులు,ఏసీల ఫిటింగ్,పిల్లర్లకు,స్థంభాలకు జరుగుతున్న కళాత్మక ఆర్ట్ వర్కు పనులు,పెయింటింగ్ పనులను పరిశీలించిన సిఎం నిర్మాణ సంస్థ ప్రతినిదులకు పలు సూచనలు చేశారు. ప్రీమియం మార్బుల్ స్టోనింగ్ పనులను, వుడ్ వర్క్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రానైట్ ఫ్లోరింగ్,మార్బుల్ ఫ్లోరింగ్,ఫాల్స్ సీలింగ్,జీఆర్సీ పనుల,లిఫ్టుల పనుల తీరును సిఎం అడిగి తెలుసుకున్నారు. 6వ ఫ్లోర్ నుంచి లిఫ్ట్ ద్వారా కిందికి దిగిన సిఎం మొదటి అంతస్తుకు చేరుకున్నారు. అక్కడి నుంచి మెట్లు దిగి ప్రధాన ద్వారానికి ఎదురుగా రెండు వైపుల ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసిన ఫౌంటేన్లను పరిశీలించారు. ఉత్తర తూర్పు ఈశాన్య దిశగా నిర్మితమౌతున్న లాన్‌లను,రోడ్లు,పార్కింగ్‌తో పాటు గార్డెనింగ్ పనులను పరిశీలించారు. మ్యాపు ద్వారా అన్ని నిర్మాణాల తీరును పరిశీలిస్తూ,వర్క్ ఏజెన్సీలను,మంత్రిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి కాలి నడకన కలియదిరుగుతూ రాళ్ల మీద నడుస్తూ, నిర్మాణానికి ఉపయోగించే కర్రలు,ఇనుప సామాగ్రిని దాటుతూ ముందుకు సాగారు. వీఆర్వో టెక్నాలజీతో ఏర్పాటు చేసిన ఏసీ ప్లాంట్లను జనరేటర్లను,అత్యున్నత స్థాయి రక్షణ కోసం నెలకొల్పిన ఫైర్ ఫైటింగ్ సిస్టమ్‌ను సిఎం పరిశీలించారు. సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను పరిశీలించారు.ల్యాండ్ స్కేప్ పనులు,సివరేజ్ వర్క్,రెడ్ సాండ్ స్టోన్,ఫైర్ వర్క్,ఎలక్ట్రికల్ వర్క్ ఫ్లోర్ పనులపై ఇంజనీర్లకు మంత్రి ప్రశాంత్‌రెడ్డికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ వెంట రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి,ఎమ్మెల్సీలు మధుసూధనాచారి,పల్లా రాజేశ్వర్‌రెడ్డి,ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య,అరూరి రమేశ్,దివాకర్‌రావు బిఆర్‌ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్,ఆర్ అండ్ బి ఈఎన్సీ గణపతిరెడ్డి, ప్రభుత్వ నిర్మాణ సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ, షాపూర్ జీ పల్లోంజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీచర్ల బదలీల్లో జీరో సర్వీసు?

≫ శాఖ రూపొందించిన మార్గదర్శకాల్లో 2 సంవత్సరాల సర్వీస్‌నే ప్రామాణికంగా తీసుకోకుండా జీరో సర్వీస్ ఉన్న వారికి కూడా బదలీలకు అవకాశం కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మంగళవారం విద్యాశాఖ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:24/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 287963
2nd Prize Rs.7000/- 02812
3rd Prize Rs.3500/-
03247 09488 32491 43745 61301
74587 84507 92225 96015 96900
4th Prize Rs.200/-
0210 2072 2522 2528 3266 4199 5056
7309 8068 9273
5th Prize Rs.100/-
1820 2787 3988 4235 5712 6636 7649
8096 8906 9996
6th Prize Rs.50/-
0001 1873 3028 4738 5801 7503 9151
0024 1874 3254 4789 5820 7511 9394
0215 2032 3640 4853 5831 7630 9514
0421 2055 3672 4900 5928 7713 9597
0536 2204 3703 5011 5931 7967 9626
0564 2216 3726 5070 5994 8037 9705
0590 2366 3730 5109 6293 8053 9895
0619 2412 3768 5135 6620 8088 9912
0736 2614 3802 5229 7075 8437 9945
0787 2616 3898 5324 7103 8557 9966
0841 2644 4037 5371 7262 8566
0902 2649 4064 5467 7318 8668
0984 2800 4464 5520 7356 8934
1234 2886 4639 5640 7426 9005
1360 2910 4695 5734 7444 9035

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 765478
2nd Prize Rs.7000/- 50116
3rd Prize Rs.3500/-
24661 25563 26089 27233 37320
40786 45158 58039 60829 72048
4th Prize Rs.200/-
1004 3009 3243 3570 3798 4654 4943
7956 8493 8838
5th Prize Rs.100/-
0561 1109 1406 3200 3727 5446 5487
6711 8265 8800
6th Prize Rs.50/-
0045 1537 2725 4339 6474 7448 9285
0087 1559 2784 4570 6520 7574 9353
0205 1589 2927 4599 6557 7797 9466
0709 1633 3058 4645 6567 7799 9519
0736 1692 3078 4922 6765 7940 9638
0938 1872 3111 4925 6972 8111 9782
0971 1900 3208 4933 7013 8223 9812
1077 1901 3589 5015 7120 8259 9827
1085 1993 3740 5100 7130 8323 9862
1326 2066 3764 5575 7180 8368 9985
1351 2167 4019 5850 7218 8387
1395 2185 4171 5876 7366 8446
1419 2294 4177 6016 7383 8770
1451 2472 4295 6033 7401 8905
1504 2710 4310 6090 7417 9193

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:24/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 162947
2nd Prize Rs.7000/- 95824
3rd Prize Rs.3500/-
02936 06666 12874 13126 21975
59075 65201 78394 82420 85047
4th Prize Rs.200/-
0041 1132 1768 2629 3895 6248 6792
7445 7528 8247
5th Prize Rs.100/-
0530 0720 1870 3558 4204 5480 6066
6306 6861 7844
6th Prize Rs.50/-
0178 1456 2686 4613 6340 7952 8925
0319 1525 2722 4643 6342 7992 8986
0324 1527 3237 4745 6538 8125 9107
0353 1625 3439 4882 6628 8138 9138
0384 1722 3461 4944 6719 8155 9435
0647 1746 3469 4961 6880 8341 9453
0814 1748 3562 5102 7148 8431 9513
0822 1815 3639 5226 7247 8438 9701
0828 1842 4117 5289 7415 8443 9956
0859 2025 4133 5443 7444 8563 9984
1064 2223 4365 5621 7455 8614
1077 2236 4383 5783 7462 8619
1095 2247 4450 5832 7579 8632
1115 2267 4528 6048 7602 8768
1440 2317 4546 6332 7925 8783

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 719536
2nd Prize Rs.7000/- 75319
3rd Prize Rs.3500/-
13798 17321 36089 37038 56233
73040 79387 81392 92970 99018
4th Prize Rs.200/-
1586 1592 2165 2463 3314 3807 4115
4595 4726 7730
5th Prize Rs.100/-
0718 1190 1535 2795 5855 6560 6644
6961 8692 9905
6th Prize Rs.50/-
0067 1575 2547 3684 5452 7124 9097
0117 1644 2616 3726 5461 7125 9108
0204 1690 2655 4016 5491 7259 9213
0260 1749 2771 4124 5522 7303 9320
0392 1760 2898 4404 5529 7499 9459
0413 1862 2920 4411 5844 7551 9501
0462 1892 3002 4434 5983 7783 9608
0755 1977 3137 4448 6420 8163 9626
0764 2017 3146 4541 6544 8234 9679
0856 2074 3213 4561 6652 8256 9852
1197 2081 3224 4943 6688 8354
1251 2083 3269 5061 6740 8572
1286 2212 3300 5108 6954 8852
1399 2254 3306 5143 6975 8902
1501 2330 3448 5346 7011 8954

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:24/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 663482
2nd Prize Rs.7000/- 47053
3rd Prize Rs.3500/-
18137 27674 29046 30900 35980
55114 60829 61862 87248 96392
4th Prize Rs.200/-
0421 0772 2353 3430 3573 6590 7943
8374 9185 9424
5th Prize Rs.100/-
0384 0399 1222 2030 2102 3031 3771
4370 9306 9527
6th Prize Rs.50/-
0088 1572 2993 4642 5830 7608 9165
0313 1596 3221 4654 5856 7694 9289
0339 1625 3248 4702 5939 7800 9345
0410 1670 3268 4740 5982 7841 9384
0484 1771 3314 4805 6164 7954 9402
0582 1772 3601 4871 6294 7986 9895
0615 1931 3691 4920 6502 8018 9920
0637 2022 3759 4949 6517 8022 9938
0641 2076 3919 5283 6546 8145 9957
0708 2136 3934 5583 6772 8699 9981
0888 2454 4019 5606 7173 8709
0899 2549 4209 5735 7432 8938
0950 2553 4452 5755 7501 8995
1042 2724 4554 5792 7506 9089
1444 2850 4569 5825 7549 9116

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 523259
2nd Prize Rs.7000/- 35819
3rd Prize Rs.3500/-
11205 12291 25316 33459 65846
73416 73927 80396 93979 95312
4th Prize Rs.200/-
1467 2044 2501 3083 3193 3591 6057
7693 8224 9853
5th Prize Rs.100/-
1827 2110 3513 3567 3774 4219 7690
9095 9507 9955
6th Prize Rs.50/-
0163 1719 3258 5270 6556 7909 9529
0181 1806 3273 5334 6629 7950 9714
0313 1815 3570 5347 6776 7975 9716
0338 2083 3653 5564 6804 7980 9734
0403 2473 3810 5813 6983 8192 9746
0829 2511 4179 5900 7041 8498 9758
0862 2587 4216 5950 7085 8782 9786
0947 2610 4283 5960 7091 8786 9802
0987 2658 4414 6036 7099 8915 9957
1188 2693 4475 6209 7186 9040 9993
1243 2723 4537 6334 7254 9043
1270 2989 4600 6358 7346 9144
1362 3042 4617 6371 7383 9185
1365 3085 4864 6377 7476 9224
1715 3161 5125 6449 7644 9339

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:24/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 259228
2nd Prize Rs.7000/- 38942
3rd Prize Rs.3500/-
02520 06150 15378 20405 28064
46142 62952 68970 97963 99939
4th Prize Rs.200/-
0667 2702 3400 4442 4642 5855 6693
7468 8289 9209
5th Prize Rs.100/-
0133 1769 5913 6076 6102 6284 6924
8192 8453 9933
6th Prize Rs.50/-
0020 1172 2534 3696 4877 5867 8350
0088 1241 2552 3788 4879 5959 8419
0182 1302 2588 3888 4979 6009 8477
0232 1440 2630 3993 5082 6050 8571
0345 1452 2636 4065 5124 6200 8626
0363 1568 2794 4103 5279 6329 8643
0371 1574 2812 4207 5284 7510 9482
0601 2004 2867 4415 5310 7635 9682
0716 2164 2871 4496 5330 7668 9690
0735 2166 3081 4536 5331 7718 9806
0798 2187 3112 4574 5371 7776
0816 2220 3314 4614 5460 7803
1055 2243 3377 4621 5489 7889
1139 2395 3524 4673 5642 8154
1157 2436 3645 4685 5725 8280

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 947386
2nd Prize Rs.7000/- 45941
3rd Prize Rs.3500/-
00889 32763 33896 34892 35754
45506 55758 56368 87456 87667
4th Prize Rs.200/-
1389 2427 2519 3024 3593 4725 4790
5629 7063 9041
5th Prize Rs.100/-
0005 1450 1737 3989 4002 4493 4600
5281 5681 7642
6th Prize Rs.50/-
0134 1421 2988 3964 5602 7200 8864
0151 1545 3022 4192 5818 7290 8963
0187 1684 3026 4263 5878 7647 9082
0280 1991 3035 4286 5995 7692 9324
0467 2117 3043 4313 6219 7724 9347
0538 2212 3094 4645 6288 7734 9397
0626 2263 3190 4680 6361 7827 9619
0728 2366 3290 4969 6524 7929 9822
0740 2409 3369 5041 6581 8091 9853
0847 2435 3416 5075 6660 8192 9977
0988 2458 3464 5103 6704 8210
1044 2461 3695 5187 6752 8639
1071 2663 3703 5198 6855 8660
1092 2773 3845 5456 7163 8694
1362 2960 3893 5495 7196 8779

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:24/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 132613
2nd Prize Rs.7000/- 28483
3rd Prize Rs.3500/-
03951 07474 17538 26541 27134
35076 57197 58236 61465 67089
4th Prize Rs.200/-
0262 0304 0834 2568 3113 3579 4396
5978 6434 7752
5th Prize Rs.100/-
1523 3233 3348 4205 4814 6782 7023
7395 8410 8688
6th Prize Rs.50/-
0056 1876 3198 4679 5867 7596 9218
0084 1924 3285 4711 6130 7721 9452
0117 1961 3388 4741 6164 7892 9467
0192 2172 3412 4755 6219 7904 9496
0478 2174 3591 4836 6278 8043 9537
0548 2197 3707 4983 6385 8193 9583
0650 2324 3755 5025 6695 8256 9668
0721 2585 3766 5112 6709 8470 9708
0887 2705 3806 5176 6744 8530 9760
0952 2843 3842 5302 6760 8614 9843
1140 2852 4036 5376 7020 8632
1411 2918 4175 5513 7330 8711
1584 2919 4259 5672 7394 8806
1594 3060 4335 5684 7462 8945
1620 3103 4452 5840 7588 9072

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 334671
2nd Prize Rs.7000/- 63210
3rd Prize Rs.3500/-
11574 20495 39437 55577 56799
56942 68492 73429 81166 82979
4th Prize Rs.200/-
0545 0907 2999 3338 4514 5400 6941
7386 8070 9102
5th Prize Rs.100/-
0727 2522 3843 4273 5451 5512 5746
6420 7449 9540
6th Prize Rs.50/-
0067 1707 3041 4324 5712 7121 8987
0165 1758 3059 4487 5834 7273 8990
0225 1786 3205 4730 5902 7394 9188
0236 1824 3235 4848 6069 7447 9260
0253 1855 3272 4955 6172 7536 9508
0335 1859 3366 4976 6201 7645 9545
0596 1943 3550 5073 6499 7993 9737
0605 1950 3605 5141 6520 8037 9888
0950 1956 3606 5361 6577 8099 9892
0951 2019 3687 5488 6607 8115 9893
0998 2042 3711 5529 6638 8123
1181 2527 3756 5540 6860 8220
1219 2532 3801 5545 6984 8431
1259 2547 3894 5645 7039 8741
1469 2960 4075 5673 7095 8840

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:24/01/23

SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 153510
2nd Prize Rs.7000/- 64917
3rd Prize Rs.3500/-
18465 29534 31650 31735 42909
53340 64244 75844 86675 97429
4th Prize Rs.200/-
1253 3032 4763 6254 7087 7157 8403
8569 8804 9446
5th Prize Rs.100/-
1659 3740 4403 4568 4899 6482 6697
7585 7746 8745
6th Prize Rs.50/-
0039 1375 2793 4148 5228 7995 9181
0093 1377 2906 4222 5257 8093 9292
0127 1445 3095 4297 5400 8341 9302
0411 1458 3127 4385 5523 8529 9364
0598 1615 3169 4486 5563 8613 9403
0642 1741 3241 4630 6255 8663 9509
0643 1876 3258 4700 6553 8799 9608
0670 2001 3383 4774 6614 8869 9741
0793 2089 3617 4789 6672 8870 9867
0906 2267 3758 4888 6762 8886 9883
0923 2284 3761 4928 7011 8888
1165 2337 3810 4939 7213 8900
1279 2461 3842 5089 7296 8917
1285 2470 3884 5129 7754 9175
1307 2693 4064 5219 7923 9177

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 728378
2nd Prize Rs.7000/- 41520
3rd Prize Rs.3500/-
17560 28111 28735 39609 41285
52106 63207 74389 85585 96530
4th Prize Rs.200/-
0635 3053 6477 7000 7039 7581 8295
8427 8999 9674
5th Prize Rs.100/-
0238 0696 0750 2282 2981 3553 4095
4907 6123 6157
6th Prize Rs.50/-
0004 1703 2947 4455 5632 7199 9230
0007 1716 3096 4681 5651 7487 9344
0067 1718 3429 4693 5679 7732 9366
0163 1837 3496 4695 5782 7827 9379
0229 1844 3611 4780 5808 8290 9520
0332 1902 3618 4841 5899 8440 9544
0364 2084 3626 4846 5939 8623 9721
0475 2142 3700 4929 6271 8689 9722
0737 2149 3866 4998 6420 8754 9821
0830 2400 3877 5021 6441 8774 9937
0913 2505 3938 5050 6597 8818
0933 2566 4016 5209 6599 8821
0997 2628 4129 5466 6799 8890
1093 2682 4156 5532 6954 8942
1345 2942 4178 5570 6969 9189

# వచ్చే 17న ప్రారంభం

≫ అంబేద్కర్ మునిమనుమడు ప్రకాశ్ అంబేద్కర్ తదితర ప్రముఖులు హాజరు కానున్నారు. నూతన సచివాలయం ఆవిష్కరణానంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ సభ జరుగనుంది. ఈమేరకు రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.
గతంలో ఉన్న సచివాలయ బ్లాక్‌ల స్థానంలో అత్యాధునిక పాలన సౌధాన్ని నిర్మించే పనులు 2020 జనవరి 4వ తేదీన ప్రారంభమయ్యాయి. నిర్మాణం రెండేళ్లలో పూర్తయింది. ఈ ఏడంతస్తుల నూతన సెక్రటేరియట్ భవనం హుస్సేన్ సాగర్ సరస్సు వద్ద ఉంది. దాదాపు పూర్తి కావొస్తున్న దశకు చేరింది. అన్ని ఆధునిక వసతులతో దీనిని నిర్మించారు. మొదట రూ.400 కోట్లు, ఆ తర్వాత రూ.617 కోట్ల అంచనా వ్యయంతో భవన నిర్మాణాన్ని చేపట్టారు. సచివాలయం ప్రాంగణం మొత్తం విస్తీర్ణం 26.98 ఎకరాలు కాగా వాస్తు దోషాలను నివారించి దీర్ఘ చతురస్రాకారంలో 20 ఎకరాల్లో కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు ఉట్టి పడేలా దక్కన్, కాకతీయ శైలి ఉండేలా ఆస్కార్ అండ్ పొన్ని అర్కిటెక్ట్స్ భవన నమూనా సిద్ధం చేశారు. భవనం లోపలికి గాలి,వెలుతురు ధారాళంగా వచ్చేలా విశాలమైన కారిడార్లతో నిర్మాణం చేపట్టారు. గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు ఆరు అంతస్తుల్లో సచివాలయ ప్రధాన భవనాన్ని నిర్మించారు. దీని విస్తీర్ణం 7.88 లక్షల చదరపు అడుగులు, మధ్యలో భవనం పైన ఐదు అంతస్తుల మేర భారీ గుమ్మటాలతో కూడిన సెంటల్ టవర్స్ నిర్మాణం అవుతోంది. అతిథుల కోసం నిర్మిస్తున్న ఈ పోర్టికో టవర్స్‌ను... అర్నమెంటల్ డోమ్స్,కార్వింగ్స్‌తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు.
భవనంపై మొత్తం 34 గుమ్మటాలు ఏర్పాటు చేయగా... తూర్పు,పశ్చిమ వైపుల్లో భవనం మధ్యలో రెండు అతిపెద్ద గుమ్మటాలు,వాటిపై జాతీయ చిహ్నాలు ఏర్పాటు చేశారు. కాంస్యంతో 18 అడుగుల ఎత్తు,ఐదు టన్నుల బరువుతో జాతీయ చిహ్నాలను ప్రత్యేకంగా తయారు చేయించారు. దీర్ఘ చతురస్ర ఆకారంలో ఉండే భవనం మధ్యలో విశాలమైన కోర్టు యార్డ్ వచ్చేలా నిర్మాణం చేశారు. మధ్యలో భారీ ఫౌంటేయిన్ రానుంది. తెలంగాణ సచివాలయం 28 ఎకరాల విస్తీర్ణంలో సుందరంగా సిద్దమవుతోంది. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 10,51,676 చదరపు అడుగులు కాగా, 265 అడుగుల ఎత్తున నిర్మించారు. 11 అంతస్తుల ఎత్తుతో నిర్మాణం కనిపించినా ఆరో అంతస్తులో పరిపాలన కేంద్రీకృతం కానుంది. ముఖ్యమంత్రి కార్యాలయం ,మంత్రివర్గ సమావేశ మందిరం ఆరోఅంతస్తులో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న 16 మంది మంత్రుల కార్యాలయాలను 2 నుంచి 5 అంతస్తుల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఒకటి,రెండు అంతస్తుల్లో సాధారణ పరిపాలన, ఆర్థిక శాఖల కార్యాలయాలు ఉంటాయి. 3 నుంచి 5 అంతస్తుల్లో ఇతర శాఖల కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యమంత్రి,మంత్రుల వాహనాలకు వేర్వేరుగా పార్కింగ్ సదుపాయం సిద్దమవుతోంది.

# బిజెపి కాదంటే ఒంటరి పోటీ

≫ వెళ్తున్న క్రమంలో పెద్ద విద్యుత్ తీగల ప్రమాదం ఉండి బయటపడ్డానని ఈ సంఘటనలో తాను సురక్షితంగా బయటపడడం శ్రీ ఆంజన్న స్వామివారి దయ వల్లనే తిరిగి తెలంగాణ తల్లి గడ్డపై పునర్జన్మను పొందినట్లుగా పేర్కొన్నారు. తాను ఎంతగానో విశ్వసించే శ్రీ స్వామివారి సన్నిధీ లోనే తన వారాహి వాహన పూజలు నిర్వహించేందుకు వచ్చానని ఆయన అన్నారు. ఎంతో పోరాట పటిమ కలిగిన తెలంగాణ ప్రాంత ప్రజలు, ఏపిలోని ప్రజల అభివృద్ధి కోసం జనసేన పోరాటం చేస్తుందని, ఏపిలో పొత్తుల అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తాము బిజెపితోనే ఉన్నామని.. ఉంటామని... లేదంటే 2024లో ఒంటరిగా నైనా పోటి చేసి తీరుతామని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని ఓట్లు చీలకుండా పౌరులు తమ ఓటు ఆయుధాన్ని సద్వినియోగం జరగాలని, వారం రోజుల్లో ఎన్నికలపై స్పష్టత వస్తే పొత్తులపై ఆలోచిస్తామన్నారు. పొత్తుల విషయంలో అన్ని పార్టీలు మల్లగుల్లాలు పడుతున్నాయని, ఎన్నికలు ప్రకటించే వరకు ఈ సందిగ్ధత తేలిపోతుందన్నారు.

**రెండు రాష్ట్రాల ఎన్నికల్లో నిలబడతాం**

రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం జనసేన వచ్చే ఎన్నికల్లో ఎన్నికల బరిలో ఉంటుందని కూడా ఆయన స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసమే జనసేన పనిచేస్తుందని, సామాన్యుల కోసం తాను ఉన్నానని, ప్రజలు విజయం సాధించే వరకు పోరాటం సాగుతుందని పవన్ అన్నారు.

**జై తెలంగాణ.... నినాదం ఇచ్చిన పవన్**

తాను ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డ తెలంగాణ తల్లికి, నాపై దయ ఉంచిన కొండగట్టు అంజన్న స్వామివారికి పాదాభివందనాలంటూ జై తెలంగాణ నినాదాలు ఇచ్చారు పవన్ కళ్యాణ్. తెలంగాణ రాష్ట్రంలో కూడా మీ అందరి కోసం పనిచేస్తా, ఎన్నికలలో పోటీ చేస్తాం అని కూడా ఆయన ప్రకటించారు. తన పోరాట ఉద్యమాన్ని విజయవంతం చేయాలని శ్రీ స్వామివారిని వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.
దుష్టుల నుండి ప్రజల రక్షించేందుకే వారాహి పేరు పెట్టి వాహనాన్ని కొండగట్టుకు తీసుకువచ్చి అంజన్న ముందు పూజలు జరిపించినట్లు, ప్రజల కోసం జనసేన వెంట ఉంటుందన్నారు.



కొండగట్టులో మంగళవారం 'వారాహి'కి పూజలు జరిపిన పవన్ కళ్యాణ్

# ఆస్కార్‌కు చేరువలో.. 'నాటు.. నాటు'

≫ డాల్బీ థియేటర్‌లోజరగనుంది. ఆస్కార్‌నామినేషన్స్ రేసులోనిలిచిన భారత సినిమాలు ఆర్‌ఆర్‌ఆర్, కాంతార, రాకెట్రీ, ఛల్లోషో, గంగూభాయికతియావాడి, విక్రాంత్‌రోణ, దినంబి ఎఫెక్ట్, మి వసంతరావ్, తుజ్యాసాథీకహీపై, ఇరవిన్‌నిళల్ చిత్రాలు ఉన్నాయి. ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటునాటుపాటతోపాటు ఇదే కేటగిరీలో హోల్డ్‌మై హ్యాండ్(టాప్‌గన్ మావెరిక్), దిసీజ్‌లైఫ్(ఎవ్రిథింగ్, ఎవ్రీవేర్, ఆల్‌ఎట్ ఇన్స్), అప్లాజ్ (టెల్‌ఇట్‌లైక్‌ఎ ఉమన్; లిఫ్ట్‌మీ అప్(బ్లాక్‌పాంథర్: వకాండా ఫరెవర్)గీతాలు కూడా ఆస్కార్ తుదినామినేషన్లలో చోటుసాధించాయి. ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటునాటుపాటను రాహుల్‌సిప్లిగంజ్, కాలభైరవలు ఆలపించారు. ఈ పాటకు ప్రేమ్‌రక్షిత్ సమకూర్చి నృత్యరీతులు ప్రపంచ వ్యాప్తంగా విశేష ఆదరణపొందాయి. మొత్తం 300కిపైగా చిత్రాలు జాబితా కాగా ఉత్తమ ప్రమాణాలున్న చిత్రాలను ఓటింగ్‌ద్వారా ఆస్కార్‌సభ్యులు తుదిజాబితాకు ఎంపికచేసారు. రిజ్ అహ్మద్, అల్లిసన్ విలియమ్స్ వ్యాఖ్యాతలుగా కాలిఫోర్నియా వేదికగా ఈ కార్యక్రమం జరిగింది. లగాన్‌తర్వాత మరో భారతీయ చిత్రం ఆస్కార్ అవార్డుకు నామినేట్‌కావడం గమనార్హం. అలాగే డాక్యుమెంటరీ ఫీచర్‌కేటగిరీలో షానూక్‌సేన్, ఆల్‌దట్‌బ్రెత్స్ డాక్యుమెంటరీ షార్ట్‌సబ్జెక్ట్ విభాగంలో ది ఎలిఫెంట్ విష్పర్స్ నామినేట్ అయ్యాయి.
ఉత్తమ చిత్రంగా అవతార్ దివే ఆఫ్ వాటర్, టాప్‌గన్:మావెరిక్, ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్, ది బన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్, ఎల్విస్, ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్, దిఫేబుల్ మ్యాన్స్, టార్, ట్రయాంగిల్ ఆఫ్ శాడ్‌నెస్, ఉమెన్‌టాకింగ్ చిత్రాలునిలిచాయి. ఇక ఉత్తమ దర్శకుడుగా దిబన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్ చిత్రదర్శకుడు మార్టిన్‌మెక్‌డొనాగ్, ఎవ్రీథింద్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్ దర్శకుడు డానియెల్ క్వాన్, డానియెల్ స్కీనెర్ట్‌లు దిఫేబుల్‌మ్యాన్స్ స్టీవెన్ స్పీల్‌బర్గ్, టార్ దర్శకుడు టడ్‌ఫీల్డ్, ట్రయాంగిల్ ఆఫ్‌శాడ్‌నెస్ రూబెన్ ఆస్టాండ్‌లునిలిచారు. ఇక ఉత్తమ నటుడుగా ఆస్టిన్ బట్లర్(ఎల్విస్), కొలినఫార్రెల్ (దిబాన్షీస్ ఇనిషెరైన్), బ్రెడెన్ ఫ్రాసెర్(దివేల్), పాల్ మెస్కల్ (ఆఫ్టర్‌సన్), బిల్‌నిగీ(లివింగ్)లు నిలిచారు. ఉత్తమ నటిగా కేట్ బ్లాంషెట్(టార్), అన్నా డె ఆర్మాస్(బ్లాండ్), ఆంఢ్రియా రైజ్‌బరో(టులెస్లీ), మిషెల్ విలియమ్స్(దిఫేబుల్‌మ్యాన్స్), మిషెల్ యో (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్‌ఎట్‌వన్స్) ఒరిజినల్‌సాంగ్స్ కేటగిరీలో నాటునాటునాటు (ఆర్‌ఆర్‌ఆర్ తెలుగు), అప్లాజ్ టెల్ ఇట్ లైక్ ఎ వుమన్, హోల్డ్‌మై హ్యాండ్(టాప్‌గన్ మార్వెరిక్), లిఫ్ట్‌మీ అప్ బ్లాక్‌పాంథర్, ది ఈజ్ ఎ లైఫ్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్‌ఎట్‌వన్స్) పాటలకు దక్కింది. ఉత్తమ సహాయ నటుడుగా బ్రెన్డాన్ గ్లెసన్ దిబన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్, కాజ్‌వేలో బ్రెయిన్ టైరీ హెన్రీ, దిఫేబుల్‌మాన్స్‌లో జడ్‌హిర్ష్, దిబన్షీస్‌ఆఫ్ ఇనిషెరిన్ బేరీ కియోఘాన్, ఎవ్రీథింగ్ చిత్రంలో కిహుయ్‌క్వాన్‌లు ఎంపికయ్యారు. ఉత్తమ సహాయనటిగా ప్లాక్‌పాంథర్ వకండ ఫరెవర్ చిత్రంలో అంజెలా బాస్సెట్, దివేల్ చిత్రంలో హాంగ్‌చ్యూ,ది బన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్ చిత్రంలో కెర్రీ కాండన్, ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్‌సినిమాలో జామీలీ కర్టిస్, ఇదేసినిమాలో స్టెఫానీలకు దక్కాయి. ఇక ఉత్తమ కాస్ట్యూమ్స్ పరంగా మ్యారీ జోఫ్రెస్ బేబీలాన్, బ్లాక్ ఫాంథర్ రూథ్‌కార్టర్, ఎల్విస్‌లోని కేథరిన్ మార్టిన్, ఎవ్రీథింగ్‌ఎవ్రీవేర్‌చిత్రంలోని షెర్లీ కురాట, మిసెస్ హారిస్ గోస్‌టు పారిస్ లో జెన్నీ బియావాన్‌లకు దక్కాయి. ఇక ఉత్తమ సౌండ్ ఎఫెక్ట్స్‌లో ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్, అవతార్ దివే ఆఫ్ వాటర్, ది బ్యాట్‌మాన్, ఎల్విస్, టాప్‌గన్ మావరిక్‌చిత్రాలకు లభించింది. ఇక ఉత్తమ స్క్రీన్‌ప్లేపరంగా మార్టిన్ మెక్‌డొనాగ్, డానిఎల్ క్వాన్, డానిఎల్ స్కీనెర్ట్, స్టీవెన్ స్పీల్‌బర్గ్, టోనీ కుష్నర్, టడ్‌ఫీల్డ్, రూబెన్ ఆస్టాండ్‌లకు లభించింది.

## వారం - వర్జ్యం

**25-1-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
చవితి సా.06-19; పూర్వాభాద్ర రా.01-53
వర్జ్యం ఉ.09-12 ల 10-43
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.
**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుటుంబ ఖర్చులధికం.
**మిథునం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. సొంతింటి స్వప్నం సాకారమవుతుంది.
**కర్కాటకం:** చిరు వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు శుభ యోగం.
**సింహం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. వాహన యోగం.
**కన్య:** స్త్రీలకు బాగుంటుంది. వృత్తి వ్యాపారస్తులకు సామాన్యంగా ఉంటుంది.
**తుల:** దూర ప్రాంత ప్రయాణ సూచన. శుభ వార్తలు వింటారు. నూతన గృహ యోగం.
**వృశ్చికం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. క్రయ-విక్రయాలు సామాన్యం.
**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. చర్చలు వాయిదా.
**మకరం:** బ్యాంకు రుణాలు మంజూరు. చిరకాల కోరిక తీరుతుది.
**కుంభం:** స్థిరాస్తి లభిస్తుంది. శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు.
**మీనం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. వృథా కాలక్షేపం చేస్తారు

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అమెరికాలో కాల్పుల మోత

≫ ప్రాంతంలో గల మాంటెరీ పార్క్‌లో చైనీయులు లూనా నూతన సంవత్సర వేడుకలు చేసుకుంటుండగా ఓ వ్యక్తి విచక్షణారహితంగా కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య11కు చేరగా దుండగుడు కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన జరిగిన 48 గంటల్లోనే ఉత్తర కాలిఫోర్నియాలోని హాఫ్‌మూన్ బే ప్రాంతంలో మరో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. హాఫ్‌మూన్ బే లోని వ్యవసాయ క్షేత్రాల్లో రెండు చోట్ల దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలలో మొత్తం ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. కాల్పులకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. కాల్పులపై కాలిఫోర్నియా గవర్నర్ గెలివన్ న్యూసమ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విషాదం వెనుక విషాదం అంటూ ఆయన ట్వీట్ చేశారు. ఇదే సమయంలో ఐయోవా నగరంలో మరో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. డెస్ మొయినెస్ ప్రాంతంలో ఓ ఎడ్యుకేషనల్ మెంటార్‌షిప్ ప్రోగ్రామ్ జరుగుతుండగా దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మరణించగా మరో ముగ్గురు గాయపడ్డారు. మృతులిద్దరూ 18, 16 ఏళ్ల వయసువారే. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక షికాగో తెలుగు విద్యార్థులపై నల్లజాతీయులు జరిపిన కాల్పుల్లో ఓ హైదరాబాదీ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు స్థానికంగా ఉన్న షాపింగ్‌మాల్‌కు వెళుతుండగా కొందరు వారిని వెంబడించి దోపిడీకి పాల్పడ్డారు. వెళుతూ వెళుతూ వారిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో హైదరాబాద్‌కు చెందిన నందపు దేవ్‌శిష్ అనే విద్యార్థి మృతిచెందగా కొప్పాల సాయి చరణ్ అనే యువకుడు గాయాలపాలయ్యాడు. అమెరికాలో తుపాకీ వినియోగం పెచ్చుమీరుతుందని చెప్పేందుకు ఈ ఘటనలే నిదర్శనం. ఓ వైపు తుపాకీ నియంత్రణకు అక్కడి ప్రభుత్వం చట్టాలు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుండగా కాల్పులు ఘటనలు మరింతగా పెరుగుతున్నాయి. ఈ యేడాది మొదటి 23 రోజుల్లో 36 ఘటనలు జరిగాయి. గతేడాది అమెరికా వ్యాప్తంగా 647 కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నాయి. ఒక్కో షూటర్ చేతిలో కనీసం నలుగురు వ్యక్తులు గాయపడడం లేదా చనిపోవడం జరిగింది. 2022లో మొత్తంగా దాదాపు 44 వేల మంది తుపాకీ గాయాలతో ప్రాణాలు కోల్పోయారు. ఇందులో సగానికి పైగా తుపాకులతో ఆత్మహత్యలు చేసుకున్నవారే అని అగ్రరాజ్య అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

# నేడు నల్లబ్యాడ్జీలతో పండిత, పిఇటిల నిరసన

## ఐక్యకార్యాచరణ సమితిగా ఏర్పడిన రెండు సంఘాలు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పండిత, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ నేడు(బుధవారం) నల్లబ్యాడ్జిలతో నిరసన తెలియజేయాలని పండిత, పీఈటీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి తీర్మానించింది. పండిత, పీఈటీల అప్‌గ్రేడేషన్‌ను అమలు చేస్తూ పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని 5 పండిత, పీఈటీ సంఘాలు మంగళవారం హైదరాబాద్‌లో సమావేశం అయి ఐక్య కార్యాచరణ సమితిగా ఏర్పడాలని నిర్ణయించాయి. సంఘాలకు అతీతంగా పోరాడి పదో న్నతులను దక్కించుకోవాలని నిర్ణయించినట్టు కార్యచరణ సమతి నాయకులు జగదీష్, చక్రవర్తుల శ్రీనివాస్, కాంతి కృష్ణ తెలిపారు. గత మూడు రోజులుగా పండిత, పీఈటీ ఇచ్చిన కార్యాచరణను విజయవంతం చేసిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. దశలవారీ పోరాటంలో భాగంగా నేడు(బుధవారం) నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరు కావాలని తీర్మానించినట్లు చెప్పారు. అందరితోపాటే మన పదోన్నతులు.. లేదా మనతోపాటే అందరి పదోన్నతులు ఇచ్చేలా తగిన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్టు నాయకులు తెలిపారు. జనవరి 27 నుంచి ఉద్యమ రూపు రేఖలను మార్చి ఉధృతం చేయాలని నిర్ణయించారు. ఆత్మగౌరవమే లక్ష్యంగా అప్‌గ్రేడ్ సాధనకై ముందుకు సాగుదామనే నినాదంతో పండిత, పీఈటీ ఐక్య కార్యాచరణ సమితి నిర్ణయించింది.

# ఐఏఎస్‌ల బదలీలు మళ్లీ వాయిదా?

- కీలక శాఖల్ని ఇన్‌ఛార్జీలకు అప్పగించే అవకాశం
- ఇంకా కన్ఫర్మ్ కాని కన్ఫర్మ్‌డ్ ఐఏఎస్‌ల జాబితా
- ఎపి కేడర్‌పై కోర్టులో కొనసాగుతున్న విచారణ
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తర్వాతే ట్రాన్స్‌ఫర్లు!

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు మరోసారి వాయిదా పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. వచ్చే నెల 3వ తేదీ నుండి జరగనున్న శాసనసభ బడ్జెట్ సమావేశాల అనంతరమే బదిలీల జరిగే వీలుందని సాధారణ పరిపాలన శాఖ అధికారులు చెబుతున్నారు. అప్పటి వరకూ ఖాళీగా ఉన్న రెవెన్యూ, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, సీసీఎల్ఏ తదితర కీలక శాఖల బాధ్యతలను ఇతర ఉన్నతాధికారులకే అప్పగించనున్నట్లు తెలుస్తోంది. ఐఏఎస్‌ల బదిలీలకు సంబంధించిన ఫైలుకు ఖారు అయినా అమలులో మాత్రం ముందుకు సాగడం లేదు. చాలా కాలం నుండి బదిలీలు జరుగుతాయనే ప్రచారం సాగుతోంది. ఐఏఎస్‌ల బదిలీలపై కొందరు మంత్రులు, అధికారులతో సీఎం కేసీఆర్ కసరత్తు కూడా చేశారు. ఈ నేపథ్యంలో డిసెంబరు చివరలోనే ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నలు ఇచ్చినా, అది మాత్రం కార్యరూపం దాల్చ లేదు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ఉన్నందున ఆ సమయంలో ఐఏఎస్‌ల బదిలీ వాయిదా పడింది. కొత్త సంవత్సరం ముందు డిసెంబరు నెలలో ఐఏఎస్‌ల బదిలీలు చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు జరిగాయి. అయితే అది కాస్తా సంక్రాంతి ముందుకు వాయివా వేసినట్లు సమాచారం.

తదుపరి అది కూడా మారి సంక్రాంతి తదుపరి జరుగుతాయనే సంకేతాలను అధికారులు ఇచ్చారు. సంక్రాంతి వెళ్లి 10 రోజులు అయినా బదిలీలు మాత్రం జరగ లేదు. అయితే కన్ఫర్మ్‌డ్ ఐఏఎస్‌ల జాబితాకు కేంద్రం నుండి అనుమతి రాకపోవడంతో ఈ బదిలీలు వాయిదా పడ్డాయి. అయితే కేంద్రం ఈ జాబితా విషయంలో మరింత సమాచారాన్ని పంపించాల్సిందని ఫైలును వెనక్కి పంపడంతోనే బదిలీలకు జాప్యం జరుగుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన తెలంగాణ చీఫ్ సెక్రటరీ సోమేశ్‌కుమార్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు, దానిపై విధుల నుండి రిలీవ్ అయి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రిపోర్టు చేయాలని కేంద్ర సర్వీసు అధికారుల వ్యవహారాల విభాగం ఆదేశాలు ఇవ్వడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి.

ఇదే దారిలో తెలంగాణలో పనిచేస్తున్నఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయించిన 12 మంది ఐఏఎస్‌లకు సంబంధించి ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తోంది. వీటన్నింటి దృష్ట్యా రాష్ట్రంలో ఐఏఎస్‌ల బదిలీల్లో జాప్యం జరుగుతున్నట్లు అధికారవర్గాల్లో చర్చ నడుస్తోంది.

### లోకేశ్ పాదయాత్రకు మద్దతుగా నేడు టిటిడిపి బైక్ ర్యాలీ


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 'యువ గళం' పాదయాత్ర చేయ డానికి బుధవారం మధ్యాహ్నం 1.25 గంటలకు జూబ్లీహిల్స్‌లోని వారి స్వగృహం నుంచి బయలు దేరుతున్నారు. నేరుగా తన తాత స్వర్గీయ ఎన్టీఆర్ ఘాట్‌ను చేరుకుని నివాళులు అర్పించి ఆశీస్సులు తీసుకుంటారు. కాగా, పార్టీ యువనేత లోకేశ్ పాదయాత్రకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకత్వం పూర్తి మద్దతు ప్రకటించింది. ఇందులో భాగంగా బుధవారం నారా లోకేశ్ పాదయాత్రకు సంఘీభావంగా యూత్ నాయకులు బైక్ ర్యాలీ చేపడుతున్నారు. లోకేశ్ వెంట ఆయన స్వగృహం నుంచి ఎన్టీఆర్ ఘాట్, శంషాబాద్ వరకు బైక్ ర్యాలీ కార్యక్రమం ఉంటుంది. ఎన్టీఆర్‌కు లోకేష్ నివాళులు అర్పించే కార్యక్రమంలో తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్,రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ కంభంపాటి రామ్ మోహన్‌రావు ఇతర ముఖ్య నేతలు పాల్గొంటారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O. A. No. 646 of 2022**
HDFC BANK LIMITED ...Applicant
AND
M/S. CS CERAMICS AND ANOTHER ...Defendant(s)
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **M/s.CS Ceramics, Rep. by its Proprietor, Mr. T. Chandra Sekhar Reddy,** Plot No. 166, Phase III, Kamalapuri Colony, Srinagar Colony, Hyderabad – 500073, Telangana State. ...Defendant No.1
2. **Mr. T Chandra Sekhar Reddy,** S/o. T. MadhuSudhan Reddy, House No.2-2-1166/1, Street No. 20, Near Railway bridge, Nallakunta, Musheerabad, Hyderabad – 500073, Telangana State. ...Defendant No.2 ...Defendants

Please take the summons in the above O. A. No. 646 of 2022 filed by the Applicant for Recovery of money of **Rs. 48,99,849.37Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Daily, newspaper and posted the matter to **20.03.2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
I) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **20.03.2023 at 10.30 a.m** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence **24th Day of January,2023.**
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal – II
Hyderabad.


# ఉద్దెమర్రిలో కాల్పుల కలకలం

- వైన్స్ బంద్‌చేసి వెళుతుండగా సిబ్బందిపై ముగ్గురు దుండగుల దాడి
- రూ.2.08 లక్షలకుపైగా చోరీ
- సిబ్బంది ఎదురుతిరగటంతో తుపాకీతో కాల్పులు
- త్రుటిలో తప్పిన ప్రమాదం
- బుల్లెట్ వైన్స్ షెట్టర్‌లోకి దూసుకెళ్లి పగిలిన మద్యం బాటిళ్లు
- సిబ్బందిపై ముందుగా కర్రలతో దాడి
- పారిపోతూ మరోసారి గాలిలోకి కాల్పులు


వైన్స్ వద్ద దుండగుల కాల్పులతో వైన్స్‌షెటర్‌కు బుల్లెట్ దిగి రంధ్రం పడిన దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 24, ప్రభాతవార్త:** ఉద్దెమర్రిలో ఉన్న వినాయక వైన్స్‌ను సోమవారం రాత్రి బంద్ చేసి వెళుతున్న ఇద్దరి సిబ్బందిపై ముగ్గురు దుండగులు దాడులు చేసి కాల్పులు జరిపారు. ఉద్దెమర్రి వైన్స్ వద్ద జరిగిన కాల్పుల కలకలం పలువురిని భయాందోళనకు గురిచేసింది. అయితే వైన్స్ సిబ్బంది (ఇద్దరి) పై ముందుగా దుండగులు కర్రలతో దాడి చేసి మర్రి జైపాల్‌రెడ్డి చేతిలో ఉన్న వైన్స్ నగదు(గల్ల) 2లక్షల8వేల500రూపాయలు కిందపడటంతో దుండగులు తీసుకున్నారు. ఆ వెంటనే సిబ్బంది జైపాల్‌రెడ్డితో పాటు బాలకృష్ణ ఇద్దరు ఎదురు దాడికి దిగటంతో దుండగులు తుపాకితో కాల్పులు జరపటం జరిగింది. బుల్లెట్ నుంచి సిబ్బంది తప్పించుకోవటంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. ఆ బుల్లెట్ వైన్స్‌షెటర్‌లోకి దూసుకవెళ్లింది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామంలోని వినాయక వైన్స్ వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. బాధితుల, స్థానికుల, పోలీసుల కథనం ప్రకారం ఉద్దెమర్రిలోని వినాయక వైన్‌లో ఇద్దరు సిబ్బంది బాలకృష్ణ, మర్రి జైపాల్‌రెడ్డిలు పనిచేస్తున్నారు. అయితే సోమవారం రాత్రి 10గంటల సమయంలో వైన్స్‌ను బంద్ చేశారు. ఆ తరువాత మద్యం అమ్మకాలతో వచ్చిన నగదును లెక్కించి 10.23గంటలకు వైన్స్‌ను బంద్ చేసి వెళ్లటానికి వాహనం వద్దకు వెళుతున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు ముగ్గురు వచ్చారని ఇద్దరు ముఖంకు మంకిక్యాపులు ధరించినట్లు, మరొకరు ముఖంపై కర్చీఫ్ దరించినట్లు తెలిపారు. వైన్స్ నగదు డబ్బు మర్రి జైపాల్‌రెడ్డి చేతిలో ఉండగ ఆ దుండగులు జైపాల్‌రెడ్డిపై కర్రలతో దాడిచేయటంతో ఆయన వద్ద ఉన్న నగదు డబ్బు కిందపడటంతో ఆ డబ్బును దుండగులు తీసుకున్నట్లు, బాలకృష్ణను,జైపాల్‌రెడ్డిలను కర్రలతో కొట్టటంతో సిబ్బంది వెను తిరిగి సిబ్బంది వారిపై దాడికి దిగటంతో దుండగుల్లో ఒకరు తుపాకితో కాల్పులు జరిపినట్లు దాని నుంచి సిబ్బంది బాలకృష్ణ తప్పించుకోవటంతో ఆ బుల్లెట్ వైన్స్ షెటర్‌లోకి దూసుకవెళ్లి లోపల ఉన్న మద్యం ఐదు ఫుల్‌బాటిల్స్ పగిలినట్లు తెలిపారు. సిబ్బంది కేకలు వేయటంతో ఆ తరువాత దుండగులు ఆ డబ్బులు తీసుకుని బైక్‌పై పారిపోతూ గాలిలోకి మరోసారి కాల్పులు జరిపి మూడుచింతలపల్లి వైపునకు పారిపోయినట్లు తెలిపారు. అయితే వైన్స్ బంద్ చేయటం రాత్రి కావటం కొన్ని నిమిషాల్లోనే ఈ సంఘటన జరిగిపోయిందన్నారు. ఆ రాత్రి సమయంలో ఎవరు స్థానికులు లేకపోవటంతో ఉన్న ఇద్దరు సిబ్బంది షాక్‌కు గురయ్యారు. నగదును దుండగులు తీసుకుని (దోచుకుని) వెళ్లటం జరిగిందన్నారు. ఈ విషయంపై వెంటనే వైన్స్ సిబ్బంది నిర్వాహకులు ముత్యంరెడ్డికి సమాచారం అందించటంతో ఆ వెంటనే శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందించటంతో వెంటనే శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్, సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని విచారణకు రంగంలోకి దిగారు. సిసి కెమెరాలు, ఇతర వివరాలు సేకరించి ఆ వెంటనే దుండగులను పట్టుకోవటానికి గాలింపు చర్యలు చేపట్టారు. ఉద్దెమర్రిలోని వినాయకవైన్స్ శ్రీకృష్ణగౌడ్‌కు చెందినదని, ముత్యంరెడ్డి నిర్వాహకులుగా వ్యవరిస్తారని, వైన్స్‌లో మాత్రం బాలకృష్ణ, జైపాల్‌రెడ్డిలు పనిచేస్తున్నట్లు తెలిపారు. రోజు మాదిరిగానే రాత్రి వైన్స్‌ను బంద్ చేసి నగదును లెక్కించి తీసుకుని వాహనం వద్దకు వెళుతుండగ దుండగులు దాడిచేయటం, నగదు దోచుకోవటం, దాడులు చేసి కాల్పులు జరపటం, పారిపోవటం పలువురు భయాందోళనకు గురిచేసింది. అయితే సిబ్బంది జైపాల్‌రెడ్డికి దుండగుల దాడిలో శరీరంపై గాయాలు కావటంతో చికిత్స నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలించారు. బాలకృష్ణకు స్వల్పగాయం మాత్రమే అయినట్లు, కాల్పుల నుంచి తప్పించుకుని ప్రాణాన్ని కాపాడుకున్నారని అన్నారు. సంఘటాన స్థలాన్ని సందర్శించిన పేట్‌బషీరాబాద్ ఎసిపి రామలింగరాజు, శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్‌లు సిబ్బందిని రంగంలోకి దింపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే సంఘటనా స్థలానికి సైబరాబాద్ క్రైమ్ డిసిపి, క్రైమ్ ఎసిపి, పలువురు చేరుకుని వివరాలు సేకరించి దుండగులను పట్టుకోవటానికి అధికారులను, సిబ్బందిని రంగంలోకి దింపారు.


తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, బొల్లారం, (సంగారెడ్డి జిల్లా)
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నిట్ నెం. E1/82/2002. మొత్తం పనుల సంఖ్య: MGF 2022-23 (1నెం.) మొదటి పిలుపు. బిడ్ సమర్పణకు ప్రారంభ తేదీ మరియు సమయం: 24.01.2023న సా.5.00గం.లు. బిడ్ సమర్పణకు ముగింపు తేదీ మరియు సమయం: 02.01.2023న సా.5.00గం.లు. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ tender.telangana.gov.in పై చూడవచ్చును. డిప్యూటీ ఇఇ, బొల్లారం మునిసిపాలిటీ, ఫోన్ నెం.9849907770.
సం/-.మునిసిపల్ కమిషనరు, బొల్లారం మునిసిపాలిటీ.
DIPR.No.11766-PP/CL/Advt/1/2022-23 తేది:24.01.2023



హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
చీఫ్ ఇంజనీరు వారి కార్యాలయము, ఈస్ట్ వింగ్, 7వ అంతస్థు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500038.
ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు ప్రకటన
నిట్ నం. HMDA/DEV/CE/38/2022-23 తేదీ: 16.01.2023
ఈ దిగువ పనులకు చెల్లుబడి అర్హులైన నమోదిత కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్‌లు కోరబడుతున్నవి. (క్ర.సం.1) పనిపేరు: నిజామ్ కాలేజ్ క్యాంపస్ హైదరాబాద్ వద్ద బాలుర వసతి గృహ భవనం (G+4) మరియు తరగతి గదుల భవనం (G+2) నిర్మాణం-టెండర్ ఆహ్వానించు అథారిటీ: చీఫ్ ఇంజనీర్ HMDA. 2) మహాత్మాగాంధీ రోడ్, సికింద్రాబాద్ రామ్‌గోపాల్‌పేట (జేమ్స్‌స్ట్రీట్) పోలీస్ స్టేషన్‌కు కన్సర్వేషన్, రిస్టోరేషన్ మరియు మరమ్మతుల పని. 3) ట్యాంక్ బండ్ డివిజన్ హైదరాబాద్, చిక్కడపల్లి, గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కు రిస్టోరేషన్ మరియు నవీకరణ పని. 4) వనస్థలిపురం, బి.ఎన్.రెడ్డినగర్, ఛత్రపతి శివాజీ క్రీడా మైదానం వద్ద ప్రహరీగోడ మరియు మరుగుదొడ్ల నిర్మాణం పని. 5) వనస్థలిపురం, బి.ఎన్.రెడ్డినగర్, DPS క్రీడామైదానం వద్ద ప్రహరీగోడ, మరియు మరుగుదొడ్ల నిర్మాణం పని. (G.O.Ms.No.591&CAD (రిఫామ్స్) తేదీ: 21.05.2018 ప్రకారం షెడ్యూల్డ్ ట్రైబ్ కాంట్రాక్టరులకు రిజర్వ్ చేయబడినది). 6) వనస్థలిపురం, బి.ఎన్.రెడ్డినగర్, గాయత్రి భవన్ క్రీడా మైదానం వద్ద ప్రహరీగోడ, మరియు మరుగుదొడ్ల నిర్మాణం పని. 7) కూకట్‌పల్లి పటేల్ కుంట పార్కు యొక్క రిఫర్ బిష్‌మెంట్ పని. 8) నిట్ నం. HMDA/DEV/CE/35/03/2022-23 (రీకాల్) హయత్‌నగర్, అనంగల్, తిరుమలనగర్ హౌసింగ్ కాలనీ వద్ద పార్కు యొక్క అభివృద్ధి పని. పైన పేర్కొన్న 2, 3, 4, 5, 6, 7, 8 పనులకు సూపరింటెండింగ్ ఇంజనీరు HMDA టెండర్ ఆహ్వానించే అథారిటీ. బిడ్స్ దాఖలుకు చివరి తేదీ: 10.02.2023 మ.3.00గం.ల వరకు. తదుపరి వివరాలకు https://tender.telangana.gov.in దర్శించండి.
DIPR No.11781-PP/CL/Advt/1/2022-23 తేది:24.01.2023 సం/- చీఫ్ ఇంజనీర్, HMDA.


# జీరో సర్వీసు టీచర్లకూ బదలీలకు అవకాశమివ్వాలి

## మంత్రి సబితకు టియుటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో నిర్వహించబోయే ఉపాధ్యాయుల బదలీల్లో జీరో సర్వీసు వారికి కూడా అవకాశం కల్పించాలని టీయూటీఎఫ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల లచ్చిరాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రఘునందన్‌రెడ్డి మంగళవారం విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. బదలీల సందర్భంగా రెండేళ్ల సర్వీస్ నిబంధనను సడలించి జీరో సర్వీస్ ఉపాధ్యాయులకు కూడా బదలీలకు అవకాశమివ్వాలని కోరారు. బదలీలు ఆన్‌లైన్ పద్ధతిలో జరుగుతున్నందున జీరో సర్వీస్ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించడం వల్ల కలిగే ఇబ్బంది ఏమీ ఉండదన్నారు. జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు, స్పౌజ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయుల సర్వీసు ఒక పాఠశాలలో 5 సంవత్సరాలు పూర్తయితే తప్పనిసరి బదలీ చేయాలన్నారు. వారి బదలీలకు 8 ఏళ్లకు పెంచరాదని కోరా రు. అప్‌గ్రేడ్ అయిన 10,479 పండిత, పీఈటీ పోస్టులకు పదోన్నతులు కల్పించాలన్నారు. 5571 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు.



హైకోర్టు అనుమతితో ఎంఈవో మరియు డైట్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులివ్వాలన్నారు. రాష్ట్రంలో కేవలం 21 మంది మాత్రమే రెగ్యులర్ ఎంఈవోలు ఉన్నారని గుర్తు చేశారు. ఓడీ ఉన్న సంఘాల ప్రధాన బాధ్యులకు బదలీల్లో ప్రాధాన్యత పాయింట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి రఘునందన్‌రెడ్డి, లచ్చిరాం విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

## ఎమ్మెల్సీ కవితతో కర్ణాటక, తమిళనాడు, కేరళ రైతు నేతల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** తెలంగాణలో సిఎం కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అద్భుతంగా ఉన్నాయని, అవి దేశమంతా అమలు కావాలన్నదే తమ అభిమతమని కర్ణాటక, కేరళ, తమిళనాడు రైతు సంఘాల నేతలు స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని అన్నారు. మంగళవారం ఆ మూడు రాష్ట్రాల రైతు సంఘాల నేతలు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో భేటీ అయ్యారు. రైతు భీమా,రైతుబంధు వంటి పథకాలు సిఎం కెసిఆర్ రైతు పక్షపాతి అనడానికి నిదర్శనమని ఈ సందర్భంగా వారుత తేల్చి చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందించడం బిఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందని చెప్పారు. రైతు సంక్షేమం కోసం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలు,చేపడుతున్న పనులు దేశానికి స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని కొనియాడారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో మార్పులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.

అబ్ కి బార్ కిసాన్ సర్కార్ నినాదంతో దేశంలో సమగ్ర మార్పు సాధ్యం అని వారు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం తీవ్రంగా కృషి చేస్తున్న కెసిఆర్ నాయకత్వంలో పని చేయడానికి రైతు నేతలు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ మేరకు కవితతో చర్చలు జరిపారు. ఆయా రాష్ట్రాల్లోని రైతుల సమస్యలు కవిత దృష్టికి తీసుకొచ్చారు. గీత కార్మికుల సమస్యలపై కూడా చర్చించారు.


పట్టుబడిన డ్రగ్స్ స్మగ్లర్

# నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు పట్టుబడిన డ్రగ్స్ స్మగ్లర్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** నగర నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు మరో డ్రగ్స్ పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి 15 గ్రాముల రసా యన మాదకద్రవ్యం ఎండిఎంఎతో పాటు ఒక సెల్‌ఫోన్, ఒక ద్విచక్ర వాహనం పట్టుబడింది. దీనికి సంబంధించిన వివరాలను నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిసిపి గుమ్మి చక్రవర్తి మంగళవారం మీడియాకు వెల్లడించారు. యూసుఫ్‌గూడలోని మధురానగర్‌కు చెందిన భరత్ తుర్కాల్ (50) ఓ ప్రైవేటు ఉద్యోగి. అయితే తన సంపాదన అంతంత మాత్రంగానే వుండడంతో ఇతను దారితప్పి మాదకద్రవ్యాల స్మగ్లర్‌గా మారాడు. ముంబయిలో తనకు పరిచయం వున్న కొందరు స్మగ్లర్ల నుంచి ఎండిఎంఎ వంటి రసాయన మాదకద్రవ్యాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు తనకు తెలిసి, నమ్మకంగా వుండే వారికి అమ్ముతున్నాడు. ఈ తరహా మాదకద్రవ్యం వాడడం వల్ల కొంత మత్తు లభించే అవకాశం వున్నా దీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలు తలెత్తి నాడి వ్యవస్థ దెబ్బతిని ప్రాణాలకే ప్రమాదం వా టిల్లే అవకాశం వుంది. తుర్కాల్ గోల్‌మాల్ వ్యవహారాలపై నిఘా వుంచిన నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇన్స్‌పెక్టర్ రమేష్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం అతని కదలికలను పసిగట్టి సోమవారం నాడు అంబర్‌పేట్ పరిధిలో ఓ వ్యక్తిని కలిసి ఎండిఎంఎ మాదకద్రవ్యం అమ్మేందురాగా దాడిచేసి పట్టుకుంది. ఈ సందర్భంగా ఇతని వద్ద 15 గ్రాముల రసాయన మాదకద్రవ్యం ఎండిఎంఎతో పాటు ఒక సెల్‌ఫోన్, ఒక ద్విచక్ర వాహనం పట్టుబడింది.

కాగా పట్టుబడ్డ నిందితుడిని తదుపరి వి చారణ నిమిత్తం అంబర్‌పేట్ పోలీసులకు అప్పగించారు. ఇతని వద్ద నుంచి ఆరుగురు వ్యక్తుల రసాయన మాదకద్రవ్యాలు కొనుగోలు చేసినట్లు తేలింది. వీరి కోసం గాలిస్తున్నారు. కాగా నగరంలో మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఎవరి వద్ద అయినా వుంటే 8712661601 నంబర్‌కు తెలియచేయాలని డిసిపి చక్రవర్తి కోరారు.


13వ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు-2023




మన ఓటు హక్కును గౌరవించే మరియు పౌరుడిగా గర్వించాల్సిన సమయంగా దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవం (NVD) జరుపుకుంటారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలు/ప్రభుత్వ సంస్థల వద్ద పౌరులందరూ మరియు పోలింగ్ స్టేషన్‌లు, నియోజకవర్గాలు, జిల్లాలు మరియు రాష్ట్ర స్థాయిలో ఎన్‌విడి కార్యక్రమాలకు హాజరైన వారందరూ ఓటర్ల ప్రతిజ్ఞను తీసుకోవాలని అభ్యర్థన.

ఓటర్ల ప్రతిజ్ఞ
"భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు చేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము."

యువత స్వరం - వారి భవిష్యత్‌కు నాంది
ఏ భయం లేకుండా యువత ఓటు వేయండి
మీ ఓటే మీ స్వరం
మీ ఎంపిక.. మీ నిర్ణయం...
నైతికంగా ఓటు వేయండి
ఎటువంటి ప్రలోభాలకు లొంగకండి



ఫారం 6 బి నింపి
ఓటరు ఐడి
ఆధార్ కార్డు
మీ ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ లింక్ చేసుకోండి.
స్వచ్ఛమైన ఓటర్ల జాబితాకి సహకరించండి
ఇప్పుడు నమోదుకు సంవత్సరంలో 4 అర్హత తేదీలు
1 జనవరి ఏప్రిల్ జూలై అక్టోబర్
మీకు 18సం॥లు నిండినట్లైతే ఫారం-6 ను నింపి నూతన ఓటరుగా నమోదు చేసుకోండి
మీకు 17 సం॥లు నిండినట్లైతే నమోదుకు ముందస్తు దరఖాస్తు చేసుకోండి.
వివరాలకు అన్ని పోలింగ్ స్టేషన్లలో బూత్ స్థాయి అధికారి/ ఎఇఆర్ఒ / ఇఆర్ఒ / జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం ని సంప్రదించండి.
భారత ఎన్నికల సంఘం
Website: www.eci.gov.in
ప్రధాన ఎన్నికల అధికారి, తెలంగాణ
ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌తో మీ పేరు నమోదు చేసుకోండి.
వివరాలకు, టోల్‌ఫ్రీ 1950 ఉ.10.30-సా.5.00గం॥

వార్త

మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి కానీ వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.

-భర్తృహరి

# పెచ్చుమీరిన తుపాకీ సంస్కృతి!

అగ్రరాజ్యంలో కాల్పుల కలకలం ఇటీవలి కాలంలో భారీఎత్తున కొనసాగుతున్నాయి. వర్ణ వివక్షా అంటే అర్థంకాని పరిస్థితి. హఠాత్తుగా రావడం కాల్పులు జరిపి చకచకా వెళ్లిపోవడం లేదనుకుంటే కాల్పులు జరిపి తమకు తాము కాల్చేసుకోవడం ఇలాంటి సంఘటనలు ఎక్కువయ్యాయి. అన్నిరంగాల్లోను అభివృద్ధిలో అగ్రస్థానంలో కొనసాగుతున్న దేశంలో ఈ తుపాకీ సంస్కృతి మరింతగా పెచ్చుమీరింది. మైనర్ యువకుల చేతుల్లోను, వారి స్కూల్ బ్యాగ్‌ల్లోను తుపాకులుంటున్నాయంటే అమెరికాలో ఈ సంస్కృతి ఎంతమేరకు పెరిగిపోయిందో అవగతం అవుతోంది. గడచిన మూడురోజులుగా అగ్రరాజ్యంలో జరుగుతున్న కాల్పుల ఉదంతాలను పరిశీలిస్తుంటే పరిస్థితి చేయిదాటిపోతున్నట్లుగా ఉంది. గంటల వ్యధిలోనే నాలుగు వేరువేరు ప్రాంతాల్లో ఆగంతకులు జరిపిన కాల్పుల్లో 20మందికిపైగా బలయిపోయారు. రెండురోజుల్లోనే అతిపెద్ద రాష్ట్రం కాలిఫోర్నియాలోని లాస్‌ఏంజెల్స్ కౌంటీ ప్రాంతంలోని మాంటెరీ పార్క్‌లో చైనీయులు చంద్రమాన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారు. తమ దేశ నూతన సంవత్సరవేడుకలను కోలాహలంగా జరుపుకుంటూ సంబరాల్లో మునిగితేలుతున్నసమయాన్ని సాకుగా చేసుకుని ఒక వ్యక్తి ప్రవేశించాడు. వెంట తెచ్చుకున్న తుపాకీతో చెలరేగిపోయాడు. వారందరిపైనా తూటాల వర్షం కురిపించాడు. ఈ సంఘటనలో 11మంది చనిపోయారు. విచిత్రం ఏమిటంటే ఈ కాల్పులకు తెగబడిన దుండగుడు కూడా తనకుతాను పేల్చేసుకుని చనిపోవడం గమనార్హం. ఈ సంఘటన జరిగిన మరో రెండురోజులకే ఉత్తరకాలిఫోర్నియాలోని హాఫ్‌మూన్‌బే ప్రాంతంలో మరో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. అక్కడ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాల్లో రెండుచోట్ల ఈ కాల్పులు జరిగాయి. మొత్తం ఏడుగురు ప్రాణాలను బలితీసుకున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నాఈ ఘటనకు పాల్పడటానికి గల కారణాలను మాత్రం ఇప్పటికీ దుండగుడు వెల్లడించలేదు. కాలిఫోర్నియా గవర్నర్ గెలివన్ న్యూసమ్ మాట్లాడుతూ ఈఘటనల విషాదం వెంట మరో విషాదంగా మారుతున్నాయని ఆందోళన ఆవేదన వ్యక్తంచేసారు. అదేసమయంలో అగ్రరాజ్యం ఐయోవా నగరంలో మరో కాల్పుల ఘటన జరిగింది. డెస్ మెయి నెస్‌ప్రాంతంలో ఒక విద్యాసంస్థమెంటార్‌షిప్ కార్యక్రమం జరుగుతుండగా దుండగుడు హఠాత్తుగా అక్కడికిప్రవేశించి తనవెంట ఉన్న తుపాకీతో గుళ్లవర్షం కురిపించాడు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మరణించగా మరో ముగ్గురు గాయపడ్డారు. మృతులిద్దరూ 18ఏళ్లకు మించనివారే. చదువుకుని జీవితంలో స్థిరపడాల్సిన వయసు రాకముందే అకాల మృత్యువుకు బలైపోయారు. ఇక చికాగోలో ఏకంగా మన తెలుగు విద్యార్థులపైనే నల్లజాతీయులు తమ ఆక్రోశం వెళ్లగక్కారు. ఈకాల్పుల్లో హైదరాబాద్‌కు చెందిన యువకుడే చనిపోవడం మరింత విషాదాన్ని నింపింది. ముగ్గురు విద్యార్థులు షాపింగ్‌మాల్‌కు వెళుతుండగా కొందరు నల్లజాతీయులు వారిని వెంబడించి మరీ కాల్పులు జరిపారు. ఒక విద్యార్థి ప్రాణాలు కోల్పోతే మరొకరిపరిస్థితి విషమించింది. ఇలా ఈనెలలోనే ఎక్కువగా అమెరికాలో కాల్పులకు తెగబడిన సంఘటనలు వెల్లువెత్తాయి. తుపాకీ సంస్కృతిని కట్టడిచేసేందుకు అక్కడిప్రభుత్వం కఠిన నిబంధనలతో చట్టాలు తెచ్చేందుకుప్రయత్నిస్తున్న తరుణంలో ఈసంఘటనలు జరుగుతున్నాయి. కొత్త ఏడాది మొదటినెలలోనే మొత్తం 36చోట్ల కాల్పులఘటనలు జరిగాయంటే పరిస్థితి ఎంత అధ్వాన్నంగాఉందో తెలుస్తోంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న ఈసంఘటనలపై బైడెన్‌సర్కారు దృష్టిపెట్టకపోతే మరింతగా దుండగులు రెచ్చిపోయే ప్రమాదం ఉంది. కాల్పుల సంఘటనలు అమెరికాలో కొత్తేమీకాదు. గత ఏడాది అగ్రరాజ్యంలో 647సంఘటనలు నమోదయ్యాయి. ఒక్కో నిందితుడి చేతిలో కనీసం నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడటం లేదా ప్రాణాలు కోల్పోవడం జరిగింది. 2022లో అయితే మొత్తం 44 వేలమంది తుపాకీ గాయాలతోనే ప్రాణాలు కోల్పోయారు. సగానికిపైగా తుపాకులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. నిందితుల మానసిక పరిస్థితి కారణంగా కొంత, మతఛాందసవాదంతో కొంత, విదేశీయులు వచ్చి తమ ఉపాధిని కొల్లగొడుతున్నారన్న అక్కసుతో మరికొంత ఈసంఘటనలు జరుగుతున్నాయి. మరీ ఎక్కువగాచూస్తే శ్వేతజాతీయులు, నల్లజాతీయులు అన్న వర్ణవివక్షకూడా ఎక్కువే. అమెరికాలో నల్లజాతీయులపై కొనసాగిన దురహంకారం అంతా ఇంతాకాదు. వీటికితోడు వారుచేసే చేష్టలు కూడా ఒక్కోసమయంలో ప్రశ్నార్థకం కావడం ఈ కాల్పుల సంస్కృతికి దారితీస్తున్నాయి. ఎక్కువగా కుటుంబ కలహాలతో విరక్తిచెంది, మానసిక ప్రకోపంతోనే ఎక్కువ మంది ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. అయితే చైనీయులపై జరిపిన కాల్పుల సంఘటనను పరికిస్తే చైనా పట్ల ద్వేషభావంతో దుండగుడు కాల్పులకు పాల్పడ్డాడా? అన్న సందేహాలు వ్యక్తంఅవుతున్నాయి. విచారణ జరిపేందుకు వీలుకూడా లేకుండా ఆగంతకుడు తనకుతానుగా కాల్చేసుకున్నాడు. ఇలాంటి సంఘటనలే ఇపుడు వలసవాదులు అత్యధికంగా నివసించే అగ్రరాజ్యంతో పాలకులపై ద్వేషం ఏహ్యాభావాన్ని పెంచుతున్నాయి. రిపబ్లికన్ల అధినేతగా ట్రంప్ పాలనలోనే నల్లజాతీయులు దేశవ్యాప్తంగా తీవ్రనిరసనలు వ్యక్తంచేయడం ఒకవిధంగా డొనాల్డ్ ట్రంప్ ఓటమికి కారణం అయింది. ఇపుడు వర్ణవివక్షకు తావులేకుండా తన కేబినెట్‌లో అందరికి సమాన స్థానం కల్పించిన డెమొక్రాట్ అధినేతబైడెన్ ఈతుపాకులసంస్కృతిని కట్టడిచేయకపోతే ప్రపంచదేశాల్లో అగ్రరాజ్యం ప్రతిష్ట మరింత దెబ్బతింటుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో క్రుంగిపోవడం తగదు.



సోక్రటీస్

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే, ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థం అవుతుంది.



ఆర్నాల్డ్ హెచ్. గ్లాసో

## ప్రజావాక్కు



### కేసులు ఎందుకు పెరుగుతున్నాయి?

కోర్టుకేసులు పెరిగిపోతున్నాయని గ్రామ, వార్డు సచివాలయం డైరెక్టర్ వివిధ జిల్లాల కలెక్టర్లకు, శాఖాధిపతులకు అప్రమత్తంగా ఉండాలని, నెలవారీ కేసుల నివేదికలు తయారు చేయమని ఆదేశాలు ఇచ్చారు. అయితే అసలుగతంలో ఎన్నడూలేని విధంగా ఇలాకేసులు,కోర్టుధిక్కరణలు ఎందుకు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కోర్టు కేసులకే పరిమితమైతే ఇకపాలన ఎలాసాగుతుంది. పాలకుల వివాదాస్పద నిర్ణయాలు, చట్ట విరుద్ధ జి.ఓ.లు బకాయిల చెల్లింపులో ఉదాసీనత వల్లే ఈ దురదృష్టకర పరిస్థితి వచ్చింది. ఈ కోర్టు కేసుల ఖర్చే తడిసి మోపెడు అయ్యేలా ఉంది? ఐ.ఎ.ఎస్ క్యాడర్ ఉన్నతాధికారులు ఈదుస్థితికి బాధ్యత వహించాలి. పనికిమాలిన సలహాదారులచట్టవిరుద్ధ మౌఖికఆదేశాలను పాటిస్తేఇలాంటి దుష్పరిణామాలేవస్తాయి. ఇది బాధ్యతారాహిత్య పాలనకు పరాకాష్ట.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిలా

### భాషా పండితులకు న్యాయం చేయండి

త్వరలోరానున్న పదోన్నతుల షెడ్యూల్డులో పండితులకు న్యాయంచేసి, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలి. వెంటనే స్కూల్ అసిస్టెంట్ హోదాకల్పించాలి. ఉన్నత పాఠశాలల్లో చేస్తున్న వెట్టిచాకిరి నిలువరించాలి. దశాబ్దాల పోరాటానికి చరమగీతం పాడాలి. అధికారులుచిత్తశుద్ధితో న్యాయం చేయాలి. మాతృభాషబోధకుల నిరాశనిస్పృహలను తొలగించాలి.

-యాడవరం చంద్రకాంత్ గౌడ్, సిద్ధిపేట

### కాటారంని డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి

జయశంకర్, భూపాలపల్లిజిల్లాలో కాటారం మండలాన్ని డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం తక్షణమేప్రకటించాలి. గతంలో కాటారం కరీంనగర్‌జిల్లాలో, మంథని డివిజన్‌లోఉండేది. కొత్త జిల్లాల ఏర్పాటువల్ల కాటారం జయశంకర్‌భూపాలపల్లి జిల్లాకిరావడం జరిగింది. కాటారం ప్రస్తుతం వ్యాపార, వాణిజ్య, విద్యా కేంద్రంగా పేరుగాంచినది. చుట్టుపక్కల మండలాలు అయిన మహాముత్తారం, మల్లహర్, పలిమెల, మహదేవ్‌పూర్‌తో పాటు దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన, త్రివేని సంగమం అయిన కాళేశ్వరం కూడా ఈప్రాంతంలోనే ఉన్నది. నిత్యం కాటారంగుండా వేలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. మంథని, పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల, చెన్నూర్‌తోపాటు మహారాష్ట్రలోని గడ్చిరోలి, సిరోంచ నాగ్పూర్ తదితర ప్రాంతాలు, ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు వెళ్లడానికి ఇక్కడి నుండేవెళ్లుతారు. ఇక్కడ అన్నిప్రభుత్వ కార్యాలయాలున్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### గాయాలు మానలేదు!

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు జగన్‌కు అండగా ఉండాలని ప్రభుత్వ సలహాదారు సజ్జలరామకృష్ణారెడ్డిసెలవిచ్చారు. అయితే ప్రభుత్వ వైద్యులు డా.సుధాకర్ నుంచి ఈ రోజువరకు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఎంతో మంది వివక్షకు గురవుతున్నారు. వేధింపులు భరించలేకపోతున్నారు. పాలకపార్టీ నేతల ఒత్తిళ్లకు ఆత్మహత్యలు కూడా చేసుకున్న ఉదంతాలు ఉన్నాయి. అలాగే మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులతోపాటు వారుకూడా వేతనాలు సరైన సమయానికి రాక, బకాయిల చెల్లింపు జరగక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయకపోవడంవలన ఎక్కువగా నష్టపోతున్నది. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలే. వారికి ఉద్దేశించిన అనేక సంక్షేమ పథకాలు అటకెక్కించారు. మరి ఇంకా జగన్‌కు అండగా ఎందుకు ఉండాలో ప్రతి ఒక్క దళితుడు సమీక్షించుకోవాలి.

-జి.భారతీదేవి, కృష్ణాజిల్లా

### విద్యుత్ కోతలతో రైతులు విలవిల!

నిరాటంకంగా వ్యవసాయానికి విద్యుత్ అంటూ ముఖ్యమంత్రి చెబుతున్నది వాస్తవం కాదు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంతోసహా రాష్ట్రంలో తొమ్మిది గంటలు నిరాటంకంగా ఇవ్వవలసిన విద్యుత్ కనీసం ఆరు గంటలు కూడా ఇవ్వడం లేదు. తగినంత నీరు అందక పైరులు ఎండిపోతున్నాయి. పాలకులు అసత్య ప్రకటనలు మాని రైతులకు రోజుకు తొమ్మిది గంటలు నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలి. లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

ఈమధ్య పసిపిల్లల నుంచి టీనేజర్ల వరకు చాలా మంది ద్విచక్రమోటారు వాహనాలు, కార్లు నడుపుతూ దర్శనమిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించడం శోచనీయం. డ్రైవింగ్ లైసెన్సులకు నిర్దిష్ట నిబంధనలున్నా వాటన్నింటిని తుంగలో తొక్కి వాహనాలు నడుపుతుంటె చూస్తున్న మనకే భయమేస్తోంది. కొందరు హోదా కోసం, ఇంకొందరు సరదా కోసం ఈ సాహసాలకు ఒడిగడుతున్నారు. మోపెడ్లు, బైకులు, స్కూటీలే కాకుండా కార్లను కూడా చిన్న పిల్లలు దర్జాగా నడిపేస్తున్నారు. నగరాలు, పట్టణాలలో మాత్రమే కాకుండా గ్రామాల్లో కూడా ఈ సంస్కృతి నానాటికీ పెరుగుతోంది. చిన్న పిల్లల చేత డ్రైవింగ్ చేయించడం వల్ల వారేగాక, రోడు మీద నడిచేవారు కూడా ప్రమాదాలకు గురయ్యే ఆస్కారముంది. ఇది ఆయా పిల్లల తల్లిదండ్రులకు చెలగాటం కావచ్చు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# త్రిపుర ఓటర్ల తీర్పు లెఫ్టా, రైటా?

పొత్తుల సమీకరణాలతో బిజెపిని అడ్డుకోవచ్చని సిపిఐ(ఎం) భావిస్తుండగా, సిపిఐ(ఎం) కాంగ్రెస్ కూటమి ప్రత్యేక గిరిజన రాష్ట్రంకోరుతున్న తిప్రామోతాతో పొత్తు పెట్టుకుంటే గిరిజనేతర ప్రాంతాల్లో తమకు లాభంచేకూరుతుందని బిజెపి అంచనా వేస్తోంది. కేరళావంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో ముఖా ముఖి తలపడుతున్న సిపిఐ(ఎం) త్రిపురలో పొత్తుపెట్టుకోవడాన్ని రాజకీయ అవకాశవాదంగా ప్రజల ముందుకు బిజెపి తీసుకెళ్తుంది. మరోవైపు తృణమూల్ పార్టీ విడిగాపోటీ చేస్తుండడంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే జరగనున్న త్రిపుర ఎన్నికల తీర్పు దేశ రాజకీయాల్లో ప్రధానంగా బిజెపి వ్యతిరేక పొత్తుల సమీకరణాలకు నాంది పలికే అవకాశాలున్నాయి.



ఐ.వి.మురళీకృష్ణ శర్మ

దేశంలో తొమ్మిది రాష్ట్రాల్లో ఈ యేడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2024 లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల ముందు జరిగే ఈ రాష్ట్రాల ఎన్నికలు ఎంతో కీలకమైనవి. రెండుసార్లు వరుసగా అధికారం చేపట్టిన మోడీ ప్రభుత్వానికి సెమీఫైనల్స్‌గా అని చెప్పవచ్చు. అందుకే బిజెపికి ఈ ఎన్నికలు పెను సవాలు విసురుతున్నాయి. తొలుతగా ఫిబ్రవరిలో ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్‌లలో ఎన్నికల నిర్వహించడానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. భారతీయ జనతాపార్టీ 2014లో ఢిల్లీ పీఠం ఎక్కాక ఈశాన్య రాష్ట్రాల్లో పాగా వేయడంలో సఫలమయింది. త్రిపుర ఎన్నికలు జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌లతోపాటు సిపిఐ(ఎం)కు అగ్నిపరీక్ష లాంటివి. 2018 వరకు సిపిఐ(ఎం), కాంగ్రెస్ పార్టీల మధ్యే పోటీ ఉండే త్రిపురలో బిజెపి అనూహ్యంగా అందలమెక్కింది. కేంద్రంలో మోడీప్రభుత్వం అధికారం చేపట్టాక ఈశాన్య రాష్ట్రాల్లో పాగా వేయాలని భావించిన బిజెపి క్షేత్రస్థాయిలో ఆర్‌ఎస్‌ఎస్, దాని అనుబంధ సంఘాల సహాయసహకారాలతో ముఖ్యమైన పాత్ర పోషించింది. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 1.5శాతం ఓట్లే సాధించిన బిజెపి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 44.4 ఓట్ల శాతంతో 36 సీట్లు సాధించి 25సంవత్సరాలు నిరంతరంగా పాలిస్తున్నమాణిక్ సర్కార్ నేతృత్వంలోని సిపిఐ(ఎం) ప్రభుత్వం కోటలను బద్దలు కొట్టింది. రాష్ట్రపరిధిలో 35సంవత్సరాలు అధికారంలో ఉన్న సిపిఐ (ఎం) 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 51.7 శాతం ఓట్లతో 49 సీట్లు సాధించగా, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 33సీట్లు కోల్పోయి 16 స్థానాలకే పరిమితం అయింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ 43.6 శాతం ఓట్లు పొందింది. రాష్ట్రంలో బిజెపికినీ ప్రాణాధారమయ్యాక తీవ్రంగా నష్టపోయింది కాంగ్రెస్ పార్టీయే. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 36.5 శాతం ఓట్లతో పది స్థానాలు సాధించిన కాంగ్రెస్ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 7.4 శాతం ఓట్లు మాత్రమే పొంది ఒక్క సీటు కూడా సాధించలేదు. 2015 తర్వాత రాష్ట్రంలో బిజెపి ప్రభావం ప్రారంభంతో అధికార సిపిఐ(ఎం) ప్రత్యామ్నాయం బిజెపియే అనే వాతావరణం ఏర్పడింది. 2018 ఎన్నికల ముందు కాంగ్రెస్ నుండి బిజెపిలోకి పెద్దఎత్తున వలసలు జరిగాయి. నిరాటంకంగా పాలిస్తున్న మాణిక్ సర్కార్‌పై ఉండే ప్రభుత్వ వ్యతిరేక ఓటును బిజెపి అందిపుచ్చుకొని అధికారం చేపట్టింది. వామపక్షాలతో సైద్ధాంతిక వైరుధ్యం ఉన్న బిజెపి సిపిఐ(ఎం) పార్టీలు ముఖాముఖి తలపడ్డ రాష్ట్రం త్రిపురయే. దేశవ్యాప్తంగా వామపక్షాలకు పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర, రాష్ట్రాలలో బలముంది. పశ్చిమబెంగాల్‌లో ప్రస్తుతం బిజెపితో తృణమూల్ పార్టీ తలపడుతుండగా, కేరళలో బిజెపి బలం నామమాత్రమే. మూడవ రాష్ట్రమైన త్రిపురలో మాత్రం ఈ రెండుపార్టీల మధ్య ముఖాముఖి పోరు ఉండడంతో వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలపై దేశ వ్యాప్తంగా ఆసక్తి నెలకొని ఉంది. దేశవ్యాప్తంగా ఎదుగుతున్న బిజెపిని అడ్డుకోవడమే లక్ష్యంగా ముందుకెళ్తున్న వామపక్షాలు సొంత బలమున్న త్రిపుర నుండి బిజెపి పతనాన్ని శాసిస్తామనే విశ్వాసంతో అడుగులేస్తున్నాయి. బిప్లబ్ కుమార్ దేబ్ నేతృత్వంలో 2018లో బిజెపి అధికారం చేపట్టాక బిజెపి, సిపిఐ(ఎం) పార్టీల మధ్యరాష్ట్రంలో పెద్దఎత్తున హింసాత్మక ఘటనలు జరిగాయి. బెంగాలీలు అధికంగా ఉండే ఈరాష్ట్రంలో 2020 తర్వాత పశ్చిమ బెంగాల్‌లో పాలకపక్షమైన తృణమూల్ కాంగ్రెస్ ప్రభావం కూడా అధికంగానే ఉంది. సంస్థాగతంగా బలపడేందుకు బిజెపి 2021లో జరిగిన స్థానిక ఎన్నికలను సద్వినియోగించుకొని భారీ విజయాన్ని సాధించింది. స్థానిక ఎన్నికల్లో బిజెపి 59 శాతం ఓట్లను సిపిఐ (ఎం) 18 శాతంఓట్లు సాధించగా తృణమూల్ కాంగ్రెస్ 16 శాతం ఓట్లు సాధించి ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న సంకేతాలను



ఇచ్చింది. బిప్లబ్ కుమార్ దేబ్ ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించడంతోపాటు ఆయన తరుచు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఆయన పదవికి ఎసరు తెచ్చాయి. నాలుగు సంవత్సరాలు పాలించిన బిప్లబ్ కుమార్ దేబ్ నేతృత్వంలో జరుగుతున్న నష్టాన్ని నివారించడానికి బిజెపి అధిష్టానం చర్యలకు ఉపక్రమించింది. ఆర్‌ఎస్‌ఎస్ బీజాలున్న బిప్లబ్ కుమార్ దేబ్ స్థానంలో కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరిన మాణిక్ సాహానుపార్టీ 2022 మే నెలలో ముఖ్యమంత్రిగా చేసింది. సంవత్సరంలోపు ఎన్నికలున్న సమయంలో ముఖ్యమంత్రి మార్పు బిజెపికి ఎటువంటి ప్రయోజనం చేకూరుస్తుందో చూడాలి. 2013 ఎన్నికల ప్రచారంలో ఏడవ పే కమిషన్ ఏర్పాటు, ఉద్యోగాల కల్పన, ఉచిత స్మార్ట్‌ఫోన్ల పంపిణీ, మహిళలకు డిగ్రీవరకు ఉచిత విద్యవంటి హామీలను ఇచ్చిన బిజెపి ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోవడం ఆ పార్టీకి నష్టం చేకూర్చవచ్చు. కాంగ్రెస్ నుండి భారీగా వలసలు వచ్చిన నేతలకు బిజెపి సైద్ధాంతికతో వైరుధ్యాలు, పార్టీలో అంతర్గత అసమ్మతి పెద్దఎత్తున ఉండడం బిజెపికి ప్రతికూలతలు. ఈ ఐదేళ్లలో బిజెపి సంస్థాగతంగా పటిష్టమవడం ఆ పార్టీకి ప్రత్యేకమైన బలం. క్షేత్రస్థాయిలో ఆర్‌ఎస్‌ఎస్ బలపడడం బిజెపికి అదనపు బలం. ఇక ప్రతిపక్ష పార్టీల స్థితిగతులను పరిశీలిస్తే ప్రజాబలం గల మాణిక్ సర్కార్ నాయకత్వం సిపిఐ (ఎం)పార్టీకి ప్రత్యేక బలం. సెక్యులర్ సిద్ధాంతానికి కట్టుబడడం, సంస్థాగతంగా బలంగా ఉండడం సిపిఐ (ఎం)కు అదనపుబలం. గతంలో మాణిక్ సర్కార్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ఆ పార్టీకి తోడ్పడుతాయి. పాతికేళ్ల సిపిఐ(ఎం) పాలనలో రాష్ట్రం మౌలిక సదుపాయాల కల్పనలో పేదరిక నిర్మూలనలో వెనుకబడిపోయిందనే విమర్శ ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో, 2021స్థానిక ఎన్నికల్లో సిపిఐ(ఎం) వరుసగా పరాజయాల ప్రభావం పార్టీ కేడర్‌పై పడింది. బెంగాలీయుల బలంతో రాష్ట్రంలో రాజకీయ ప్రవేశం చేసిన తృణమూల్ కాంగ్రెస్‌తో సిపిఐ(ఎం)కు నష్టం చేకూరే అవకాశాలున్నాయి. జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రస్తుతం సంస్థాగతంగా బలహీనపడింది. పెద్దనాయకుల మొదలుకొని కిందిస్థాయి కార్యకర్తలు పార్టీని వీడడంతో అభ్యర్థులను కూడా వెతుక్కోవాల్సిన పరిస్థితిలో ఆపార్టీ ఉంది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ప్రత్యేక ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ నేతల వలసలు, ఓటు బ్యాంకు మొత్తం వైఎస్‌ఆర్‌సిపికి బదలీ కావడంతో కాంగ్రెస్ ఎపిలో నష్టపోయిన పరిస్థితే ఇప్పుడు త్రిపురలో కూడా నెలకొంది. రాష్ట్రంలోని మైనార్టీఓట్లపైనే కాంగ్రెస్ పెద్దఎత్తున ఆశలు పెట్టుకుంది. నూతనంగా రంగప్రవేశం చేసిన తృణమూల్ కాంగ్రెస్ రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకెళ్తుంది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ ఆధ్వర్యంలో పార్టీ పలు కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతోంది. ఇటీవల రాష్ట్రంలో బిజెపికి తృణమూల్ కాంగ్రెస్‌కు మధ్య జరిగిన పలు హింసాత్మక ఘటనలతో తృణమూల్ కాంగ్రెస్ నిత్యం వార్తల్లో ఉంటుంది. సిపిఐ(ఎం), కాంగ్రెస్ పార్టీలు ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో బిజెపి ఓటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేకత ఓట్లు చీలకుండా ఉండాలని పొత్తుకు సిపిఐ(ఎం) చొరవ తీసుకుంటుంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకోవాలని దాదాపు నిర్ణయించిన సిపిఐ(ఎం)గ్రేటర్ త్రిపాలాండ్ డిమాండ్ చేస్తున్న 'తిప్రామోతా'తో కూడా జట్టుకట్టాలని భావిస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ తిప్రామోతాతో పొత్తుకు అయిష్టంగా ఉంది. బిజెపి ఓటమే లక్ష్యంగా సిపిఐ(ఎం) తిప్రామోతాతో పొత్తుకు సిద్ధమవుతోంది. గిరిజనప్రాంతాలతో కూడిన ప్రత్యేక రాష్ట్రడిమాండ్ చేస్తున్న తిప్రామోతా తమ డిమాండ్‌కు ఆమోదం తెలుపుతూ రాతపూర్వకంగా హామీ ఇచ్చే పార్టీతోనే పొత్తుపెట్టుకుంటామని బహిరంగంగా ప్రకటించింది. త్రిపుర రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలతోనే కాకుండా అసోం, మిజోరం రాష్ట్రాలతోపాటు బంగ్లాదేశ్ సరిహద్దులో నివసించే గిరిజనుల ప్రాంతాలను కలుపుతూ ప్రత్యేక గిరిజన రాష్ట్రం ఏర్పాటుచేయాలని వీరి డిమాండ్. పొత్తుల సమీకరణాలతో బిజెపిని అడ్డుకోవచ్చని సిపిఐ(ఎం) భావిస్తుండగా, సిపిఐ(ఎం) కాంగ్రెస్ కూటమి ప్రత్యేక గిరిజన రాష్ట్రంకోరుతున్న తిప్రామోతాతో పొత్తు పెట్టుకుంటే గిరిజనేతర ప్రాంతాల్లో తమకు లాభంచేకూరుతుందని బిజెపి అంచనా వేస్తోంది. కేరళావంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో ముఖాముఖి తలపడుతున్న సిపిఐ(ఎం) త్రిపురలో పొత్తుపెట్టుకోవడాన్ని రాజకీయ అవకాశవాదంగా ప్రజల ముందుకు బిజెపి తీసుకెళ్తుంది. మరోవైపు తృణమూల్ పార్టీ విడిగాపోటీ చేస్తుండడంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే జరగనున్న త్రిపుర ఎన్నికల తీర్పు దేశ రాజకీయాల్లో ప్రధానంగా బిజెపి వ్యతిరేక పొత్తుల సమీకరణాలకు నాంది పలికే అవకాశాలున్నాయి. ●

# నిర్వీర్యమవుతున్న విద్యావ్యవస్థ!


జి.అశోక్‌కుమార్

ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం ఏర్పడినటువంటి వ్యవస్థ. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభుత్వాలను నిర్దేశించే నియంతలు కానీ అది ఎంతవరకు నిజం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం మన భారతదేశం. కానీ నిజానికి భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉందా! అంటే అది ఎవరి కోసం! భారతదేశానికి స్వాతంత్య్రం సిద్ధించి ఇన్నేళ్లయినా సమస్య ప్రజలు ఇంకా చీకటి గదిలోనే, అరకొర ఆదాయంతో రోజువారీ జీవితాలను సాగదీస్తూ వస్తున్నారు. అయితే స్వతంత్య్రం సిద్ధించింది ఎవరికీప్రజలకు లేకా పాలకులకా! దేశం మొత్తం అధమంలో 40.5శాతం కేవలం ఒక శాతం వ్యాపారం చేసే వారి దగ్గరే ఉంది. దీన్ని చూసి అర్థం చేసుకోవచ్చు మనదేశం ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో. అయితే స్వతంత్య్రం సిద్ధించిన సమయంలో ఒక్క మహా మనిషి ఏమడంటే స్వతంత్రం రూపంలో అధికారం తెల్ల దొరలచేతుల నుండి నల్లదొరల చేతుల్లోకి మారుతుంది. అంతే కానీ పెద్దమార్పు సంభవించేదేమీలేదు. ఈ మాటలు ఇప్పటి పరిస్థితులకు సరిపోతాయి. ఇదంతా పక్కన పెడితే స్వతంత్య్ర నంతరం నుండి ఇప్పటివరకు ప్రభుత్వాలు మారుతూ వచ్చాయి. అయినా మనదేశ స్థితిగతులు మార్చింది అంతంత మాత్రమే. విద్యకు మాత్రమే దేనినైన మార్చగల శక్తి ఉంది. అలాంటి వ్యవస్థకు ప్రభుత్వాలు ఎంత ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే అంత దేశం అభివృద్ధి చెందుతుంది. కానీ నిజానికి ప్రభుత్వాలు ఇలా చేయడం లేదు. భారతదేశంలో ఉన్న విద్యావ్యవస్థ ఒక వ్యక్తి మనుగడకు తోడ్పడడం చాలాకష్టం. అంతేకాకుండా ప్రభుత్వాలు ఈ విద్యావ్యవస్థను ఇంకా నిర్వీర్యం చేస్తున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం విద్యఅనేది ప్రతిపౌరుడి ప్రాథమిక హక్కు. కానీ అది ఇప్పుడు వ్యాపారం అయిపోయింది. అందువల్ల భారత దేశంలో నాణ్యమైన విద్య సామాన్యప్రజలకు అందుబాటులో లేదు. ప్రభుత్వం ప్రజలను ఎప్పుడూ విజ్ఞానవంతులనుచేయ్యదు. చేస్తున్నట్టు నటిస్తుంది అంతే. నిజంగా వారు జ్ఞానవంతులు. అయితే వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు. దానివల్ల ప్రభుత్వం మనుగడ కష్టమవుతుంది. అందువల్ల ప్రభుత్వాలు అలా చేయవు. ప్రజాస్వామ్యం అనేది భారతదేశంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎక్కువకాలం కొనసాగదు అనిపిస్తుంది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజలదే పైచేయి ఉండాలి. కానీ నాయకులది కాదు. కానీ ఇప్పుడున్న పరిస్థితులు దీనికిపూర్తిగా విరుద్ధంగాఉన్నాయి. ప్రజల్లో విజ్ఞానంకరవై అజ్ఞానంతో ఒకపార్టీపైన ఒక నాయకుడు పైన అభిమానం పెంచుకొని ఆ అభిమానం తలకెక్కి బానిసలుగా మారి వాళ్లు ఏదిచేసినా దానిని సమర్థిస్తూ వారిని వారు మోసం చేసుకుంటున్నారు. వీరు చేసే ఈ పనులు భావితరాలపైన ఏవిధంగా ప్రభావితం చూపుతాయో కనీసం అవగాహన ప్రజలకు లేదు. ప్రజలు బానిసత్వానికి అలవాటు పడ్డారు. అప్పుడేమో బ్రిటిష్‌వారికి ఇప్పుడేమో సొంత పార్టీలు అనుకుంటున్న ప్రభుత్వాలకు. ఒకచట్టం ప్రవేశపెట్టిన ఒక పథకం తెచ్చినా, చర్చ ఉండదు. బిల్లు ప్రవేశపెట్టే ప్రోటోకాల్ అసలు పాటించరు. భారతదేశంలో ప్రజాస్వామ్యం ఎక్కువకాలం కొనసాగదని ఆనాడే బి.ఆర్ అంబేద్కర్ బిబిసికి ఇచ్చిన ఇంట ర్వ్యూలో అన్నారు. ఎందుకంటే దానికి ఎన్నికల పద్ధతి కారణం. అది ఎలావుంటే ప్రభుత్వాలు తమ అభ్యర్థులను ఎలా ఎంపిక చేస్తుందో ప్రజలకు తెలియదు. ఒకవేళ పార్టీలు తమ అభ్యర్థులను ఒక అసమర్థుడిని నిలబెట్టిన ప్రజలుపార్టీ గుర్తునుచూసి మాత్రమే ఓటువేస్తారుకానీ సమర్థవంతుడు కాదా అని ఎవ్వరూ చూడరు. పార్టీ ఎవరినైతే పోటీకి పంపుతుందో వారుమాత్రమే సరైన అభ్యర్థి అని ఓటు వేస్తారు. అలా అక్కడ గెలిచేది పార్టీయే కానీ అక్కడ పోటీ చేసిన వ్యక్తికాదు. అలాంటప్పుడు అతను పార్టీచెప్పిన పనులు మాత్రమే చేస్తాడు ప్రజలు చెప్పినవికావు. అలా ఈవిధంగా అసమర్థ రాజకీయ నేతలు దేశాన్ని ఏలుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభ్యర్థి కన్నాపార్టీ ముఖ్యం. ఇలా జరగడం వల్ల అభ్యర్థి అర్హత నిర్ణయించడం లేదు. ఈ తంతుకు ఎప్పుడైతే స్వస్తి పలుకుతామో అప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది. ●

# ప్రజాస్వామ్య పరిరక్షణకే ఓటు!

మిద్దె సురేష్

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ముఖ్యమైనది. 18 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుష తారతమ్య బేధం లేకుండా వయోజనులైన అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడం జరిగింది భారత రాజ్యాంగం. బ్రిటిష్ పరిపాలన కాలంలో తొలి విడతగా 1884లో స్థానిక సంస్థలకు, 1892లో ప్రాంతీయ మండలితోపాటు 1937లో ఎన్నికలను నిర్వహించారు. అయితే ఈ ఎన్నికల్లో కొంతమంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన వారిలో విద్యావంతులు, పన్ను చెల్లింపుదారులు, సంపన్నులు మాత్రమే ఉండేవారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 326 ప్రకారం దేశంలో 18ఏళ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించడం జరిగింది. 1950 జనవరి 25న కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2011 జనవరి 25నుంచి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రతియేడాది జరుపుకుంటారు. ఓటుహక్కుపై ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విద్యార్థులకు అవగాహనకై ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది. 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం ఇస్తుంది. కానీ ఓటు హక్కు నమోదుకు, ఓటు వినియోగించుకోవడానికి తక్కువ ఆసక్తిని చూపిస్తున్నారని పలు నివేదికలు తెలుపుతున్నాయి. గతంలో ఓటరు అర్హత వయసు 21 ఏళ్లుకాగా దానిని 1988లో 18ఏళ్లకు తగ్గించారు. 1998 నాటి అరవై-మొదటి సవరణ బిల్లు భారతదేశంలో ఓటరు అర్హత వయస్సును తగ్గించింది. స్వతంత్ర భారతదేశంలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ఏర్పాటు చేసిన సంస్థ, భారత ఎన్నికల సంఘం. ఈ కమిషన్ సుప్రీంకోర్టు వల్లనే, రాజ్యాంగం ఏర్పరచిన స్వతంత్ర వ్యవస్థ. ప్రభుత్వ నియంత్రణకు లోబడి ఉండదు. భారత ఎన్నికల సంఘం ఓటరు నమోదుకు చాలాసందర్భాలలో అవకాశం ఇస్తుంది. అప్పుడు ఓటరు నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 25ని జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఇది కమిషన్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 25 జనవరి 2011న ప్రారంభమై ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం. ఈ మేరకు న్యాయ మంత్రిత్వశాఖ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని అప్పటి సమాచార, ప్రసార శాఖమంత్రి




నేడు జాతీయ ఓటరు దినోత్సవం

అంబికా సోనీ విలేకరులతో తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వసంస్థలు ర్యాలీలు నిర్వహిస్తాయి. మన దేశంలో ఎన్నికలపై యువతీ, యువకుల్లో ఆసక్తిని పెంచేందుకు 18ఏళ్లు దాటిన వారిని ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు యేటా జనవరి 25న జరుపుకుంటున్నదే జాతీయ ఓటర్ల దినోత్సవం. ఈ రోజున ఓటు ఎందుకు ఉపయోగించుకోవాలి? దాని గొప్పదనం ఏమిటి? ఓటు వేయకపోతే ఏం జరుగుతుంది? అనే అంశాలపై ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థలు. ఐదేళ్లకు ఒకసారి పాలకులను ప్రజలే స్వయంగా ఎన్నుకుంటారు. అందుకే దేశంలో ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. తన ఓటు హక్కుతో నచ్చినవారిని అందలం ఎక్కించగలరు. నచ్చకపోతే పదవిలో నుంచి దింపేయగలరు. ఎంతో విలువైన ఈ ఓటు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం వంటిది. ప్రపంచంలో పేరుగడించిన వారు కూడా ప్రజావ్యతిరేక విధానాలు ప్రవేశపెడితే ఓటుతో ప్రభుత్వాలను పడగొట్టిన సందర్భాలు ఉన్నాయి. ప్రముఖులు నేనే గొప్ప నాకు ఎవ్వరూ పోటీ లేరని ప్రగల్భాలు పలికిన నేతలు ప్రజావ్యతిరేక ఓటుతో ఓటమి పాలైన ఘటనలు చూశాం. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రధానమైనది. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు అనే వజ్రాయుధాన్ని మనకు భారతరాజ్యాంగం మనకు కల్పించింది. ఓటుహక్కు ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవచ్చు. ఎంతో విలువైన ఓటుహక్కును అందరికీ కల్పించేందుకుగాను యేటా కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం మనది. భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజైన 1950 జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 2011 నుంచి యేటా ఒక్కో నినాదంతో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు. గతేడాది 11వ జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రధాన అంశాలు ప్రధానంగా ' మా ఓటర్లను శక్తివంతం చేయడం, అప్రమత్తంగా, సురక్షితంగా సమాచారం ఇవ్వడం' అనేనినాదంతో జరుపుకున్నాం. నిత్యం అవినీతి, కుళ్లు రాజకీయాలను చూసే యువతకు ఓటు పట్ల ఆసక్తి తగ్గుతోంది. నేను ఒక్కన్ని ఓటువేయకపోతే ఏమవుతుంది, ఏంకాదులే అని చాలామంది ఆలోచిస్తున్నారు. నీటి చుక్కలన్నీ కలిస్తేనే కదా సముద్రం అలాగే అందరూ ఓటు వేసినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది. అంతేకాదు ఓటు వేయడం మన బాధ్యత. ప్రభుత్వాన్ని ధైర్యంగా ప్రశ్నించగలం. నడిరోడ్డున నిలబెట్టి నిలదీయగలం అని గ్రామీణ ప్రాంతాల వారు ఎక్కువగా నమ్ముతారు. ఏ ఎన్నికలు వచ్చినా ఓటు వేయడానికి ముందుకు వస్తున్నారు. ఓటు వేయకపోవడం అంటే పోరాటంకాదు లొంగిపోవడమే - కీత్‌ఎల్లిసన్. ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రభుత్వాలను తిరిగి ఇంటికి పంపగల శక్తి ఓటర్లకు ఉంది. ఈ యేడాది 12వ జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నాం. ●

## ఆర్మీ సామర్థ్యానికి ఆధారాలు అవసరం లేదు రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ, జనవరి 24: కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ సర్జికల్ స్ట్రైక్స, పుల్వామా ఘటనలపై చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ కీలక నేత రాహుల్ గాంధీ స్పందించారు. దిగ్విజయ్ వ్యాఖ్యలను దూరం పెట్టారు. మంగళవారం భారత్ జోడో యాత్రలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్మీ సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ఎలాంటి ఆధారం అందించాల్సిన అవసరం లేదని చెప్పారు. అది దిగ్విజయ్ వ్యక్తిగత కోణమని, పార్టీతో సంబంధం లేదని చెప్పారు. భారత్ సైన్యం తనకు ఎనలేని గౌరవమని అన్నారు. మరోవైపు దిగ్విజయ్ మీడియా సమావేశంలో కనిపించలేదు. కాగా సోమవారం దిగ్విజయ్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ, సర్జికల్ స్ట్రైక్స్ జరిగినట్లు ఎలాంటి ఆధారాలను కేంద్రం ఇప్పటివరకు చూపించలేదని విమర్శలు చేశారు. ఈ వాఖ్యలను కాంగ్రెస్ తమకు సంబంధం లేదని పేర్కొంది. అయితే సైన్యాన్ని అవమానిస్తున్నారని కాంగ్రెస్ నేతను విమర్శించింది.

## ఈసారి రిపబ్లిక్‌డే పరేడ్‌లో అన్నీ ప్రత్యేకతలే.. ఇవన్నీ తొలిసారి

న్యూఢిల్లీ, జనవరి 24: ఈ యేడాది రిపబ్లిక్ డే వేడుకలకు రంగం సిద్ధమవుతోంది. కరోనా కారణంగా గత రెండేళ్ల గణతంత్ర వేడుకలపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో ఈ సారి అట్టహాసంగా వేడుకలను నిర్వహించేందుకు కేంద్రం సిద్ధమైంది. అలాగే ఈ సారి గణతంత్ర వేడుకల పరేడ్‌లో పలు ప్రత్యేకతలు, ఇంకా చెప్పాలంటే తొలిసారిగా పలు అంశాలు ఇందులో దర్శనమివ్వబోతున్నాయి. గురువారం జరిగే 74వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ఈ సారి అనేక తొలి ప్రదర్శనలు జరగనున్నాయి. ఇందులో ఆర్మీ ఆయుధ వ్యవస్థలతో పాటు పలు మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులు ఉన్నాయి.



రెండో ప్రపంచయుద్ధంలో వాడిన బ్రిటీష్ కాలం నాటి 25 పౌండర్ గన్‌ల స్థానంలో దేశీయంగా తయారైన 105 ఎంఎం ఇండియన్ ఫీల్డ్ గన్స్‌తో ఈ సారి సెల్యూట్ ఉండబోతోంది. అలాగే ఈ దేశీయ తుపాకుల్ని గతేడాది స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వాడినా రిపబ్లిక్ డేకు వాడడం ఇదే ప్రథమం. ఈజిప్టు సైనిక బృందం, కొత్తగా రిక్రూట్ అయిన అగ్నివీర్స్ మొదటిసారిగా కవాతులో భాగం కానున్నారు. పాకిస్థాన్‌తో ఏడారి సరిహద్దులో కాపలాగా ఉన్న మహిళా సైనికులు, బిఎస్ఎఫ్ ఒంటెల బృందంలో భాగంగా ఉండబోతున్నారు. నారీ శక్తిని ప్రదర్శించే 144 మంది నావికుల నావికాదళానికి ఓ మహిళా అధికారి తొలిసారి నాయకత్వం వహించబోతున్నారు. నాలుగు దశాబ్దాలుగా సముద్ర దళానికి సేవలందించిన నేవీకి చెందిన ఐఎల్-38 విమానం కవాతు కోసం చివరి టేకాఫ్‌తో చరిత్ర పుస్తకాల్లోకి ఎక్కనుంది. ఐఎల్-38, సముద్ర నిఘా విమానం, దాదాపు 42 సంవత్సరాల పాటు నౌకాదళానకి సేవందించింది. రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా ఉదయం 10:30 గంటలకు విజయ్ చౌక్ నుంచి కవాతు ప్రారంభమవుతుందని, ఎర్రకోట వరకు కవాతు కొనసాగుతుందని అధికారులు ప్రకటించారు. కోవిడ్ పరిమితుల కారణంగా ఎర్రకోట వరకు కవాతు సాంప్రదాయ మార్గం తగ్గించారు. తొమ్మిది రాఫెల్ జెట్‌లు, స్వదేశీయంగా ఉత్పత్తి చేసిన ప్రచండ్, మల్టీ-రోల్, లైట్ అటాక్ హెలికాప్టర్ ఫ్లై పాస్ట్‌లో పాల్గొన్న 44 విమానాలలో ఉండబోతున్నాయి. ఈ సారి రిపబ్లిక్ డే పరేడ్‌లో మొత్తం 23 శకటాలు ప్రదర్శన చేయబోతున్నాయి. ఇందులో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 17, కేంద్రం నుంచి ఆరు శకటాలు ఉంటాయి. భారతదేశం యొక్క శక్తివంతమైన సాంస్కృతిక వారసత్వం, ఆర్థిక, సామాజిక పురోగతిని వర్ణించేవి ఇందులో ఉండబోతున్నాయి. అలాగే నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో మొదటిసిరాగా ఒక శకటాన్ని ప్రదర్శించబోతోంది.

## బెంగళూరులో నడిరోడ్డుపై కరెన్సీ నోట్ల వర్షం!

బెంగుళూరు, జనవరి 24: బెంగళూరులో ఆశ్చర్యకర సంఘటన జరిగింది. నగరంలో నడిరోడ్డుపై కరెన్సీ నోట్ల వర్షం కురిసింది. కెఆర్ మార్కెట్ వద్ద సిర్సి సర్కిల్ ఫ్లై ఓవర్ పై నుంచి ఓ వ్యక్తి కరెన్సీ నోట్లు జనంపైకి విసిరేశాడు. ఆ నోట్లను అందుకునేందుకు ప్రజలు పోటీలు పడ్డారు. వాహనాలు ఆపి మరీ రోడ్డుపై నోట్ల వేటసాగించారు. దాంతో అక్కడ భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నోట్లు విసిరిన వ్యక్తి సూటుబూటు ధరించి మెడలో ఓ గోడ గడియారాన్ని తగిలించుకుని విచిత్ర వేశధారణతో కనిపించాడు. చేతి సంచి నిండా ఉన్న కరెన్సీ నోట్లను ఫ్లై ఓవర్ పై నుంచి వెదజల్లుతూ అందరి దృష్టిని ఆకర్షించాడు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాగా ఆ వ్యక్తి వెదజల్లింది రూ.10 నోట్లు అని తెలుస్తోంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 88, మృతి ఒక్కరు

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,104

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి వైదరాబాద్,జనవరి24: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 88 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,104కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,436 మంది కోలుకోగా 1934మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,737కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,061కి చేరగా,79,88,517 మంది వరకు కోలుకున్నారు.1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,451కి చేరింది.అందులో 67,56,656మంది కోలుకున్నారు. 71,572మంది మరణించారు.

## మళ్లీ వేడెక్కిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్

### కౌన్సిలర్ల గొడవ, గందరగోళంతో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు బ్రేక్



న్యూఢిల్లీ, జనవరి 24: మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కోసం మంగళవారం సమావేశమైన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో కొందరు కౌన్సిలర్లు గొడవకు దిగడంతో మేయర్, డిప్యూటీ మేయర్లకు ఎన్నుకోకుండానే ఎంసిడి వాయిదా పడింది. ఆప్, బిజెపి కౌన్సిలర్ల మధ్య మరోసారి గందరగోళం, కలకలం రేగడంతో ప్రెసైడింగ్ అధికారి సత్యశర్మ ఎంసిడి సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేశారు. దాంతో మంగళవారం మేయర్ ఎన్నికకు ఎన్నికలు నిర్వహించలేదు. రెండు పార్టీల కౌన్సిలర్లు గొడవకు దిగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సభను నిర్వహించడం సాధ్యం కాదని, దాంతో సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రెసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ తెలిపారు. ఈ నెల 6న నిర్వహించిన ఎంసిడి సమావేశంలో జరిగిన విధంగా గందరగోళం, కలకలం మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు మున్సిపల్ కార్యాలయం లోపల, వెలుపల కూడా భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో మేయర్, డిప్యూటీ మేయర్‌ను ఎన్నుకొనేందుకు మంగళవారం 250 మంది కొత్త సభ్యులు గల ఢిల్లీ మున్సిపల్ కార్యాలయం మళ్లీ సమావేశమైంది. ఆప్, బిజెపి కౌన్సిలర్ల మధ్య గొడవ జరగడంతో తొలి సమావేశం వాయిదా పడిన విషయం విదితమే. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కు నామినేట్ చేసిన పది మందితో ప్రమాణం చేయించేందుకు వారిని ప్రెసైడింగ్ అధికారి సత్యశర్మ వారిని వేదికపైకి ఆహ్వానించగానే సభలో ఉన్న ఆప్ కౌన్సిలర్లు షేమ్.. షేమ్ అంటూ కేకలు వేయడం మొదలెట్టారు. అయితే ఆప్ కౌన్సిలర్ల అరుపులు, కేకల మధ్యనే సదరు 10 మంది నామినేటెడ్ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఆ తర్వాత కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మేయర్ కార్యాలయానికి వార్షిక ఎన్నికలు జరుగుతాయి. ఇదిలా ఉండగా.. మేయర్ పదవికి ఆప్ తరఫున షెల్లీ ఒబెరాయి, ఆషు ఠాకూర్‌లు పోటీ పడుతుండగా.. బిజెపి రేఖాగుప్తాను నామినేట్ చేసింది. డిప్యూటీ మేయర్ పదవికి ఆప్ నుంచి ఆలే మహమ్మద్ ఇక్బాల్, జలాల్‌కుమార్ పోటీ చేస్తుండగా కమల్ బాగ్రీని బిజెపి రంగంలోకి దించింది. ఇద్దరి మధ్య వివాదం ఉన్నప్పటి కీ మేయర్ ఎన్నికల్లో తామే నెగ్గుతామని ఆప్, బిజెపి విశ్వాసం వ్యక్తం చేశాయి. ఇదిలా ఉండగా.. మేయర్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ లోపల, వెలుపల అధికారులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇందులో భాగంగా.. పెద్దఎత్తున పౌర రక్షణ సిబ్బంది, మార్షల్స్‌ను రంగంలోకి దించినట్లు సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేసిన పది మంది సభ్యులతో తొలుత ప్రమాణస్వీకారం చేయించాలన్న బిజెపి కౌన్సిలర్, ప్రెసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 6న జరిగిన ఎంసిడి తొలి సమావేశంలోనే ఆప్ సభ్యులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నామినేటెడ్ సభ్యులతో తొలుత ప్రమాణం చేయించడం ద్వారా మేయర్ ఎన్నికల్లో బిజెపి రిగ్గింగ్‌కు పాల్పడేందుకు యత్నిస్తున్నదని ఆప్ సభ్యులు ఆరోపించారు. దాని బిజెపి స్పందిస్తూ.. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ చట్ట ప్రకారమే సభను నిర్వహిస్తుందని, అయితే సభా కార్యకలాపాలకు ఆప్ సభ్యులు అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఎంసిడి కార్యాలయంలో మేయర్ ఎన్నిక సందర్భంగా అన్ని సజావుగా జరిగినట్టయితే ఢిల్లీకి తర్వాతి మేయర్‌గా బిజెపి నుంచే ఎన్నికవుతారని తమకు నమ్మకం ఉందని ఆ పార్టీ ఢిల్లీ శాఖ అధికార ప్రతినిధి హరీక్‌ఖురానా విశ్వాసం వ్యక్తం చేశారు. ఇకపోతే.. ప్రమాణ స్వీకారం ముందుగా ఎవరు చేయాలన్న అంశంపై ఆయన మాట్లాడుతూ.. దానిలో సమస్య ఏముందో నాకైతే అర్థం కాలేదన్నారు. సభలో ప్రతి ఒక్క సభ్యుడు ప్రమాణం చేయాల్సిందేనని, అయితే ఆ వరుస క్రమమేదో ప్రెసైడింగ్ అధికారి నిర్ణయంపై ఆధారపడి ఉంటుందన్నారు.

ఈ అంశంపై ఆప్‌కు చెందిన ఎంసిడి ఇన్‌చార్జి దుర్గేశ్ పాఠక్ తమ పార్టీ వైఖరిపై స్పష్టం చేస్తూ.. మంగళవారం నాటి సమావేశం ఎజెండా ప్రకారం నామినేటెడ్ సభ్యుల కన్నా ముందు కౌన్సిలర్లు ప్రమాణం చేయాల్సింది ఉండిందన్నారు. ఢిల్లీ ప్రజలు ఆప్‌కు భారీ మెజారిటీ కట్టబెట్టారని, దాన్ని తప్పకుండా గౌరవించాల్సిందే. ఈ ఎజెండా ప్రకారమే బుధవారం జరిగే ఎన్నికలకు, సభా సమావేశానికి సహకరించాల్సిందిగా తాము బిజెపికి విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు.

భద్రతా చర్యల్లో భాగంగా ఎంసిడి వెలుపల కూడా పోలీసులు, పారామిలిటరీ సిబ్బందిని నియోగించారని సంబంధిత అధికారి ఒకరు చెప్పారు. కాగా, ఎంసిడి మేయర్ ఎన్నికలకు జరిగే పోలింగ్‌లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పలువురు కౌన్సిలర్లు, ఆప్ సభ్యురాలు అతిషి సహా ఢిల్లీ ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారు.



## రిజిజు నిజంగా రత్నమే కపిల్ సిబాల్ వ్యంగ్యాస్త్రాలు

న్యూఢిల్లీ, జనవరి 24: అధికారాలు, పరిధులకు సంబంధించి న్యాయ వ్యవస్థ, ప్రభుత్వం మధ్య తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఈ విషయంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు తీవ్రస్థాయిలోనే స్పందిస్తుంటారు. ఈ తీరుపై రాజ్యసభ ఎంపి కపిల్ సిబల్ విమర్శలు చేశారు. రిజిజు మరో జెమ్ అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రిజిజు రూపంలో మరో రత్నం దొరికింది. న్యాయవ్యవస్థను దెబ్బతీసేలా మోడీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని చెపుతున్నారు. అయితే మరి మీరు చేసే వివాదాస్పద వ్యాఖ్యలు న్యాయవ్యవస్థను బలోపేతం చేస్తున్నాయా? వాటిని మీరు నమ్మొచ్చు. న్యాయవాదులమైన మేం కాదు అని కపిల్ సిబల్ వ్యాఖ్యానించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిన్న ఢిల్లీలోని తీస్ హజారికోర్టుల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి రిజిజు మాట్లాడారు. జడ్జీలకు ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అగత్యం లేదు. పనితీరుపై తనిఖీలు ఉండవు. ప్రజలు ఎన్నుకోరు కాబట్టి న్యాయమూర్తులను తొలగించలేరు అని పేర్కొన్నా విషయం తెలిసిందే.

## ప్రపంచంలో 67.36 కోట్లకు పెరిగిన కేసులు 67.48 లక్షలకు పెరిగిన మరణాలు

జెనీవా, జనవరి 24: ప్రపంచదేశాల్లోకరోనా విజృంభిస్తోంది. ప్రతి దేశంలోను కొత్తకేసులు చొచ్చుకు వస్తున్నాయి. మంగళవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా మొత్తం 67.36 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.48 లక్షలమందిచనిపోయారు. మరో 44,322 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు64.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.13 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.01 లక్షలమందిచనిపోయారు. మరో 6789 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25,01 లక్షలమంది ఇప్పటికి వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.30 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.92 లక్షలమంది చనిపోయారు. మరో 9094 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.21 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.19 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.25 లక్షల మంది చనిపోయారు. మరో 17,244 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.76 కోట్లమందికి వైరస్ సోకి 13.46 లక్షల మంది చనిపోయారు. మరో 10,250 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.55 కోట్లవరకూ నమోదు కాగా మరో 6.70 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్ల మందికికరోనాసోకి వారిలో 2,58,441 మంది చనిపోయారు రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,54,297 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.38 కోట్ల మందికికరోనాసోకి వారిలో 24,682 మంది చనిపోయారు. రికవరీలు 1.36 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1.64 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు.

## ఉక్రెయిన్‌లో అరాచక పోరాటానికి దిగిన కిరాయి సైన్యం

న్యూఢిల్లీ, జనవరి24: రష్యాకు చెందిన ప్రైవేటు సైన్యం అత్యంత క్రూరమైన వ్యూహాలతో ఉక్రెయిన్‌లోని కీలక నగరమైన బక్ముత్ వద్ద పోరాడుతోంది. ఈ కిరాయి మూక పోరాటశైలి చూసి ఉక్రెయిన్ బలగాలు అవాక్కయ్యాయి. వందల మంది ప్రాణాలు కోల్పోతున్నా యుద్ధ క్షేత్రాన్ని మాత్రం వదలి వెళ్లడంలేదు. వాగ్నార్ గ్రూప్ పోరాట విధానంపై 2022 డిసెంబర్‌లో ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ నివేదిక ఓ ఆంగ్లపత్రిక చేతికి వచ్చింది. ముఖ్యంగా అర్బన్ వార్ఫేర్‌లో ఈ గ్రూపు ప్రమాదకరంగా పరిణమించిందని దానిలో పేర్కొన్నారు. ఈ గ్రూపులో ఎంత మంది ప్రాణాలు కోల్పోయినా రష్యాకు లెక్కలేదని ఆ నివేదిక వెల్లడించింది. వాగ్నార్ సైనికులు ఒక్కసారి పోరాటంలోకి అడుగుపెట్టాక ఆదేశాలు లేకుండా వెనక్కితగ్గరు. తగ్గినా వారిని అక్కడికక్కడే చంపేస్తారు. లొంగిపోవడానికి ప్రయత్నించినా నిర్దాక్షిణ్యంగా చంపుతారు. యుద్ధ రంగంలో గాయపడిన సహచరులను ఏ మాత్రం పట్టించుకోరు. వారిని వదిలేసి లక్ష్యాన్ని సాధించేందుకు దాడులు కొనసాగిస్తారు. ఈ గ్రూపులో మొత్తం 50వేల మంది ఉంటారన్నారు. వీరిలో 80 శాతం మంది ఖైదీలేనని అమెరికా నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ వెల్లడించింది. ఈ సంస్థ ఎప్పటి నుంచో ఉన్నా 2022లో అధికారికంగా రిజిస్టరయింది. దీని హెడ్‌క్వార్టర్ సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఉంది. వాగ్నార్ గ్రూప్ డ్రోన్ల సమాచారం సేకరించి రాకెట్ ప్రొపెల్డ్ గ్రనేడ్లతో దాడులు చేస్తోంది. అర్బన్ వార్ఫేర్‌లో ఇది ప్రత్యర్థులకు భారీ నష్టాన్ని కలిగిస్తుంది. వీరిలో కొందరు అమెరికాకు చెందిన మోటరోలా తయారుచేసిన కమ్యూనికేషన్ పరికరాలను వాడుతున్నట్లు ఉక్రెయిన్ గుర్తించింది.



మరోవైపు మోటో మాత్రం యుద్ధం మొదలుకాగానే తాము రష్యాలో కార్యకలాపాలు మూసివేశామని సిఎన్ఎన్‌కు వెల్లడించింది. వీరు ఒక ప్రదేశాన్ని స్వాధీనం చేసుకోగానే వారికి రష్యా శతఘ్ని దళం నుంచి మద్దతు లభిస్తుంది. ఆ ప్రదేశంలో స్థావరాలు ఏర్పాటు చేసుకుంటారు. వీటిల్లో ఎక్కువగా కందకాలు ఉంటాయి. వాగ్నార్ ప్రైవేట్ మిలిటరీ కంపెనీ రష్యా సైన్యంతో పాటు ఇతర దేశాల నుంచి కూడా ఆయుధాలను కొనుగోలు చేస్తోంది. ముఖ్యంగా ఉత్తర కొరియా నుంచి వాగ్నార్‌కు ఆయుధాలు ఎగుమతి అవుతున్నాయి. వీరి వద్ద మల్టిపుల్ రాకెట్ వ్యవస్థలు ఉన్నాయి. రష్యాలో వాగ్నార్ పరపతి పెరుగుతోంది.


ఈ సైన్యం ఇటీవల ఉప్పు గనుల నగరం సొలెడార్‌ను ఆక్రమించింది. కానీ రష్యా సైన్యం దీనిని అంగీకరించలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో వాగ్నార్ గ్రూప్ సొలెడార్ ఆక్రమణలో వీరోచితంగా పోరాడిందని అంగీకరించింది.

## 'పరువు' పోగొట్టుకుంటున్న పాక్ కోర్టులోనే కుమార్తెను కాల్చేసిన తండ్రి!

ఇస్లామాబాద్, జనవరి 24: పొరుగుదేశం పాకిస్థాన్‌లో పరువు హత్యలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. తన ఇష్టపూర్వకంగా వివాహం చేసుకున్న కుమార్తెను ఓ తండ్రి కోర్టులోనే కాల్చి చంపాడు. ఓడరేవు నగరమైన కరాచీలో జరిగిందీ ఘటన. నగరంలోని పిరాబాద్‌కు చెందిన యువతి తల్లిదండ్రులను ఎదిరించి తన ఇష్టపూర్వకంగా ఓ యువకుడిని వివాహం చేసుకుంది. ఈ క్రమంలో తన వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు కరాచీ సిటీ కోర్టుకు హాజరయింది. బాధితురాలు ఇటీవల ఓ వైద్యుడిని వివాహం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వాంగ్మూలం ఇచ్చేందుకు కోర్టుకు వచ్చిన సమయంలో ఆమె తండ్రి కాల్పులు జరిపాడని, తీవ్రంగా గాయపడిన యువతి కోర్టు హాలులోనే మరణించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఓ పోలీసు ప్రాణాలతో బయటపడినట్లు చెప్పారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. దేశంలో జరుగుతున్న పరువు హత్యల వెనుక తండ్రి, భర్త, సోదరుడు లేదంటే మరో కుటుంబసభ్యుడో ఉంటున్నట్లు పోలీసులు వివరించారు. తాజా ఘటనలో యువతి తన ఇష్టప్రకారం పెళ్లి చేసుకున్న తర్వాత ఇంటి నుంచి వెళ్లిపోయిందని, తండ్రి ఆగ్రహానికి అదే కారణమని పేర్కొన్నారు. పరువు పేరుతో పాకిస్థాన్‌లో ప్రతి సంవత్సరం వందలాది మంది మహిళలు హత్యకు గురవుతున్నారు.

పాకిస్థాన్ మానవహక్కుల సంస్థ ప్రకారం గత దశాబ్ద కాలంలో ఏడాదికి సగటున 650 పరువు హత్యలు జరిగాయి. వెలుగులోకి రాని వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది.

## న్యూఢిల్లీపరిసరాల్లో భూప్రకంపనలు



న్యూఢిల్లీ,జనవరి 24: నేపాల్‌లో మంగళవారం సంభవించిన భూకంపం తాలూకు ప్రకంపనలు ఢిల్లీలో కూడా కొనసాగాయి. నేపాల్‌లో రిక్టర్‌స్కేలుపై 5.8శక్తివంతమైన ప్రకంపనలు సంభవించినట్లు సీస్మాలజీ అధికారులు తెలిపారు. ఈ ప్రభావం తీవ్రస్థాయి ప్రకంపనలు ఢిల్లీపరిసర ప్రాంతాల్లోకూడాకనిపించాయి,. ఈ భూకంప కేంద్రం నేపాల్‌లో ఉందని, పితోర్‌ఘర్‌కు 148 కిలోమీటర్ల తూర్పుప్రాంతంలో సంభవించినట్లు తేలింది. ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ ఇందుకు సంబంధించి ప్రకంపనలు తీవ్రస్థాయిలో సంభవించాయని, ఢిల్లీప్రజలు సురక్షితమేనని ప్రకటించారు. ఢిల్లీ ఎన్‌సిఆర్‌ప్రాంతప్రజలు సోషల్‌మీడియాలో ఇందుకు సంబంధించి పలు విడియోలు పోస్టుచేసారు. సీలింగ్‌ఫ్యాన్లు, ఇంటి ఆవరణలు వణుకుతున్నట్లుగా ఉన్న విడియోలు దర్శనమిచ్చాయి. ఈ ప్రకంపనలు నిమిషంపాటుకొనసాగాయి. అయితే ఎలాంటి నష్టంజరిగిందన్న దాఖలాలు లేవు. హిమాలయన్ కొల్లిజన్‌జోన్ 2400 కిలోమీటర్లదూరంలో సంభవించిందని, హిందుకుష్ పర్వతశ్రేణుల్లో సంభవించింది. ఈ ప్రకంపనల ప్రభావం మైన్మాం వరకూ కూడా ఉంటుందని సీనియర్‌సీస్మాలజిస్టు ఒకరు తెలిపారు. హిమాలయలోఈ భూకంపాల జోన్ 5.8అయస్కాంతశక్తితో ఉంటుంది. గడచిన 24 గంటల్లో ఇదే 2400 కిలోమీటర్ల వెంబడినాలుగుసార్లు ఈ ప్రకంపనలు సంభవించినట్లు అధికారులు చెపుతున్నారు. అస్సాంలోని కచార్ ప్రాంతంలో సోమవారం రాత్రి 7.12 గంటలకు 4.8 అయస్కాతశక్తిప్రభావితభూకంపం సంభవించింది. మరో రెండు భూకంపాలు 3.2, 2.8 అయస్కాంతశక్తియుత ప్రకంపనలు మంగళవారం భూటాన్‌లో 10.55 , 12.53 గంటలకు సంభవించినట్లు సీస్మాలజీ అదికారులు తెలిపారు.

## 'పద్మభూషణ్' ఆర్కిటెక్ట్ విఠల్‌దాస్‌దోషి కన్నుమూత



అహ్మదాబాద్, జనవరి 24: ప్రముఖ ఆర్కిటెక్ట్ బాలకృష్ణ విఠల్‌దాస్ దోషి 95వ ఏట పరమపదించారు. గడచిన 70 ఏళ్లుగా ఆయన అర్బన్ ప్లాన్‌గాను, విదనఆయవేత్తగా కొనసాగుతున్నారు. ప్రిట్కర్‌ప్రైజు విజేతగా మొట్టమొదటిభారతీయ ఆర్కిటెక్ట్‌గా దోషి నిలిచారు. రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రిటిష్ ఆర్కిటెక్ట్స్ నుంచి రాయల్‌గోల్డ్‌మెడల్‌ను గత ఏడాది పొందారు. అంతకుముందు పద్మభూషణ్; పద్మశ్రీ పురస్కారాలు కూడా అందుకున్న ప్రముఖ ఆర్కిటెక్ట్‌గా దోషి నిలిచారు. సర్‌జెజె ఆర్కిటెక్ట్‌స్కూలులో విద్యాభ్యాసంముగిసిన తర్వాత దోషి లండన్‌కు 1950లోనే వెళ్లారు. చలీకార్బుయిజర్ పర్యవేక్షణలో నాలుగేళ్లపనిచేసారు. ప్యారిస్‌లోని కార్బుసియర్ స్టుడియోలో కూడాపనిచేసారు. ఆ తర్వాత దోసి భారత్‌కు వచ్చి విల్లాసారాభాయి వంటి కార్బుసియర్స్ ప్రాజెక్టులను పర్యవేక్షించారు. భారత్‌లోని అనేక ప్రముఖ కట్టడాల విజైన్‌లో దోషి నైపుణ్యం కనిపిస్తుంది. బెంగళూరు, ఉదయ్‌పూర్ ఐఐఎం, ఢిల్లీ నిఫ్ట్, ఆందవాద్‌నిగుఫా భూగర్భ గ్యాలరీ, కేంద్ర పర్యావరణప్రణాళిక టెక్నాలజీ సంస్థ, టాగోర్ మెమోరియల్ హాల్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండాలజీ, ప్రేమభాయి హాల్, కమలా హౌస్ వ్యక్తిగత నివాసం వంటి అన్నింటికీ ఆయనే డిజైన్ చేసారు. ప్రధాని మంత్రి నరేంద్రమోడీ ఆర్కిటెక్ట్ మృతిపట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. డా.బివిదోషిజీ ఒక మేధావివర్గానికి చెందిన ఆర్కిటెక్ట్ అని భావితరాలకు ఆయన డిజైను స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## భవనం కుప్పకూలడంతో శిథిలాల్లో చిక్కుకున్న ఎనిమిది మంది

### ముగ్గురు మృతి, శిథిలాల్లో ఎక్కువ మంది

లక్నో, జనవరి 24: రాష్ట్ర రాజధాని లక్నో నగరంలోని నాలుగంతస్తులభవనం కుప్పకూలడంతో ఎనిమిది మంది శిథిలాల్లో చిక్కుకునిపోయారు. అంతకుముందు ఉత్తరభారతంతో ఈ రోజు ఉదయం పూట భూకంప ప్రకంపనలు సంభవించినట్లు సమాచారం ఉండటంతో ఈ ప్రకంపనలుఈ భవనంపై ప్రభావించూపించినట్లు చెపుతున్నారు. ఈ భవనంలోని శిథిలాలకింద ఇంచుమించు నాలుగు కుటుంబాలు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. లక్నోలోని



హాజరత్‌గంజ్‌లో ఈభవనం కూలిన సంఘటనపై యుపి ముఖ్యమంత్రి వెంటనే ఆదేశాలు జారీచేసారు. ఎక్కువగా పురాతన భవనాలు మాత్రమే ఉన్న హాజరత్‌గంజ్‌లో ఈ భవనానికి అలయ అపార్టుమెంట్‌గా ఈ భవనానికి పేరుంది. యుపి డిప్యూటి సిఎం బ్రిజేష్‌పాథక్ వెంటనే ప్రమాద స్థలానికిచేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. రక్షణచర్యలు చేపట్టారు. రాష్ట్ర, కేంద్ర ఉపద్రవ నివారణ బృందాలు ఈప్రాంతానికి చేరుకుని శిథిలాలకింద చిక్కుకున్నవారిని వెలికితీసే ప్రయత్నాలు వెంటనేప్రారంభించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌జిల్లాకలెక్టర్, సీనియర్‌పోలీస్ అధికారులు వెంటనే స్పాట్‌కువెళ్లిపరిస్థితిని సమీక్షించాలని,పరిసరాల్లో ఉన్న అన్ని ఆసుపత్రులను సిద్ధంచేయాలని యుపి సిఎం ఆదేశించినట్లు ఆయన కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. ఇప్పటికిప్పుడు ముగ్గురుచనిపోయినట్లు తేలింది. అలాగే సుమారు 60 మందికిపైగా శిథిలాల్లో చిక్కుకని ఉంటారని స్థానికులు పేర్కొంటున్నారు. ఎన్‌డిఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది శిథిలాలకింద ఉన్నవారిని వెలికితీసే క్రమంలో ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలి

**తెలంగాణకు కేంద్ర విద్యాసంస్థల కేటాయింపుపై పార్లమెంటులో ఎంపిలు నిలదీయాలి**

**ఎఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 1న ప్రవేశ పెట్టబోయే కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 10 శాతం నిధులను కేటాయించాలని అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాల్సి న కేంద్ర విద్యా సంస్థలపై పార్లమెంటులో తెలంగాణ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశ పెట్టే కేంద్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 10 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యా రంగాన్ని చిన్నచూపు చూస్తోందని.. విద్యకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ విద్యా ప్రమాణాలను తగ్గిస్తూ.. ప్రైవేటు విద్యకు ప్రోత్సాహం ఇస్తోందని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఉన్నత విద్యా సంస్థలను కేటాయించాలన్నారు. తెలంగాణ విభజన హామీల్లో ఉన్న జిల్లాకో నవోదయ పాఠశాల ఏర్పాటు, ట్రిపుల్ ఐటీ, ఐఐఎం లాంటి విద్యా సంస్థలను తెలంగాణకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలకు ఉన్నత విద్యా సంస్థలను కేటాయిస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల చిన్న చూస్తోందని మండిపడ్డారు. తెలంగాణకు రావల్సి న కేంద్ర విద్యా సంస్థలపై పార్లమెంటు సమావేశాల్లో బీజేపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని 6, 7, 8 తరగతుల విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లను ఇవ్వకుండా ఆపేసిందన్నారు. అలాగే మైనారిటీ పరిశోధక విద్యార్థులకు ఇచ్చే ఫెలోషిప్‌ను కేంద్రం రద్దు చేసిందని దానిని తిరిగి పునరుద్ధరించాలని మణికంఠ రెడ్డి, లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గత కేంద్ర బడ్జెట్‌లో విద్యకు 2.6 శాతం నిధులను కేటాయించిందని.. ఈ బడ్జెట్‌లో విద్యకు బడ్జెట్‌లో 10 శాతం నిధులను కేటాయించాలని వారు డిమాండ్ చేవారు.





## పేద ప్రజల జీవితాల్లో మార్పు కోసం పోరాటం

**సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** దేశంలోని పేద ప్రజల జీవితాల్లో మార్పుకోసం ప్రతిఒక్కరూ పోరాడాలని సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ప్రజల పార్టీ అధ్యక్షుడు ఎం.మురళీధర్‌గుప్త ఆధ్య క్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా చంద్రకుమార్ మాట్లాడుతూ మతం పేరుతో కులం పేరుతో మనం విడిపోతే దేశాభివృద్ధి ఆగిపోతుందన్నారు. అది దేశ లౌలిక వాదాన్ని సమగ్రతను దెబ్బతీస్తుందన్నారు. దేశసమైక్యతకు, లౌకిక వాదం కోసం ప్రతిఒక్కరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక చైతన్యం కోసం పల్లెపల్లెకు కదలాలాలన్నారు. మాజీ ఐపిఎస్ అధికారి అకునూరి మురళి మాట్లాడుతూ సమాజంలో డెమొక్రటిక్ ,సెక్యూరిజం, సోషల్ జస్టిస్ అనే పదాలు డిస్టప్ అయితే పరిస్థితులు ఎలా ఉంటాయో విస్తృతమైన చర్చ జరగాదలన్నారు. రెచ్చగొట్టే నాయకులు, దేశ సమగ్రతకు దృష్టిలో ఉంచుకుని ప్రవర్తించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్లు సింహాద్రి, బేగం, టి.శ్యాంసుందర్ రావు, విశ్వేశ్వర్‌రావు, అన్వర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయుల భర్తీ నోటిఫికేషన్ జారీ చేయాలి

**రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న వారికి బదలీలు, పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్రంలోని గురుకులాల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి డిమాండ్. రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లో ఖాళీగా ఉన్న 12 వేల పోస్టుల భర్తీ కోసం ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి 8 నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు రోస్టర్ జాబితా పేరుతో గురుకుల బోర్డు అధికారులు నోటిఫికేషన్ జారీ చేయకుండా నిర్లక్ష్య ధోరనితో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గురుకుల ఉపాధ్యాయల నోటిఫికేషన్ కోసం వేలాది మంది నిరుద్యోగ యువత ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అదనంగా మంజూరు చేసిన 2వేల ఖాళీలపై వెంటనే స్పష్టత ఇచ్చి.. 12 వేల ఖాళీతో వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని నిరుద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. వెంటనే గురుకులాల్లో ఖాళీగా ఉన్న 12వేల పోస్టుల భర్తీ కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 28 నుంచి ప్రజాప్రస్థానం పాదయాత్ర పునఃప్రారంభం

**అనుమతి రాకున్నా పాదయాత్ర ఆపేది లేదు**

**పాలేరు నుంచే పోటీ చేస్తా :**

**వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



**హైదరాబాద్, జనవరి 24, ప్రభాత వార్త:** రాష్ట్రంలో ప్రజల పక్షాన నిలబడిన ఏకైన పార్టీ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీఅని ఆ పార్టీ అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల అన్నారు. మేం కొట్లాడేంత వరకు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉందని ప్రతి పక్షాలకు, అధికార పక్షాలకు తెలియదన్నారు. మంగళవారం లోటస్‌పాండ్‌లోని పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ షర్మిల మాట్లాడారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి ప్రజా ప్రస్థాన పాదయాత్ర ఫలితమే ఆయన సంక్షేమ పాలన, అద్భుత ఫథకాలు అన్నారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఫీజు రీయంబర్స్‌మెంట్, రుణమాఫీ, ఉచిత విద్యుత్ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఆయన పాదయాత్రకు కొనసాగింపుగానే తాము 3500 కిలోమీటర్ల ప్రజాప్రస్థానం పాదయాత్ర పూర్తిచేసుకోవడం జరిగిందన్నారు. రాజశేఖరరెడ్డి మీద ఉన్న అభిమానం, ప్రజల కష్టాలు అడుగడుగునా కనిపించాయన్నారు. ప్రతి చోట కెసిఆర్ వైఫల్యాలు ఎత్తి చూపడం జరిగిందన్నారు. తెలంగాణలో రుణామాఫీ చేయకుండా ప్రతి రైతును అప్పుల పాలు చేశాడన్నారు. వైఎస్సార్ రైతులకు ఎంతో చేసి అండగా నిలిచారని, పెట్టుబడి తగ్గించి రాబడి పెంచారన్నారు. కెసిఆర్ రైతులకు రైతుబంధు ఇస్తూ సబ్సిడీ పథకాలు అన్ని నిలిపివేశారన్నారు. మహిళలకు సున్నావడ్డీకే రుణాలు ఇస్తామని విస్మరించారని, కేజీ టూ పీజి ఉచిత విద్య ఇస్తామని మాటతప్పారన్నారు. ఆరోగ్య శ్రీ పథకానికి తూట్లు పొడిచి, ప్రజలకు ఆరోగ్య భద్రత లేకుండా చేశారని, పోడు భూములకు పట్టాలు, డబుల్ బెడ్ రూం మరిచి పోయారన్నారు. సిఎం కెసిఆర్ అవినీతిని ప్రశ్నించిన ఏకైక పార్టీ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అన్నారు. అడ్డంకులు, ఒడిదొడుకులు వచ్చినా పాదయాత్ర చేపడతామని, 3500 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. పాదయాత్రను ఆపేందుకు గూండాలతో దాడులు చేయించా రన్నారు. వాహనాలను ధ్వంసం చేశారన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకున్నా కేసులు పెట్టారని, రిమాండ్‌కు అడిగారన్నారు. ఈనెల 28వ తేదీ నుంచి పాదయాత్ర పునః ప్రారంభిస్తున్నామన్నారు. నా పాదయాత్రను ఆపి సిఎం కెసిఆర్ పెద్ద తప్పు చేశారన్నారు. ఎక్కడైతే ఆపారో అక్కడి నుంచి మొదలు పెడతారన్నారు. మా పాదయాత్ర కెసిఆర్ పాలనకు అంతిమయాత్ర అన్నారు. ఫార్మాలిటీ ప్రకారం పోలీసులకు అనుమతి దరఖాస్తు పెట్టుకు న్నామన్నారు. ప్రజల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ వైఎస్సారీటిపి అన్నారు. పాదయాత్ర ఫిబ్రవరిలో ముగించి పాలేరుపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. పాలేరు నుంచే పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.

# 11 వర్సిటీల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలి

**ఫిబ్రవరి 11లోగా సమస్యను పరిష్కరించకుంటే సమ్మె**

**విసిలకు సమ్మె నోటీసులు ఇస్తున్న అసోసియేషన్ జెఎసి**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ జేఏసీ డిమాండ్ చేసింది. 11 యూనివర్సిటీల్లో పని చేస్తున్న యూని వర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యుల రైజ్ చేయాలని.. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులందరికీ 30 శాతం వేతనాలు పెంచినప్పటికీ ఇప్పటి వరకు కూడా యూనివర్సిటీల్లో పనిచేస్తున్న తమకు వేతనాలు పెంచలేదని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ జేఏసీ చైర్మన్ డాక్టర్ ఎం రామేశ్వరరావు, కన్వీనర్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ తెలిపారు. తక్షణమే వేతనాలు పెంచాలని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్లతో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రికి సమ్మె నోటీసు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీలకు చెందిన నాయకులు డాక్టర్ మంజు, హరీష్, జితేం దర్, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు. అనంతరం జేఎన్ ఏఎఫ్ ఏయు రిజిస్ట్రార్‌కు, కాకతీయ యూనివర్సిటీవీ వీసీ, రిజిస్ట్రార్‌లక వినతిపత్ర ఇచ్చినట్టు తెలిపారు. సమస్యల పరిష్కారానికి సమ్మె నోటీసు ఇచ్చినట్టు వారు తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారంలోగా తమ సమస్యలను పరిష్కరిండ చాలని కోరారు. ఒకవేళ సమస్యలను పరిష్కరిం చకపోతే 11 యూని వర్సిటీల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులు అందరూ సమ్మెకు దిగనున్నట్టు తెలిపారు.

# పిఎం కిసాన్ సాయం రూ.8 వేలకు పెంపు!

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1వ తేదీన కొత్త బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఇందులో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి సంబంధి కూడా ఒక ప్రకటన వెలువడనుంది. ఈ కొత్త బడ్జెట్‌లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద రైతులకు అందుతున్న మొత్తాన్ని కేంద్రం పెంచే అవకాశాలు ఉన్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం పిఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద ఏడాదికి 6 వేల రూపాయల చొప్పున కేంద్రం రైతులకు ఆర్థిక సహాయం చేస్తోంది.

అయితే ఈ కొత్త బడ్జెట్‌లో ఆ మొత్తాన్ని 8 వేల రూపాయలకు పెంచవచ్చనే చర్చలు జరుగుతున్నాయి. దీనిపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వెల్లడించిన సమాచారం ప్రకారం పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద ప్రస్తుతం ఇస్తున్న 6 వేల రూపాయలను రెట్టింపు చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ ఆదాయ, వ్యయాలను అరికట్టడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను నియంత్రించడం అనేది సవాళ్లతో కూడుకుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం కొంత అయినా పెంచే యోచనలో ఉన్నట్లు తెలిపారు.

# మెస్‌చార్జీలు పెంచకుంటే ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం

- ఎంపి ఆర్.కృష్ణయ్య
- మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవనాన్ని ముట్టడించిన విద్యార్థులు

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జనవరి 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల మెస్ చార్జీలను పెంచకుంటే గద్దె దింపుతామని రాజ్యసభ సభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రోజు దగ్గర పడ్డాయన్నారు. రాష్ట్రంలో విద్య నభ్యసిస్తున్న 8 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బి.సి హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెరిగిన ధరల ప్రకారం పెంచ డంతో పాటు కాలేజ్ విద్యార్థుల స్కాల రిషిప్‌లని పెంచాలని కోరుతూ మంగళవారం మాసబ్‌ట్యాంక్‌లోని బి.సి సంక్షేమ భవనాన్ని వేలాది మంది విద్యార్థులతో ముట్టడించి ధర్నాకు దిగారు. కార్యక్రమంలో ఆర్. కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల క్రితం నిర్ణయించిన మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు నేటి వరకు కొనసాగుతున్నాయన్నారు. ఇటీవల నిత్యావసర ధరలు మూడు రెట్లు పెరగడంతో విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెను సరిపోకపోవడంతో గుడ్లు, పాలు దగ్గించారన్నారు. హాస్టల్స్‌లో మౌళిక సదుపాయాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం దుర్మార్గమన్నారు. సంబంధిత మంత్రులు, కమిషనర్లు ఒక్కరోజు కూడా హాస్టల్స్‌ను సందర్శించి విద్యార్థుల అవస్థలు తెలుసుకోక పోవడం బాధాకరమన్నారు. బయట హోటల్స్‌లో ఒక పూట బోజనం రూ.60లు ఉందని, హాస్టల్స్‌లో మాత్రం రూ.10లు ఎలా సరిపోతాయన్నారు. రాష్ట్రంలో ఉద్యోగుల జీతాలు మాత్రం రెండుసార్లు పెంచారు, మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు మూడురెట్లు పెంచారు, వృద్దాప్య ఫెన్షన్లు ఐదు రెట్లు పెంచారు కాని విద్యార్థుల మెస్ చార్జీలు మాత్రం ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 295 బి.సి కాలేజీ హాస్టల్స్‌కు, 321 బి.సి గురుకుల పాఠశాలల్లో ఒక్కదానికి కూడా సొంత భవనం లేదన్నారు. వెంటనే సొంత భవనాలను నిర్మాంచాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బి.సి సంఘం నాయకులు గుజ్జ క్రిష్ణ, అంజి, నీల వెంకటేష్, గుజ్జ సత్యం, పగిడల సుధాకర్, సి. రాజేందర్, అనంతయ్య, టి. రాజకుమార్, నిఃల్, భాస్కర్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవనం ముందు ధర్నా దిగిన విద్యార్థులు, ఎంపి. ఆర్. కృష్ణయ్య తదితరులు

**బస్వాపూర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకపోతే**

# ప్రగతిభవన్ ముట్టడిస్తాం

- బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** నృసింహసాగర(బస్వాపూర్) రిజర్వాయర్ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, లేని పక్షంలో బాధితుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని బిజెపి సీనియర్ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు.నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో, పునరావాసా ప్యాకేజీ మంజూరు చేయడంలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయడంలో విపరీతమైన జాప్యం జరుగుతుండడంతో నిర్వాసితులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో పంటలు కూడా పండించుకోలేకపోతున్నారన్నారు. రిజర్వాయర్ నిర్మాణం చివరి దశకు చేరుకున్నప్పటికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల కింద ఇచ్చిన మేరకు కొత్త ఇళ్లు మంజూరు చేయలేదన్నారు. రిజర్వాయర్‌లో నీరు నిండితే ఇళ్లను కోల్పోతారన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఎన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన 1174 ఎకరాలు భూమిని 2019లో 11 టిఎంసి నీటి నిల్వ సామర్థ్యంతో నృసింహసాగర్ రిజర్వాయర్ కోసం ప్రభుత్వం సేకరించాలని నిర్ణయించిందన్నారు. రైతుల నుంచి పరస్పర ఒప్పందంతో దాదాపు 400 ఎకరాలు సేకరించిందన్ని వీరికి రూ.107 కోట్లు అందించారన్నారు. ఇంకా చాలా మందికి పరిహారం చెల్లించాలన్నారు. పరిహారం రాకపోవడంతో పిల్లలకు ఉన్నత చదువులు, పనిదొరకడం లేదని, చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోవైపు సిఎం కెసిఆర్ కిసాన్ సర్కార్ గురించి పగటి కలలు కంటున్నారని అన్నారు. సొంత రాష్ట్రంలో రైతుల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. కేంద్రంలో అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ గురించి మరిచిపోవాలన్నారు. ప్రభుత్వం ముందుకు వచ్చి తిమ్మాపూర్ గ్రామస్థుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామన్నారు.

# మద్యం తాగే విషయంలో తగాదా

**సహచరుడిని హత్య చేసిన ఇద్దరికి పదేళ్ల జైలుశిక్ష**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ పరిధిలో ఏడేళ్ల క్రితం మద్యం మత్తులో మద్యం తాగే విషయంలో తలెత్తిన తగాదా కారణంగా తమ సహచరుడిని బీరు బాటిల్‌తో తలపై మోది హత్య చేసిన ఇద్దరు వ్యక్తులకు నాంపల్లి మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు తలా ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పింది. దీనికి సంబంధించిన వివరాలను జూబ్లీఎహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు.

2016 జూలై 27వ తేదీ రాత్రి పది గంటల సమయంలో యూసుఫ్‌గూడలోని రహమత్‌నగర్‌లో అదే ప్రాంతానికి చెందిన సంధ్యా రాజు అలియాస్ చెక్కు (28) అనే ఆటో డ్రైవర్, ఆవుల చంద్రశేఖర్ అలియాస్ చందు (29), శ్రీరాంనగర్‌కు చెందిన బిజ్జు రమేష్ అలియాస్ బిజ్జు (33) అనే కార్ డ్రైవర్‌లు ఒకచోట చేరి మద్యం తాగుతున్నారు. అయితే ఇదే సమయంలో మద్యం పంపకం, తాగే విషయంలో వీరి మధ్య చిన్నపాటి తగాదా జరిగింది. దీంతో చందు, బిజ్జులు ఆవేశంతో బీరు బాటిల్‌తో సంధ్యారాజు తలపై బలంగా కొట్టడంతో అతను అక్కడికక్కడే కుప్పకూలాడు. అనంతరం ఇద్దరు నిందితులు పారిపోగా సంధ్యారాజు మరణించాడు. ఈ ఘటనపై హతుడి తల్లి సుగుణ పో లీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టిన జూబ్లీహిల్స్ పోలీసులు ఈ హత్యకు చందు, బిజ్జులు కారణమని తేల్చారు. ఈ కేసులో నిందితు లిద్దరిని మరుసటి రోజునే అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసును అప్పట్లో జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా వున్న వెంకట్ రెడ్డి విచారించారు. ఆ తరువాత ఈ కేసు విచారణను ప్రస్తుత ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి కోర్టులో స్వల్ప వ్యవధిలోనే పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు.

ఇదే సమయంలో ఈ కేసులో 11 మంది సాక్షులను విచారించారు. దీంతో పాటు కోర్టులో 27 మందిని న్యాయమూర్తి విచారించారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ ఏడేళ్ల పాటు సాగి మంగళవారం నాడు ముగిసింది. ఈ కేసుకు సంబంధించి నాంపల్లి మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు జడ్జి పాపి రెడ్డి తీర్పు ఇస్తూ ఇద్దరు నిందితులు హ త్య చేసినట్లు రుజువైనందున ఇద్దరికి పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు తలా ఐదు వేల రూపాయల జరిమానా విధించారు. కోర్టు తీర్పు తరువాత ఇద్దరు నిందితుల ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా శైలజ వ్యవహరించారు. జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ నుంచి కోర్టు డ్యూటీ అధికారులుగా కానిస్టేబుళ్లు కార్తిక్, వంశీదీప్ వ్యవహరించారు. హత్య కేసులో నిందితులకు పదేళ్ల జైలు శిక్ష పడేలా చేసిన జూబ్లీహిల్స్ పోలీసులను పశ్చిమ మండల డిసిపి జోయల్ డేవిస్ అభినందించారు.



పదేళ్ల జైలుశిక్ష పడిన ఇద్దరు ముద్దాయిలు

## గణతంత్ర దినోత్సవాన్ని రాజ్‌భవన్‌లోనే జరుపుకోవాలని నిర్ణయించడం శోచనీయం

**పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** మనం జరుపుకునే స్వతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవాలు జాతీయ పండగలని, ప్రతి ఒక్కరు ఈ పండగలను ప్రతిష్టాత్మకంగా హుందాగా, సంబరంగా జరుపుకోవాలని పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ పండగలను ఢిల్లీలో ఎర్రకోట వద్ద, హైదరాబాద్‌లో పరేడ్‌గ్రౌండ్ వద్ద జరుపుకునే ఆనవాయితీ ఉందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల శకటాల ప్రదర్శన అందరిని ఆకట్టుకునేవిధంగా గతంలో జరిగేదని, కానీ కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ జాతీయ పండగల ప్రాధాన్యతలను తగ్గిస్తూ వస్తున్నాన్నారు. ఈ పండగల వేదికను పెరేడ్‌గ్రౌండ్ నుంచి గొల్కొండ, ఆ తరువాత పబ్లిక్ గార్డెన్‌కు మార్చారని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌ల విభేదాలు గవర్నర్, ముఖ్యమంత్రి మధ్య విభేదాలుగా మారాయన్నారు. ఎక్కడివారు అక్కడే బిగుసుకుపోయి ఒకరి ముఖం మరొకరు చూసుకోలేని పరిస్థితి ఉండటం దురదృష్టకరం అన్నారు. ఇది జాతీయ పండగల వన్నెకే మచ్చ తెస్తుందన్నారు. ఈ పండగలు మసకబారిపోతుందన్నారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు హుందాగా వ్యవహరించి ప్రజలకు మార్గదర్శకులు కావాలని, రాజ్యాంగ వ్యవస్థలపై ప్రజల నమ్మకం సన్నగిలితే అది ఆరాచకానికి దారి తీస్తుందన్నారు.

## కానిస్టేబుళ్ల సమస్యలను పరిష్కరించండి

**గాంధీభవన్ ముందు పోలీసు అభ్యర్థుల ఆందోళన**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో వ్యవహరిస్తున్న తీరు బాగాలేదని ఎన్ఎస్‌యుఐ నేతలు మండిపడ్డారు. గాంధీభవన్ ముందు ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో వందలాది మంది అభ్యర్థులు తరలి వచ్చారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుబాగాలేదని మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరకంగా నినాదాలు చేశారు. 1600/800 మీటర్ల క్వాలిఫై అయిన అభ్యర్థులను మెయిన్స్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేదని విధంగా లాంగ్ జంప్ నాలుగు మీటర్లు పెట్టారని డిమాండ్ చేశారు. పాతపద్దతిలో కొనసాగించాలన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## అప్రెంటిస్‌లకు సరైన నైపుణ్యశిక్షణ ఇవ్వాలి

**పరిశ్రమలకు ఉపయోగపడే కోర్సులు ఐటిఐల్లో ఉండేలా చూడాలి**

**ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** అప్రెటిషిస్‌లకు సరైన నైపుణ్య శిక్షణ ఇస్తే వారే పరిశ్రమలను స్థాపించే అవకాశం ఉంటుందని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాణికుముదిని అన్నారు. నేషనల్ అప్రెంటిస్‌ఫిప్ అవేర్‌నెస్ వర్క్‌షాప్ సోమ, మంగళవారాల్లో విద్యానగర్‌లోని ఎన్ఎస్‌టీఐలో జరిగింది. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్‌డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్(ఎంఎస్‌డీఈ) నైపుణ్య శిక్షణను నిర్వహించారు. అప్రెంటిషిప్ సంస్క రణలపై అవగాహన కల్పించడానికి దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 250 వర్క్‌షాప్‌లను నిర్వహించింది.

హైదరాబాద్‌లో జరిగిన వర్క్‌షాపులో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, తెలంగాణ ఆర్‌డీఎస్‌డీఈ రీజినల్ డైరక్టర్ కె శ్రీనివాసరావు, ఐఎంసీ ఛైర్మన్ మరియు జీఆర్ సూర్యరాజ్ వివిధ సంస్థల ప్రతినిధులు, అధికారులు ఎస్ రాజా, లక్ష్మారెడ్డి, మార్వెల్‌దాస్, ఏఎ మహిషి, ఎం రాజేశ్వరీ, పునీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాణి కుముదిని మాట్లాడుతూ ప్రతి అప్రెంటిస్‌కు సరైన నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ఆమె నొక్కి చెప్పారు. తద్వారా వారు పరిశ్రమలను స్థాపించే అవకాశం ఉంటుందన్నారు. అప్రెంటిస్‌లు, అదే పరిశ్రమలో లేదా మరేదైనా ఇతర సంస్థలల్లో ఎంపిక కావడానికి విశ్వాసం పొందుతారని చెప్పారు. పరిశ్రమల యజమానులు శిక్షణ పొందిన మానవ శక్తికి కోరుకుంటారని అన్నారు.

అప్రెంటిస్ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వ సంస్థలు ఈ రకమైన వర్క్‌షాపులు అన్ని వాటాదారులకు రియు ప్రభుత్వానికి మధ్యా వారధిగా పనిచేస్తాయని మరియు ఉమ్మడి ప్లాట్‌ఫారమ్‌గా పనిచేస్తాయని అన్నారు. ప్రస్తుతం చాలా ఖాళీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఐటీఐ సంస్థల్లో సాంకేతికతలో డైనమిక్ మార్పు రావల్సి న అవసరం ఉందన్నారు. ఐటీఐలు పరిశ్రమల అవసరాలను తీర్చాల్సి న అవసరం ఉందని రాణి కుముదిని అన్నారు. అవగాహన వర్క్‌షాప్‌లను నిర్వహించిన నిర్వహకులను ఆమె అభినందించారు.

**ఢిల్లీ లిక్కర్ స్కాం..**

## దూకుడు పెంచిన ఇడి

**ముగ్గురు నిందితుల ఆస్తుల జప్తు**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) దూకుడు పెం చింది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అరెస్టు చేసి వారి నేరాలకు రుజువులను కోర్టులో సమర్పించిన ఈడీ తాజాగా మంగళవారం నాడు ముగ్గురు నిందితుల ఆస్తుల ను జప్తు చేసింది. ఇందులో ఈ కేసులో కీలక నిందితుడులుగా వున్న సమీర్ మహేంద్రు, విజయ్ నాయర్, అమిత్ అరోరా ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఇందులో స మీర్ మహేంద్రు ఇంటిని, దినేష్ అరోరాకు చెందిన రెస్టారెంట్‌ను, అయిత్ అరోరా ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఈ ఆస్తులు ఢిల్లీలోని జోర్‌బాగ్‌తో పాటు మంగోలియా లో వున్నాయని ఈడీ అధికారులు వెల్లడించారు. కాగా ఈడీ జప్తు చేసిన ముగ్గురి ఆస్తుల విలువ 200 కోట్ల రూపాయల వరకు వుండవచ్చని అంచనా. ఈ కేసుకు సం బంధించి ఈడీతో పాటు సిబిఐ వేరు వేరుగా విచారిస్తుండడం తెలిసిందే. రెండు విభాగాలు నిందితులను వేరు వేరుగా అరెస్టు చేయడం, కోర్టులో ఛార్జిషీట్లు దాఖలు చే యడం విదితమే. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఈ కేసుకు సంబంధించిన విచారణ జరుగుతోంది. సిబిఐ. ఈడీ అరెస్టు చేసిన నిందితులంతా తీహార్ జైల్లో రిమాండులో ఉన్నారు.

# విద్యుత్ ఎసిడి చార్జీలు కేవలం 15 శాతం మందికే

**200 నుండి 300 యూనిట్ల వారికే భారం**

**విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకే అమలు**

**నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ సిఎండి గోపాలరావు**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** కరెంటు వినియోగానికి సంబంధించిన ఏసీడీ చార్జీల భారం కేవలం 15 శాతం మందిపైనే ఉంటుందని తెలంగాణ రాష్ట్ర నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిఎస్ ఎన్పీడీసీఎల్) సిఎండి అన్నమనేని గోపాలరావు స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగానే బిల్లులు వస్తున్నాయని తెలిపారు. విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు ఎక్కువ వచ్చాయన్న వార్తలపై ఆయన స్పందిస్తూ తక్కువ కరెంటు వాడే విషయంలో తక్కువ యూనిట్లు వచ్చిన వారికి ఎలాంటి సమస్య ఉండబోదన్నారు. 100 యూనిట్లు వినియోగించేవారే 61 శాతం ఉన్నారని, వీరు నామమాత్రంగనే చెల్లించాలని వెల్లడించారు. తమ సంస్థ సొంతంగా నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకే దీన్ని అమలు చేస్తున్నామన్నారు. గత సంవత్సరం వినియోగించిన రెండు నెలల సగటు కరెంటు వాడకం నిమిత్తం నమోదైన యూనిట్లకు సంబంధించి డిపాజిట్ వసూలు చేయడం జరుగుతోందని తేల్చిచెప్పారు. ఈ డిపాజిట్‌పై నిబంధనల ప్రకారం ప్రతీ సంవత్సరం వడ్డీ లెక్కించి బిల్లుల్లో సర్దుబాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రెగ్యులేషన్ ఆఫ్ 2004 చట్టం ప్రకారం వినియోగదారులు ఉపయోగించిన బిల్లుకు సగటున 2 నెలల డిపాజిట్ ఉంటుందని వివరించారు. వినియోగదారులకు 100 యూనిట్లు, 100 నుండి 200 మధ్య యూనిట్లు వచ్చే వారికి పెద్దగా సమస్య ఏమీ లేదని వెల్లడించారు. అసలు సమస్య ఎక్కడంటే 200 నుండి 300 యూనిట్లు మధ్య వచ్చే వినియోగదారులకేనని చెప్పారు. ఇప్పటికే కొంత మంది వినియోగదారులు కరెంటు వాడకానికి సంబంధించి ఎవరైతే 300 యూనిట్ల కంటే ఎక్కువ వచ్చే వాళ్లు నిబంధనలకు అనుగుణంగా చెల్లింపులు చేస్తున్నట్లు తెలియచేశారు. 200 నుండి 250 యూనిట్ల మధ్య వచ్చిన విద్యుత్ వినియోగదారులు కేవలం 10 శాతం మంది మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. అలాగే 250 నుండి 300 యూనిట్ల మధ్య వినియోగించే వినియోగదారులు 4 శాతం మంది ఉన్నట్లు వివరించారు. మొత్తంగా ఈ భారం 15 శాతం వినియోగదారుపైనే పడుతుందని తెలియచేశారు. అదనపు వినియోగ డిపాజిట్ బిల్లుల చెల్లింపులో ఎవరినీ ఇబ్బందుల పాల్చేసే ఉద్దేశ్యం తమ సంస్థకు లేదన్నారు. ఈ ఏసీడీ చార్జీలపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మరింత మెరుగైన రీతిలో సేవలందించేందుకు వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## వేసవిలో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోండి

**మిషన్ భగీరథ కార్యదర్శి స్మితాసభర్వాల్**

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా రానున్న వేసవి కాలానికి తాగునీటి సరఫరాలో ఎలాం టి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి కార్యదర్శి, మిషన్ భగీరత కార్యదర్శి స్మితా సభర్వాల్ అధికారు లను ఆదేశించారు. రాష్ట్రం లోని అన్ని ఆవాసాలు, విద్యా సంస్థలకు నిరాటకంగా తాగునీటి సరఫరా కొనసాగాలని, అందుకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. తాగునీటి సరఫరాపై ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ కేంద్ర కార్యాలయంలో స్మితాసభర్వాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న బల్క్, ఇంట్రా సరఫరా తీరుపై స్మితా సభర్వాల్ సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంతరాయాలు లేని తాగునీటి సరఫరా కోసం ముందస్తు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.



రిజర్వాయర్ల నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించడం, ఇంటెక్‌వెల్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లలో ఉన్న పంపులు, మోటర్ల పనితీరును సరిచూసుకోవడంతో పాటు సాంకేతిక లోపాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు మెయిన్, సెకండరీ పైప్‌లైన్‌లలో ఎక్కడైనా లీకేజీలు ఏర్పడితే వెంటనే రిపేర్ చేసి మొబైల్ టీంలు నిరంతరం అప్రమత్తంగా ఉంచాలన్నారు. ఇక మారుమూల, అటవీ ప్రాంతాల్లోని గిరిజన ఆవాసాలకు, రెసిడెన్షియల్ స్కూళ్లపై ప్రత్యేక దృష్టి సూచించారు.

ఈ ప్రాంతాల్లో జరుగుతున్న మిషన్ భగీరథ తాగునీటి సరఫరా తీరుపై గిరిజన, సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చాంగ్తూతో కలిసి స్మితా సభర్వాల్ సమీక్షించారు. ఆయా ప్రాంతాల్లో తాగునీటి కొరత రాకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డి, ప్రభుత్వ సలహదారు జ్ఞానేశ్వర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎసిడి బాదుడుపై విద్యుత్ అధికారులను నిలదీసిన గ్రామస్తులు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** విద్యుత్ బిల్లుల్లో ఏసీడీ చార్జిల బాదుడు పట్ల సర్వత్రా నిరసన వ్యక్తం అవుతోంది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నిరసనలు, ఆందోళనలు, నిర్భంధాల వంటి వివిధ రూపాల్లో వ్యతిరేకత అంతకంతకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం కామారెడ్డి జిల్లాలో చిన్నమల్లారెడ్డి గ్రామస్థులు విద్యుత్ అధికారులను నిలదీశారు. ఏసీడీ చార్జిల పేరిట ట్రాన్స్‌కో అధికారులు బిల్లులు ముక్కుపిండి వసూలు చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ చిన్నమల్లారెడ్డి గ్రామస్థులు విద్యుత్ అధికారులను నిలదీశారు. రెగ్యులర్‌గా బిల్లులు చెల్లించినప్పటికీ ఏసీడీ చార్జీల పేరిట వేలాది రూపాయలను దోపిడీ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి అవసరాల కోసం కరెంటు వాడుకుంటే కేవలం వందల్లో బిల్లు వస్తున్నప్పటికీ ఏసీడీ చార్జీల పేరిట వేలాది రూపాయలను బలవంతంగా వసూలు చేస్తున్నారని అధికారుల తీరుపై మండిపడ్డారు. ఏసీడీ చార్జీల పేరిట వేసిన అదనపు భారాన్ని వసూలు చేయకుంటేనే తాము కరెంటు బిల్లులు చెల్లిస్తామని, లేదంటే బిల్లులు చెల్లించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఏసీడీ చార్జీల విషయమై ఉన్నతాధికారులు పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే బిల్లుల వసూళ్లకు వచ్చే అధికారులను గ్రామాల్లోకి రానీయబోమని హెచ్చరించారు.

## రాజకీయాల్లో కొత్త ఒరవడి పరిటాల రవీంద్ర

**● ఎన్టీఆర్ ట్రస్ట్ భవనలో రవీంద్ర వర్ధంతి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** రాయలసీమ రాజకీయాలకే కొత్త ఒరవడిని తీసుకొచ్చిన ప్రజా నాయకుడు పరిటాల రవీంద్ర అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త కంభంపాటి రామ్మోహన్‌రావు అన్నారు. మంగళవారంనాడు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమాన్ని టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల రవీంద్ర చిత్ర పటానికి టిడిపి నేతలు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కంభంపాటి మాట్లాడుతూ పరిటాల రాజకీయ రంగ ప్రవేశమే ఓ విచిత్రంగా జరిగిందని, ఎన్టీఆర్ హిందూపూర్‌లో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా అభిమానులు కేరింతలు కొడుతూ ముందు పరిటాల రవీంద్ర చేత మాట్లాడించాలని అంటే ఎన్టీఆర్ తన ప్రసంగాన్ని ఆపి పరిటాల రవీంద్ర చేత మాట్లాడించారని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలిచిన వ్యక్తి, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన శక్తి పరిటాల అని కొనియాడారు. కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేసేవారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ పరిటాల రవీంద్ర జరిపించినన్ని సామూహిక వివాహాలను ఇంకెవ్వరూ చేయలేదని అన్నారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి తిరునగిరి జ్యోత్స్న మాట్లాడుతూ అస్తమించని రవిగా కీర్తింపబడిన పరిటాల లేని లోటు తీర్చలేనిదని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అనుక్షణం అండగా నిలవాలనే ఉద్దేశంతో ఆయన పనిచేసేవారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ అరీఫ్ మాట్లాడుతూ పరిటాల ఒక రోల్ మాడల్‌గా ఉండేవారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శులు అజ్మీరా రాజునాయక్, జివీజీ నాయుడు, పార్టీ అధికార ప్రతినిధులు నెల్లూరు దుర్గాప్రసాద్, బాల సుబ్రహ్మణ్యం, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి తులసీ, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జయరామ్, ఐటిడిపి రాష్ట్ర అధ్యక్షులు హరికృష్ణ, గీత కార్మిక సంఘం నేతలు స్వామిగౌడ్, గజేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిలతో మాజీ ఎంపి పొంగులేటి భేటీ

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భేటి అయ్యారు. కొంత కాలంగా బిఆర్ఎస్ అధిష్టానంపై అసంతృప్తితో ఉన్న ఆయన షర్మిలతో భేటి కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏ గూటి పక్షి, ఆ గూటికి వస్తాయంటూ ఇటీవల ఆత్మీయ సమ్మేళనంలో వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలతో ఆయన మళ్లీ సొంతగూటికి చేరతారన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో నడుస్తుంది. ఈక్రమంలో షర్మిలతో బేటి కావడం, తిరిగి వైఎస్సాఆర్ పార్టీలో చేరతారన్న టాక్ రాజకీయ వర్గాల్లో నడుస్తుంది. రాబోయే కురుక్షేత్రంలో ఖచ్చితంగా యుద్దంతో పాల్గొనబోతున్నానని స్పష్టంచేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ఏ పదవిలో లేకపోయినా, ప్రజలతో మమేకమవుతూ వచ్చానన్నారు. జిల్లా ప్రజలుకోరుకుంటున్నట్లు ముందుకు వెళ్తున్నానన్నారు. రాజకీయ నాయకుడు ప్రజల దీవెనలు, అభిమానులు పొందిన నాడే రాజకీయాల్లో రాణిస్తాడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలుకోరు కున్నట్లు ముందుకు వెళ్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో, కురుక్షేత్రంలో ఖచ్చితంగా యుద్ధంలో పాల్గొంటానని ప్రకటించారు.

## హైదరాబాద్ సిబిఐ కోర్టుకు చేరిన వైఎస్ వివేకా హత్య కేసు ఫైళ్లు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు, మాజీ ఎంపి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించిన అన్ని ఫైళ్లు, ఇతర డాక్యుమెంట్లు కడప జిల్లా సెషన్స్ కోర్టు నుంచి హైదరాబాద్ సిబిఐ కోర్టుకు మంగళవారం నాడు చేరాయి. 2019 మార్చి నెలలో వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్యకు గురవడం తెలిసిందే. మొదట ఈ కేసును ఎపి పోలీసులు విచారించగా ఆ తరువాత సిబిఐ దీని విచారణను చేబట్టింది. అయితే వివేకానంద రెడ్డి తనయ సునీతా రెడ్డి తన తండ్రి హత్య కేసు విచారణను ఎపిలో సవ్యంగా సాగడం లేదని, అక్కడ తనకు న్యాయం జరగదని, ఈ కేసును మరే రాష్ట్రానికైనా బదిలీ చేయాలని సుప్రీం కోర్టును కోరడం తెలిసిందే. సునీతా రెడ్డి వినతి మేరకు వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణను ఎపి సిబిఐ నుంచి హైదరాబాద్ సిబిఐకి ఇటీవల బదలాయించడం విదితమే. ఈ నేపథ్యంలో కడప జిల్లా సెషన్స్ కోర్టులో వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించిన ఫైళ్లు, ఇతర డాక్యుమెంట్లు, ఛార్జిషీట్ల తాలూకు పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు బందోబస్తు మధ్య సిబిఐ అధికారులు హైదరాబాద్ సిబిఐ కోర్టుకు చేర్చారు. మూడు బాక్సుల్లో వీటిని హైదరాబాద్ సిబిఐ కోర్టుకు తరలించారు. ఈ కేసులో ఎపి సిబిఐ అధికారులు కడప కోర్టులో ఐదుగురు నిందితులపై రెండు ఛార్జిషీట్లను దాఖలు చేశారు. ఇవన్నీ ఇప్పుడు హైదరాబాద్ సిబిఐ కోర్టుకు రావడంతో ఈ కేసు విచారణ త్వరలో హైదరాబాద్ నుంచి సాగనుంది.

## పేజీకో కరెన్సీ నోటు.. పుస్తకంలో రూ.74 లక్షలు

**ముంబై, జనవరి 24:** ఎంత క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నా, అక్రమ రవాణా కోసం స్మగ్లర్లు కొత్త దారులు వెతుకుతూ, అధికారులకు చిక్కుతూనే ఉన్నారు. తాజాగా దేశానికి అక్రమంగా విదేశీ కరెన్సీ, బంగారం తీసుకొస్తున్న ఇద్దరు విదేశీయులను ముంబై ఎయిర్ పోర్టులో కస్టమ్స్ అధికా రులు పట్టుకున్నారు. రెండు వేర్వేరు ఘటనల్లో వీరిని అరెస్టు చేశారు. జనవరి 22 అర్ధరాత్రి తర్వాత ముంబై ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఓ విమానంలోని ప్రయాణికులను అధికారులు తనిఖీ చేశారు. ఆ సమయంలో ఓ విదేశీ ప్రయాణికుడు అనుమా నాస్ప దంగా కనిపించడంతో అతడి లగేజీని పరిశీలించారు. ఈ తనిఖీల్లో రెండు పుస్తకాల్లో దాచిన డాలర్ల కట్టలు బయటపడ్డాయి. అధికారుల కళ్లుగప్పేందుకు పుస్తకాల పేజీల మధ్యనోట్లను అతికించాడు.


తెలంగాణ ప్రభుత్వం
"ఇ"-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

క్ర.సం. I (ఎ) ఇ-నిట్ నం.26/SE(R&B)/ KNR/ 2022-23, తేదీ: 18.01.2023. పని వివరణ: జగిత్యాల జిల్లా జగిత్యాల పట్టణం వద్ద ధరూర్ క్యాంప్‌లో IMA హాల్ నుండి రామాలయం రోడ్ 0/0 కి.మీ. నుండి 0/860 అభివృద్ధి. అంచనా మొత్తం లక్షలలో: రూ.45.00 లక్షలు. (II) బిడ్ దాఖలు ప్రారంభ తేదీ/సమయం: 27.01.2023 సా. 4.00గం.లు. III) బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: 03.02.2023 సా. 3.30 గం.లు. IV) కమర్షియల్ స్టేజ్: 03.02.2023 సా.4.00 గం.లు. V) సంబంధిత SE పేరు, చిరునామా: సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్, కరీంనగర్. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. (VI) ఇ-మెయిల్ ID: ersupenger kmnr@gmail.com.

సం/-.సూపరింటెండింగ్ ఇంజనీర్, (R&B)సర్కిల్,కరీంనగర్.
DIPR.No.3260-DP/CL/Advt/1/2022-23 తేదీ: 24.01.2023



తెలంగాణ ప్రభుత్వం
"ఇ"ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.06/DB/ATO/EE/R&B/MLG/2022-23, తేదీ: 21.01.2023
పనిపేరు: ములుగు జిల్లాలో శ్రీనగర్ నుండి కొడిశాలకుంట రోడ్డు యందు గుర్తూరుతండా, చంద్రుతండా, శ్రీనగర్ గ్రామ రోడ్డు పనులు. మొత్తం పనుల సంఖ్య: 04 పనులు. మొత్తం అంచనా విలువ: (రూ.లక్షలలో): 2.00 కోట్లు. టెండర్లు https://tender.telangana.gov.in పై 25.01.2023న సా.4.00గం.ల నుండి ఆహ్వానింపబడతాయి. టెండర్ల దాఖలుకు చివరి తేదీ: 31.01.2023న సా.3.30గం.లు.

సం/-.జిల్లా (R&B) అధికారి, (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు), JS-భూపాల్‌పల్లి, ములుగు.
DIPR.No.3262-DP/CL/Advt/1/2022-23 తేదీ:24.01.2023


## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును..

≫ కార్యాలయం, రూ.7కోట్లతో మరికల్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ భవనం, రూ.2.90కోట్లతో నిర్మించిన నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ భవనం మరో రూ.2.90కోట్లతో నిర్మించిన ధన్వాడ పోలీస్ స్టేషన్ తో పాటు 9 శిలాఫలకాలకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. నారాయణపేట మున్సిపాలిటీలో రూ.8.65కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన వెజ్-నాన్ వెజ్ సమీకృత మార్కెట్ కు, రూ.47లక్షలతో నిర్మించిన సఖీ కేంద్ర భవనం, రూ.4కోట్ల వ్యయంతో నిర్మించిన ట్యాంక్ బండ్ గా తీర్చిద్దిన కొండారెడ్డిపల్లి చెరువుకు, మరో రూ.80లక్షల వ్యయంతో నిర్మించిన సీనియర్ సిటీజెన్ పార్కును మంత్రి ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ చైర్మెన్ వజనమ్మ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మె ల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి. డా. లక్ష్మారెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, డా.అబ్రహం, గద్వాల జడ్పీ చైర్మెన్ సరిత, నారాయణపేట మున్సి పల్ చైర్మెన్ గందె అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5న నాందేడ్‌లో బిఆర్ఎస్ బహిరంగ సభ

≫ సంతరించుకుంది. నాందేడ్ సభకు అవసరమైన ఏర్పాట్లపై మహారాష్ట్రకు చెందిన కొందరు నేతలతో ప్రగతి భవన్‌లో మూడు రోజుల పాటు కెసిఆర్ కసరత్తు చేసినట్లు సమాచారం. సభ విజయవంతానికి అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. నాందేడ్‌లో బిఆర్ఎస్ బహిరంగ సభను ఈనెల 29వ తేదీనే నిర్వహించాలని తొలుత భావించారు. కానీ అక్కడ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఫిబ్రవరి 5ను ముహూర్తంగా ఎంచుకున్నట్లు తెలిసింది. మహారాష్ట్ర శాసనమండలిలో రెండు గ్రాడ్యుయేట్ కోటా, మూడు టీచర్ల కోటాలో ఎమ్మెల్సీ స్థానాలకు ఈనెల 30న పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 2న ఓట్ల లెక్కింపు ఉంది. దీంతో ఫిబ్రవరి 5న బిఆర్ఎస్ సభ చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 3న బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయి. అయితే సమావేశాలకు 4,5 తేదీల్లో విరామ ఇవ్వనుండటంతో 5న నాందేడ్ సభకు అనుకూలంగా ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నాందేడ్ సభ వేదికగా మహారాష్ట్రకు చెందిన ముఖ్యనేతలు బిఆర్ఎస్‌లో చేరనున్నారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఖమ్మం సభకు సిఎం కెసిఆర్‌తో పాటు ముగ్గురు సిఎంలు, ఓ మాజీ సిఎం హాజరైన తరహాలోనే నాందేడ్ సభకు కూడా వివిధ పార్టీల ముఖ్యనేతలు హాజరయ్యే అవకాశం ఉందని అంటున్నారు. సభ కోసం ఈనెల 5న నాందేడ్‌కు వెళ్తున్న సిఎం కెసిఆర్ అక్కడి గురుద్వారాను సందర్శించనున్నారు. నాందేడ్ సభకు తెలంగాణ సరిహద్దు జిల్లాలు, నియోజకవర్గాల నుంచి కూడా కొంత మేర జన సమీకరణ చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. మహారాష్ట్ర నేతలతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పర్యవేక్షించే బాధ్యతను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మాజీ మంత్రి జోగు రామన్న, పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్‌తో పాటు మరికొందరు నేతల బృందానికి అప్పగించినట్లు సమాచారం.

## కెసిఆర్ సర్కార్‌కు కౌంట్ డౌన్

≫ ఆత్మహత్య చేసుకున్నా సీఎం స్పందించడం లేదని మండి పడ్డారు. రాష్ట్రంలో 35వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ద్వారా 50కోట్ల మందికి రూ5లక్షల వరకు ఉచిత వైద్యం కల్పిస్తుంటే రాష్ట్రంలో దీన్ని అమలు చేయడం లేదన్నారు. హాస్పటల్స్‌లో డాక్టర్లు, నర్సులు లేరన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.91 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని యువకులు రోడ్డున పడ్డారన్నారు. దళిత, గిరిజన బంధు పేరుతో గిరిజన, దళితులకు మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారం చేస్తున్న వారిని కేసీఆర్ ప్రభుత్వం రక్షిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీలో ఒక యువరాజు ఉంటే కేసీఆర్ కుటుంబంలో యువరాజుతోపాటు, యువరాణి ఉన్నారని పేర్కొన్నారు. కుటుంబ పాలన ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. తెలంగాణ ఉద్యమం అప్పుడు నీ కొడుకు, కూతురు, అల్లుడు, బంధువులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. తెలంగాణను లూటి చేస్తూ ఎలా దోచుకోవాలో, దాచుకోవాలో చూస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ వీఆర్ఎస్ తీసుకునే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ ప్రజలంతా ప్రధాని మోడీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడాలని కోరుకుంటున్నారని తెలిపారు.

రామరాజ్యం తెస్తాం

హామీలు ఏవీ ? : బండి సంజయ్

రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబం మీద ప్రజలకు తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రజా సంగ్రామ యాత్రకు మహబూబ్‌నగర్‌లో విశేష స్పందన వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు నిరాశతో బాధలో ఉన్నారని, రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏ విధమైన తీర్మానాలు చేయబోతుందని ఎదురు చూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని తెలంగాణ ప్రజలు ఆలోచిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్‌పార్టీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాక్షస పాలన నుండి రామరాజ్యం వైపు ప్రజలు చూస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని వర్గాలను అణిచివేస్తున్నారని, మీడియాను అణిచివేసి ధర్నా చౌక్‌ను ఎత్తివేసి రజాకార్ల పాలన కొనసాగిస్తున్నారన్నారు. సచివాలాన్ని సీఎం సౌలభ్యం కోసం నిర్మించుకున్నాడని, తన పుట్టినరోజునాడు సచివాలయాన్ని ఎలా ప్రారంభిస్తావని ప్రశ్నించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజు సచివాలయాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దళితులకు రుణమాఫీ ఇవ్వలేదని, 22 నోటిఫికేషన్స్ ఇచ్చి కేవలం 20 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చి యువతను మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ దివాలా తీసిందని, జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం ఈ రాష్ట్రంలో మద్యం ద్వారా సంవత్సర కాలంలో 40 వేల కోట్ల ఆదాయం వస్తుందన్నారు. ఒక్కో కుటుంబంపై మద్యం ద్వారా వచ్చేఆదాయం సంవత్సరానికి 50 వేల రూపాయలన్నారు. కానీ ప్రభుత్వం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. 6 లక్షల అప్పు మిగిల్చిందన్నారు. ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల అప్పు చేసిందన్నారు. అప్పుల మీద అప్పులు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఏ ఒక్కరు అప్పించే పరిస్థితి లేదని దుయ్యబట్టారు. బిజెపి పార్టీ డిమాండ్ చేసిన తరువాత రాష్ట్ర ఉద్యోగులకు కేవలం ఒక్క డిఎ ఇచ్చాడని పేర్కొన్నారు. శ్రీలం, చైనాలను పొగిడిన కెసిఆర్ ఆ వెంటనే ఆదేశాలు నాశనం అయ్యాయి. కావున కెసిఆర్ భారతదేశాన్ని పొగిడితే మనదేశం కూడా నాశనం అవుతుందన్నారు. గవర్నర్ ప్రసంగం లేకుండా కెసిఆర్ సమావేశాలు చేస్తున్నాడని, కలెక్టర్, పోలీస్ వ్యవస్థలను నాశనం అయ్యాయన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడు లేదని, నాయకుడికి విధి విధానాలు లేవన్నారు. ఈ దేశం గురించి ఆలోచించే పార్టీ బిజెపి అన్నారు. అగ్ర రాజ్యాల సరసన 5వ స్థానంలో మనదేశం ఉందంటే అది కేవలం నరెంద్రమోడీ వల్లే సాధ్యమైందన్నారు. స్వతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యేలోపు అంటే 2047 నాటికి మనదేశం మొదటి స్థానంలో నిలపడం మా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. నరెంద్రమోడీ నాయకత్వంలో నీతిపాలన కొనసాగుతుంటే, రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందన్నారు. దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితబంధు పథకం కేవలం పార్టీ నాయకుల కోసమే అని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మీ కుటుంబ సభ్యుల ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలని, అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 317 జిఓ సవరించకుంటే 30న హైదరాబాద్‌లో ధర్నాచౌక్‌వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు. నీళ్లు, నిధులు, నియామకాలు జరగాలంటే బిజెపి రావాలని కోరారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం, ఇండ్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ముఖ్య నేతలు విజయశాంతి, డీకే అరుణ, వివేక్, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


13వ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు-2023




మన ఓటు హక్కును గౌరవించే మరియు పౌరుడిగా గర్వించాల్సిన సమయంగా దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవం (NVD) జరుపుకుంటారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలు/ప్రభుత్వ సంస్థల వద్ద పౌరులందరూ మరియు పోలింగ్ స్టేషన్‌లు, నియోజకవర్గాలు, జిల్లాలు మరియు రాష్ట్ర స్థాయిలో ఎన్‌విడి కార్యక్రమాలకు హాజరైన వారందరూ ఓటర్ల ప్రతిజ్ఞను తీసుకోవాలని అభ్యర్ధన.

ఓటర్ల ప్రతిజ్ఞ

"భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు చేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము."

యువత స్వరం - వారి భవిష్యత్‌కు నాంది
ఏ భయం లేకుండా యువత ఓటు వేయండి
మీ ఓటే మీ స్వరం
మీ ఎంపిక.. మీ నిర్ణయం...
నైతికంగా ఓటు వేయండి
ఎటువంటి ప్రలోభాలకు లొంగకండి



ఫారం 6 బి నింపి
ఓటరు ఐడి
ఆధార్ కార్డు
మీ ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ లింక్ చేసుకోండి.
స్వచ్ఛమైన ఓటర్ల జాబితాకి సహకరించండి

ఇప్పుడు నమోదుకు సంవత్సరంలో 4 అర్హత తేదీలు
1 జనవరి ఏప్రిల్ జూలై అక్టోబర్

మీకు 18సం॥లు నిండినట్లైతే ఫారం-6 ను నింపి నూతన ఓటరుగా నమోదు చేసుకోండి
మీకు 17 సం॥లు నిండినట్లైతే నమోదుకు ముందస్తు దరఖాస్తు చేసుకోండి.
వివరాలకు అన్ని పోలింగ్ స్టేషన్లలో బూత్ స్థాయి అధికారి/ ఎఇఆర్ఓ / ఇఆర్ఓ / జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం ని సంప్రదించండి.

భారత ఎన్నికల సంఘం
Website: www.eci.gov.in
ప్రధాన ఎన్నికల అధికారి, తెలంగాణ
ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌తో మీ పేరు నమోదు చేసుకోండి.
వివరాలకు, టోల్‌ఫ్రీ 1950 ఉ.10.30-సా.5.00 గం॥

# రవితేజ పుట్టినరోజు సందర్భంగా 'రావణాసుర' ఫస్ట్‌గ్లింప్స్

మాస్ మహారాజా రవితేజ ధమాకా, వాల్తేరు వీరయ్య సినిమాల సక్సెస్‌తో దూసుకెళ్తున్నారు. ప్రస్తుతం రవితేజ క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శకత్వంలో తన తాజా చిత్రం రావణాసుర షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ రవితేజ ఆర్‌టి టీమ్‌వర్క్స్,



అభిషేక్ నామా అభిషేక్ పిక్చర్స్ నిర్మాణంలో గ్రాండ్‌గా రూపొందుతోంది.. సుశాంత్ కీలకపా త్ర పోషిస్తున్న ఈచిత్రంలో అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా , దక్షా నాగర్కర్, పూజిత పొన్నాడ కథానాయికలుగా నటిస్తున్నారు.. జనవరి 26న రవితేజ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రత్యేక సందర్భంలో ఈసినిమా ఫస్ట్ గ్లింప్స్ ను మేకర్స్ విడుదల చేయనున్నారు.. ఇప్పటికే రవితేజ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది.. సుధీర్‌వర్మ ఈసినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా హై యాక్షన్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు. శ్రీకాంత్ విస్సా ఈచిత్రానికి సరికొత్త కథనుఅందించారు.. సుధీర్‌వర్మ తన మార్క్ టేకింగ్‌తో ఈచిత్రాన్ని కథనంలో ఊహించని మలుపులతో స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు.. హర్షవరన్రధన్ రామేశ్వర్, భీమ్స్ కలిసి ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. వేసవిలో ఏప్రిల్ 7న రావణాసుర థియేటర్లలో విడుదల కానుంది..

# 'దేశం కోసం భగత్‌సింగ్'

దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమర యోధుల జీవిత చరిత్ర ఆధారంగా చేసుకుని ఇప్పటి వరకు తెలుగు సినీ చరిత్రలో ఎవరూ చేయనటువంటి గొప్ప దేశభక్తి చిత్రం దేశం కోసం భగత్‌సింగ్.. నాగలక్ష్మీ ప్రొడక్షన్స్ అధినేత రవీంద్ర గోపాల దేశం కోసం భగత్‌సింగ్ చిత్రాన్ని నిర్మించారు.. రవీంద్రజీ దర్శకత్వం వహిసూ్త నిర్మించారు.. దేశ భక్తి నేపథ్యంలో నిర్మించిన ఈచిత్రంలో రవీంద్ర గోపాల, రాఘవ, మనోహర్ ప్రధానపాత్రల్లో నటించారు..ఈచిత్రంలోని పాటను మంగళవారం ఫిలిం ఛాంబర్‌లో ఆవిష్కరించారు.. ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ, ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద , ప్రసన్నకుమార్, మోహన్ వడ్లపట్ల , బాబ్జీ, ప్రమోద్ శర్మ,



బల్లెపల్లి మోమన్, ఘంటాడి కృష్ణ, దర్శకుడు, నటుడు, నిర్మాత రవీంద్ర గోసాల తదితరులు పాల్గొన్నారు.. పరుచూరి మాట్లాడుతూ, ఈచిత్రంకోసం రవీంద్ర గోపాల్ ఏకంగా 14 మంది స్వాతంత్య సమరయోధుల పాత్రలు చేశారని అన్నారు.. తన మీద తనకు ఎంతో నమ్మ కం ఉంటే కానీ ఇది సాధ్యం కాదని అన్నారు.. ఇటీవల సినిమా చూశాననని, ప్రతి పాత్రకు న్యాయం చేశాడని అన్నారు. ఇందులోపాటలు కూడ అద్భుతంగా ఉంటాయన్నారు.. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత దామెదార ప్రసాద్, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, మోహన్ వడ్లపట్ల, రచయిత వడ్డేపల్లి కృష్ణ, దర్శకుడు బాబ్జి, చిత్ర దర్శకుడు, నిర్మాత,నటుడు రవీంద్ర గోపాల్. సంగీత దర్శకుడు ప్రమోద్ కుమార్, తదితరులుప్రసంగించారు.

# సింధూరం.. రిలీజ్ డేట్ ఫిక్స్

శివ బాలాజీ, ధర్మ, బ్రిగిడా పాగ ప్రధాన తారాగణంగా శ్యామ్ తుమ్మలపల్లి దర్శకత్వంలో రూపొందుతునన చిత్రం సింధూరం. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసినిమాప్రీరిలీజ్ కార్యక్రమం హైదరాబాద్‌లో ఆట్టహాసంగా పెరిగింది.. చిత్ర యూనిట్ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈసందర్భంగా దర్శకుడు శ్యామ్ తుమ్మలపల్లి మాట్లాడారు.. సింధూరం అలరిస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. నక్సల్స్ పాయిర్‌తో ఉద్యమం నేపథ్యంలో చాలా సినిమాలు వచ్చాయి.. హిస్టరీ జరిగిన కొన్ని రియాలిటీ సన్నివేశాలను సింధూరం సినిమాలో చూపించటం జరిగింది.. ఉద్యమ నేపథ్యం, రాజకీయం, ప్రేమకథ అందులో ఉంటాయి. ఓవర్‌ఆల్‌గా ఇది నక్సల్ ఇన్ఫార్మర్ కథగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నిర్మాత ప్రవీణ్‌రెడ్డి జంగా మాటాల్డారు.. సింధూరం సినిమాలో నటించిన అందరికీ మంచి పేరు రావాలని కోరు



కుంటున్నానని మంచి సినిమా తీశామనే సంతృప్తి ఉంది. శ్రీలక్ష్మీ నరసింహా మూవీ మేకర్స్ బ్యానర్‌పై వస్తున్న సింధూర అందరికీ నచ్చే సినిమా అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో శివబాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ నచ్చే 'వాలెంటైన్స్ నైట్'

సునీల్, చైతన్యరావు, మాదాడి ప్రధాన పాత్రలోల స్వాస్ మూవీస్ సమర్పణలో ఫన్ పాగ బ్యానర్‌పై అనిల్ గోపిరెడ్డి దర్శకత్వంలో యూనిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన చిత్రం వాలెంటైన్స్ నైట్. తృప్తి పాటిల్, సుధీర్ యాళంగి మహేందర్ నారల నిర్మాతలు.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు



ట్రెమండస్ స్పందన వచ్చింది... జనవరి 26న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ మీడియాతో మాట్లాడింది.. చైతన్యరావు మాట్లాడుతూ, నిర్మాతలు సుధీర్, మహేందర్ గారు ఈకథను బలంగా నమ్మి ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించారని అన్నారు. దర్శకుడు అనిల్ సినిమాను చాలాకొత్తగా తెరకెక్కించారని అనా్రు. ఇందులో చాలా జోనర్స్ ఉన్నాయని, ఒకే సినిమాలో దాదాపు పది కథలు చూడొచ్చని అన్నారు. ఫ్యామిలీతో కలిసి చూసే సినిమా అన్నారు.. ఈచిత్రం పీవిఆర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. జనవరి 26న అందరూ సినిమాను చూడండి అని అన్నారు. దర్శకుడు అనిల్ గోపిరెడ్డి మాట్లాడుతూ, ఆరుగురుజంటల కథ అని అన్నారు. కార్యక్రమంలో లావణ్య, జానీ మాస్టర్, గెటప్ శ్రీను తదితరులు మాట్లాడారు.

# ఇది డేరింగ్ అటెంప్ట్

**నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా నటించిన తాజా చిత్రం 'హంట్' భవ్య క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత వి.ఆనంద ప్రసాద్ నిర్మించారు.. మహేష్ దర్శకత్వం వహించారు. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా సుధీర్‌బాబుతో ఇంటర్వ్యూ విశేషాలు..**



**ఎవరిని హంట్ చేయబోతున్నారు?**
అది మీరు సినిమాలో చూడాలి.. ఎవరిని హంట్ చేస్తున్నానని సస్పెన్స్ సినిమా అంతా ఉంటుంది.. ప్రతి పాత్రను అనుమానిస్తూ ఉంటాను. ప్రేక్షకులు కూడ నా పాత్రతోపాటు ప్రయాణిస్తూ కొత్త కొత్త విషయాలు తెలుసుకుంటూ ఉంటారు. కబీర్‌సింగ్ దుహాన్ మైమ్ గోపీ ఇలా చాలా మంది ఉనానరు.. వెరీ ఎంగేజింగ్ థ్రిల్లర్ ఇది..

**శ్రీకాంత్, భరత్ ఛాయిస్ ఎవరిది?**
దర్శకుడు మహేష్ ఛాయిస్.. శ్రీకాంత్‌గారిది ఫుల్ లెంగ్త్ రోల్ కాదు.. కానీ ఉన్నంత సేపూ ఇంపాక్ట్ చూపిస్తుంది.. సీనియర్ హీరో ఉంటే బావుటుందని మహేష్ అనుకున్నాడు.. భరత్ చాయిస్ కూడ దర్శకు డిదే... తనకు కూడ రెండు మూడు యాక్షన్ సీక్వెన్సులు ఉంటాయి. లోకల్ హీరోల కంటే భరత్ అయితే కాంబినేషన్ ఫ్రెష్‌గా ఉంటుంది.

**తమిళంలో విడుదల చేసే ఆలోచన ఉందా?**
ముందు అయితే లేదు.. వారం క్రితం చర్చల్లోచేసే్త బావుంటుందని అన్పించింది.. కాంతార, లవ్‌టుడే సినిమాలను వాళ్ల మాతృభాషలో సక్సెస్ అయిన తర్వాత మన దగ్గర విడుదల చేశారు. కదా.. తెలుగులో సినిమా విడుదలైన తర్వాత మేం ఓ నిర్ణయం తీసుకుంటాం.

**క్యారెక్టర్ పరంగా ప్రయోగం చేశామంటున్నారు. కొత్త కాన్సెప్ట్ . దర్శకుడు కూడ ఆల్మోస్ట్ కొత్త.. రిస్క్ అన్పించలేదా?**
మనం 50, 60 కథలు వింటుంటే ఒక మంచి పాయింట్ వస్తుంది. దాన్ని ఎందుకు వదులుకోవటం? నాకు డౌట్స్ ఉంటే ముందు ప్రశ్నలు అడుగుతా...తర్వాత టెస్ట్ షూట్ చేయమని చెబుతా... పైగా ఈసినిమాకు భవ్యక్రియేషన్స్ ఉండగా ఉంది కదా.. వాళ్లు ఉండటంతో నమ్మకం వచ్చింది.

**దివంగత కృష్ణగారు ఇచ్చిన ధైర్యంతో హంట్ చేశానని చెప్పారు. ఎందుకలా?**
ఇది డేరింగ్ అటెంప్ట్.. ఇలాంటి కథ ఆయన చేసి ఉండకపోవచ్చు.. కానీ చాలా ప్రయోగాలు చేశారు. కెరీర్ అంతా కొత్తగా ట్రై చేశారు. అందుకని, ఈసినిమాకు ఆయన రియాక్షన్ తెలుసుకో వాలని అనుకున్నాను. ప్రతిసారీ నా సినిమా విడుదలైనపుడు ఆయన ఫోన్ చేయటంలేదంటే ఇంటికి పిలిచి మాట్లాడటం చేసేశారు.. ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి..విడుదలైనపుడు మాట్లాడాను.. అపుడు కూడ హంట్‌చూసి ఏం అంటారోనని అనుకున్నాను.. ఆయన అప్రీషియేట్ చేస్తారని అనుకున్నాను.. ఇపుడు ఆయన మన మధ్యలో లేకపోవటంతో వెలితిగా ఉంది.

**ఫ్యూచర్ ప్రాజెక్టులు ఏంటి?**
నటుడు హర్షవర్ధన్ దర్శకత్వంలో మామా మశ్చీంరద అని ఓసినిమాచేస్తున్నాను.. ఇది కామెడీ అండ్‌యాక్షన్ జానర్ సినిమా.. ఇంటెన్స్ డ్రామా ఉంటుంది. అందులో ట్రిపుల్ రోల్ చేస్తున్నాను.. యూవీ క్రియేషన్స్‌లో ఇంకోసినిమా ఉంది. తండ్రీ కొడుకుల మధ్యజరిగే డ్రామా ఇది.. రెండు మూడు రోజుల్లో టైటిల్స్ అనౌన్స్ చేస్తారు.



న్యూ ఫొటో లుక్ శ్రీలీల

టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ హెల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రైటర్ పద్మభూషణ్.. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వమించిన ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటించింది.. చాయ్‌బిస్కట్ ఫిల్మ్స్, లహరిఫిల్మ్స్ బ్యానర్లపై అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర, చంద్ర మనోహర్ నిర్మించిన ఈచిత్రాన్ని జి మనోహర్ సమర్పిస్తున్నారు.. ఇప్పటికే విడులదైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఫిబ్రవరి3న ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ మీడియాతో మాట్లాడారు.

# 'రైటర్ పద్మభూషణ్' హిలేరియస్‌ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



**మీ నేపథ్యం చెప్పండి?**
మాది విజయవాడ, అక్కడే బిటెక్ పూర్తిచేశాను. హైదరాబాద్ వచ్చాను. బిటెక్‌లో ఉన్నపుడే సినిమాలపై ఆసక్తి ఉండేది.. హైదరాబాద్ వచ్చాక ప్రయత్నాలు చేశా.. సినిమాల్లో ప్రయత్నిస్తున్నాననే సంగతి ఇంట్లో చెప్పలేదు.. ఇక్కడ కొందరి దగ్గర రాశాను.. బాగా రాస్తున్నానని మెచ్చుకునేవారు.. కానీ ఏం ఇచ్చేవారుకాదు (నవ్వుతూ).. అయితే బాగా రాస్తున్నానని వారు చెప్పే మాట నాకు ధైర్యాన్ని స్ఫూర్తిని ఇచ్చేది... నేను అక్కడ పనికి వస్తాననే నమ్మకాన్ని ఇచ్చేంది.. సుహాస్‌గారితో షార్ట్‌ఫిల్మ్ నుంచి పరిచయం.. కలర్ ఫొటో సినిమాకు సహాయ దర్శకుడిగా పనిచేశాను.. అది సెట్‌లో ఉండగానే ఫ్యామిలీ డ్రామాకి రచయితగా అవకాశం వచ్చింది.. రచయిత కావటం వల్ల అక్కడ నా ప్రజన్స్ ఎక్కువ కావాలి.. అందుకే ఇక్కడ దర్శకుడికి చెప్పి అటు వెళ్లాను. అది పూర్తి అయిన వెంటనే దర్శకుడిగా నా మొదటిసినిమా సుహాస్ గారితోరావటం నా అదృష్టం.. ఈ విషయంలో చాలా ఆనందంగా ఉంది..

**ఈసినిమాలో మీ సొంత అనుభవాలు ఉంటాయా?**
మాది మధ్య తరగతి కుటుంబం కావటం వలన సహజంగానే ఆ టచ్ ఉంటుంది.. ఇది ఫ్యామిలీ మూవీ అని మొదటి నుంచి చెబుతున్నాం.. అలా అని వేడుకలు, చుట్టాలు, బంధువులు మెలో డ్రామాలా ఉండదు.. ఇది మన ఇంట్లో జరిగే కథ... ప్రతి పాత్రలో అల్లరి ఉంటుంది.. రైటర్ పద్మభూషణ్ హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.

**ఆ కథకు స్ఫూర్తి?**
మనకు తెలిసిందే.. ఒక కొత్త కథను చెప్పాలనే ప్రాసన్ నుంచే పుట్టిన కథ ఇది. ఇందులో హీరో లైబ్రేరియన్. ఆ వాతావరణం ఉంటుంది..మొన్న హరీశ్ శంకర్ గారు చాలా రోజుల తర్వాత సినిమాలో ఒక పుస్తకాని న చూశాను అని అన్నారు.. ఈసినిమా కూడ అంతే రిఫ్రెషింగ్‌గా ఉంటుంది... చాలా మంచి కథ ఇది..

**సుహాస్ గురించి?**
ఒక్కటని చెప్పలేను.. నా జర్నీ ఆయన లేకుడా ఉండదు.. నటన పట్ల ఎంతో అంకితభావం ఉన్న నటుడు... సెట్‌కి ఎనిమిదింటికి రమక్మంటే ఆరు గంటలకే వచ్చేస్తారు. అలా ముందుగా రావటం వల్ల ఎంతో మేలు జరుగుతుంది... చాలా విషయాలు చర్చించుకుని పని చేసుకునే అవకాశం ఉంటుంది.

**నటీనటుల గురించి?**
ఆశిష్ విద్యార్థి, రోహిణి గారు, గోపరాజు రమణగారుఇలా చాలా మంచి నటులు నటించారు. ఆశిష్ విద్యార్థి గుడుంబా శంకర్, అలా మొదలైంది.. లో చాలా వైవిధ్యమైన పాత్రలో కన్పించారు. ఆయనలో మరో కోణాన్ని కొత్తగా పరిచయంచేసే పాత్ర ఇందులో చేశారు. హీరోయిన్ శిల్పారాజ్ ఓటిటి స్టార్..అలాగే గౌరీ ప్రియ చాలా అద్భుతంగా చేశారు.

**ఇది మీ తొలి సినిమా కదా.. నిర్మాతల సహకారం గురించి?**
నిర్మాతలు అద్భుతంగా సహకరించారు.. ఎలాంటి పరిమితులు పెట్టలేదు. అయితే చెప్పిన సమయానికి అనుకున్న బడ్జెట్‌లో పూర్తిచేస్తానని నిర్మాతలకు చెప్పాను.. ముందే చెప్పినట్టు పూర్తిచేశాను.

**కొత్త సినిమాలు?**
కొన్ని కథలు ఉన్నాయి.. ఒక ప్రాజెక్టు చర్చల్లో ఉంది.

# ఉపేంద్ర 'కబ్జా' రిలీజ్ డేట్

కన్నడ స్టార్ హీరోఉపేంద్ర హీరోగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం కబ్జా... శాండిల్‌వుడ్ నుంచి ఈ ఏఆది రిలీజ్ అవుతున్న ఈచిత్రం కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సినిమా ప్రారంభం నుంచి ప్రమోషనల్ యాక్టివిటీస్ కంటెంట్ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతూ వచ్చింది. ఈ భారీ బడ్జెట్‌చిత్రాన్ని ఆర్‌చంద్రు డైరెక్టు చేస్తున్నారు. ఉపేంద్ర బర్త్‌డే సందర్భంగా విడుదలైన కబ్జా టీజర్‌తో ఈ పీరియాడిక్ ఫిల్మ్‌పై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్, నెక్ట్స్ లెవల్‌కు చేరుకున్నాయి.. ఇండియాలో ఓ గ్యాంగ్ స్టర్ క్రమక్రమంగా ఎలా ఎదిగాడనేది కబ్జా చిత్రం 1947 నుంచి 1984 కాలంలో నడిచేకథ.. స్వాతంత్ర్య సమర మోధుడు కొడుకు మాఫియా వరల్డ్‌లో



ఎలా చిక్కుకున్నాడు.. తర్వాత ఏ రేంజ్‌కు చేరుకున్నాడనే కథాంశంతో ఈసినిమాను తెరకెక్కించారు.. చంద్రు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ బడ్జెట్ మూవీని కన్నడ పవర్‌స్టార్ పునీత్ రాజ్ కుమార్ జయంతి సందర్భంగా మార్చి 17న వరల్డ్‌వైడ్ గ్రాండ్ రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటిం చారు. కన్నడ చిత్రాలు కేజీఎఫ్, 777 చార్లి, విక్రాత్ రోణ, కాంతార సినిమాలు పాన్ ఇండియా రేంజ్‌లో సెనే ్సషన్‌ను క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే.. ఈ కోవలోకి కబ్జా చిత్రం వచ్చి చేరనుంది..ఇప్పటికే ఈసినిమాపై హ్యూజ్ ఎక్స్‌పెక్టేషన్స్ నెక్ట్స్ లెవల్‌కు చేరుకున్నాయి.. ఇండియా లో ఓ గ్యాంగ్‌స్టర్ క్రమక్రమంగా ఎలా ఎదిగాడనేది కబ్జా చిత్రం.. ఎంటిబి నాగరాజ్ సమర్పణలో శ్రీ సిద్దేశ్వర ఎంటర్‌ప్రైజన్ బ్యానర్‌పై ఆర్.చంద్రు దర ్శకత్వంలో ఈ భారీ బడ్జెట్ మూవీ రూపొందుతోంది.

# 'కాలా బార్ బేరియన్ చాప్టర్ 1'

ప్రస్తుతం తెలుగు సినిమా బాలీవుడ్‌లో బావుటా ఎగురేస్తోంది.. ఈ తరుణంలో కరీంనగర్‌కు చెందిన కుర్రాడు బాలీవుడ్ మూవీలో విలన్‌గానటించాడు. వివరాలు ఇలా ఉన్నాయి. . పూణే ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన కొంతమంది విద్యార్థులు కలసి ఫ్రెండ్స్ అండ్ ఫిలిమ్స్ పతాకంపై హిందీ, తెలుగు భాషల్లో కాలాబార్ బేరియన్ చాప్టర్1 అనే చిత్రాన్నినిర్మించారు.. ఈ చిత్రంలో మంచి పెర్ఫామెన్స్ ఉనన పాత్రలో కరీంనగర్ కుర్రాడు ప్రజున్ నటించారు.. పూణేలో







మల్టీ మీడియా నైపుణ్యం సాధిస్తూ, మరోవైపు ఇన్‌స్టిట్యూట్‌లో ప్రత్యేక శిక్షణ పొంది ప్రస్తుతం ఈచిత్రంలో విలన్‌గానటిస్తున్నారు.. ఈచిత్రం పోస్టర్, ట్రైలర్ లాంచ్‌ను తాజాగా నిర్వహించారు.. ప్రముఖ దర్శకుడు శంకర్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరం తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ , తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ సినిమా పోస్టర్‌ను విడుదల చేశారు.. ప్రముఖ దర్శకుడు ఎన్.శంకర్ మాట్లాడారు.. ట్రైలర్ చాలా ఆసక్తికరంగా ఉందన్నారు.. ప్రజున్ క్యారెక్టర్ చాలా బాగుందన్నారు.. కచ్చితంగా ఈసినిమా సక్సెస్ అవ్వాలని అన్నారు. అతనికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.. కార్యక్రమంలో ప్రజున్, తదతరులుమాట్లాడారు. ఈచిత్రాన్ని త్వరలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.



# వృథా షాపింగ్ వద్దు !

**కొంతమదికి షాపింగ్ చేయడానికంటూ ప్రత్యేకంగా సందర్భం అక్కర్లేదు. కనిపించిందల్లా కొనేస్తారు. అందులోనూ పండగల సీజన్ రానే వచ్చింది. ఇలాంటప్పుడు డబ్బు వృథా కాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించండి.**

▸ షాపింగ్‌లో దుస్తులు కొనేవాళ్లే ఎక్కువ ఎప్పటి ట్రెండ్ అప్పటిదే. అందుకే అవసరానికి మించి కొనడం అంత మంచిది కాదు. మీ బడ్జెట్ దాటకుండా కొనాలంటే మీ అవసరాలకు పోనూ ఎంత ఖరీదులో కొనాలనుకుంటున్నారో అంతే తీసుకెళ్లండి. అప్పుడు ఒక రూపాయి తక్కువకే కొనగలరు కానీ.. దాటే ప్రసక్తి ఉండదు.

▸ కొందరు షాపింగ్‌కి వెళ్లారు. కానీ ఏం కొనాలో స్పష్టత ఉండదు. అలాంటి వారిలో మీరూ ఉన్నారా? షాప్‌కి వెళ్లడనికి ముందే.. ఓ సారి బీరవా తెరిచి చూడండి.. ఏఏ రంగుల దుస్తులు ఉన్నాయి. ఇప్పుడు అవసరం ఏంటి. ఎంత మొత్తంలో కొనుగోలు చేయాలనుకుంటున్నారు.. ఇలా అన్ని విషయాలపై ఓ ఆలోచన ఉంటే షాపింగ్ భారం కాదు. కొత్తరకాల్నీ తీసుకోవచ్చు.

▸ ఒత్తిడిగా ఉన్నప్పుడో, చివరి నిమిషంలో హడావిడిగా ఏవో ఒకటి అనుకుని షాపింగ్ చేయడం మంచిది కాదు. దీనివల్ల మీరు కొనుక్కున్న వాటిపై సంతృప్తి ఉండదు. మీ వెంట మంచి అభిరుచి కలిగిన వారు ఒక్కరినైనా తోడు తీసుకువెళ్లండి ఫలితం ఉంటుంది.

▸. చాలామంది దుస్తులను కొనేప్పుడు వాటికి ఇచ్చే రాయితీలను దృష్టిలో పెట్టుకునీ కొనుక్కుంటారు. దానికంటే ముందు అవి ఎంత నాణ్యంగా ఉన్నాయి. అవి ఏ మేరకు నప్పుతాయి అన్న విషయాలను మాత్రం గమనించుకోండి. ఇది మీకెంతో మేలు చేస్తుంది. అంతేకాదు.. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తే అదనపు ఛార్జీలు ఎంతవుతున్నాయో లెక్కేసుకోండి. అదే దుకాణానికి వెళ్తే.. రానూ, పోనూ ఛార్జీలూ ఇతరత్రా ఖర్చులనూ పరిశీలించండి. అప్పుడు అర్థమవుతుంది. ❑

# భవిష్యత్ ఇంధన అవసరాలకు..

**పెట్రోల్ వంటి సహజ ఇంధన వనరులు అయిపోతే మన భవిష్యత్తేంటి? అందుకే ప్రత్యామ్నాయ వనరుల కోసం ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనలు సాగుతున్నాయి. ఆ కోవలోనే తక్కువ ఖర్చుతో తయారయ్యే బ్యాటరీని తయారు చేసి రాష్ట్రపతి పురస్కారాన్ని అందుకున్నారు విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.సుజాత.**



నేను పుట్టింది తిరువనంతపురంలోనే అయినా.. పెరిగింది కన్యాకుమారి జిల్లాలోని తిరునంతికర అనే గ్రామంలో. నాన్న కేజి చంద్రశేఖరన్ నాయర్ ప్రముఖ రచయిత, అనువాదకులు, అమ్మ సరోజిని, ఇస్రో మాజీ ఛైర్మన్ మాధవన్ నాయర్‌కు స్వయానా చెల్లెలు. డిగ్రీ వరకూ ప్రభుత్వ పాఠశాల, కాలేజీల్లోనే చదివా. పుణె విశ్వవిద్యాలయం నుంచి ఎంఎస్సీ కెమిస్ట్రీ, బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి పిహెచ్‌డి చేశా. ఆ తర్వాతే ఇస్రోలో నా కెరియర్ మొదలయ్యింది. మావారు వివి గోపినాథ్ రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి. మా అమ్మాయి మీరా అమెరికాలో యూనివర్సిటీ ప్రొఫెసర్. అబ్బాయి గోకుల్ యుకెలో పరిశోధకుడు.

**ఆవిష్కరణలో అద్భుతం....** 1986లో తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో ఉద్యోగినిగా చేరా. లోహాలకు తుప్పు రాకుండా. వాటిపై వేసే రక్షణ పూతల తయారీ నా మొదటి పరిశోధనాంశం. దాని తర్వాతే ఐఆర్ఎస్-పి3 ఉపగ్రహం కోసం బ్యాటరీ తయారీ బృందంలోకి వెళ్లాను. ఈ బ్యాటరీని పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించాం. ఆ ప్రాజెక్ట్ బాధ్యత తీసుకున్న డాక్టర్ ఇళంగోవన్ గురువుగా నన్ను ముందుండి నడిపించారు. నా ఆసక్తిని గమనించి ఆయన కీలక బృందంలో బాధ్యతలు అప్పగించారు. ఇన్సాట్-4 సిఆర్ ఉపగ్రహంలోనూ మా బ్యాటరీ పరిశోధనలు ఉపయోగపడ్డాయి. తర్వాత వాణిజ్య అవసరాలకీ బ్యాటరీల వినియోగం పెరుగుతూ రావడంతో మా పరిశోధనలు కీలకంగా మారాయి. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాల సామర్థ్యాన్ని పెంచడంతోపాటు బ్యాటరీల ధర, పరిమాణాన్ని తగ్గించేందుకు.. సూపర్ బ్యాటరీ కెపాసిటర్ సాంకేతికతను అభివృద్ధి చేశాం. దీనికి పేటెంట్‌నీ సాధించాం. ఈ సాంకేతికత అమలైతే ఈ-వాహాల బ్యాటరీల ధరలు రూ.2.5 లక్షల నుంచి రూ.27 వేలకు తగ్గించవచ్చు. ఈ ఆవిష్కరణకే డాక్టర్ ఇళంగోవన్‌తో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ ఏడాది నేషనల్ ఎనర్జీ ఇన్నోవేషన్ పురస్కారం అందుకున్నా. ప్రస్తుతం ఎనర్జీ సిస్టమ్ సైన్సు విభాగానికి అధిపతిగా ఉన్న నాకు మా బృంద సహకారం ఉండబట్టే ఈ ఆవిష్కరణలో సవాళ్లని తేలిగ్గా పరిష్కరింఉకోగలిగాం. ఇక రాష్ట్రపతి పురస్కారం అందుకున్న క్షణాల గురించి మాటల్లో చెప్పలేను. ఇన్నేళ్ల బాధను, కష్టాలను మరిపించిందీ అవార్డు.



**భవిష్యత్ లక్ష్యాలు....** భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో పెట్టుకుని పరిశోధనలు చేస్తున్నాం. ప్రస్తుతం ఉన్న లిథియం అయాన్ బ్యాటరీల కన్నా రెట్టింపు సామర్థ్యంతో పనిచేసే లిథియం-సల్ఫార్ బ్యాటరీలపై పరిశోధిస్తున్నాం. అంతకంటే ఎక్కువగా వ్యర్థాలు, ఖర్చు తగ్గించేందుకు బ్యాటరీల రీసైక్లింగ్‌పైనా మా పరిశోధనలు సాగుతున్నాయి. ❑

# సవాళ్లకెదురొడ్డితేనే విజయం

**కొంత మంది మహిళలకు ఇంటి బాధ్యతల్లో కాస్తంత వెసులుబాటు దొరికింతే వ్యాపారవేత్తగా నిలవాలనే కలను సాకారం చేసుకోవడానికి నచ్చిన రంగంలోకి వెళ్లతారు. తీరా అక్కడ ఊహించని సవాళ్లు ఎదురవడంతో అడుగెలా వేయాలో అర్థంకావు. ఇలాంటి పరిస్థితులనెలా దాటాలో నిపుణులు సూచిస్తున్నారిలా..**




మహిళలు వ్యాపారంలో స్థానాన్ని దక్కించుకోవడం అంత సులువు కాదంటున్నా అధ్యయనాలు. నేషనల్ ఎకనామిక్ సర్వే ప్రకారం దేశంలో 14 శాతం వ్యాపారాలను మాత్రమే మహిళలు నిర్వహిస్తున్నాట్లు తేలింది. కాలు మోపాలనుకున్న దశల నుంచే మహిళలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నట్టు ఈ సర్వేలో వెల్లడైంది. మొదట లింగ వివక్ష, పక్షపాతం వంటి అడ్డంకులను దాటాలి. సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని నిరూపించుకోవడానికి సామర్థ్యాలు పెంచుకోవాలి. మరో ప్రధాన సమస్య ఆర్థిక పక్షపాతం. పట్టుబడిదారులు మగవారిని నమ్మినంతగా మహిళలపై నమ్మకం ఉంచరని కూడా అధ్యయనాలు తేల్చాయి. దీన్నుంచి గట్టెక్కా లంటే. చిరు వ్యాపారాలు చేయడమో, లేదా ప్రభుత్వ పథకాల ద్వారా రుణా న్ని పొందడానికో ప్రయత్నించొచ్చు. ఆలోచనను ఆచరణలోకి తీసు కొచ్చేటప్పుడు ప్రణాళికబద్ధంగా అడుగులేస్తే విజయం ఖాయం.

**సమన్వయం..** మనం వ్యాపారంతో పాటు ఇంటినీ సమన్వయం చేయాల్సి ఉంటుంది. పిల్లల చదువు, వంట వంటివన్నీ సమయానుసారం పూర్తి చేయాలి. వ్యాపారవేత్తగా ఏకాగ్రత చూపడానికి సమయం సరిపోదు. దీంతో రెండు పడవలపై ప్రయాణంలా అనిపించొచ్చు. పరిష్కారంగా ఇంటి పనిలో కుటుంబ సభ్యులనూ భాగస్వాములను చేయాలి. వ్యాపారంలో మెంటర్ సాయం తీసుకోవాలి.

**కొత్త పాఠాలు..** పిల్లల స్కూల్ ప్రాజెక్టు చేయించడంలో తల్లిగా ఎంత కష్టపడతామో, వ్యాపారవేత్తగా క్లైంట్ ప్రెజెంటేషన్స్ రూపొందించడం లోనూ అంతే శ్రమపడాలి. అవతలి వారిని మెప్పించ లేకపోతే తిరిగి ప్రయత్నించాలే కానీ వెనుకడుగు వేయకూడదు. ఒకసారి నిరాశను మనసులో వస్తే అది ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. వ్యాపారవేత్తగా నిలబడాలనే లక్ష్యాన్ని చేరుకోవడానికి వైఫల్యాల నుంచి కొత్త పాఠాలను నేర్చుకుంటూ ముందడుగు వేయాలి. అప్పుడే పోటీ ప్రపంచంలో మనం అనుకున్నది సాధించి చూపగలం. ❑


## చెలి చిట్కా

నిల్వ ఉంచిన బియ్యం పురుగు పట్టకుండా ఉండాలంటే ఇలా చేయండి పుదీనా ఆకులను ఎండబెట్టి మెత్తని వస్త్రంలో వేసి మూట కట్టి.. దాన్ని బియ్యం డబ్బాలో పడేస్తే సరి.



# శీతాకాల మిఠాయి

**ధనుర్మాసం మొదలుకుని ఎండలు ముదిరే వరకూ ఉత్తరాంధ్ర, ఉత్కళ ప్రాంతాల్లో ఏ దుకాణంలో అయినా లభించే ఈ మిఠాయికి భలే గిరాకీ. శీతాకాలపు మిఠాయిలుగా కూడా ఈ వంటకాన్ని పిలుస్తారు.** ఒడిశా ప్రాంతంలో ఈ సమయంలో ధనుయాత్ర అని చేస్తారు. ఈ వేడుకప్పుడు వేయించిన పేలాలు, బెల్లం, కొబ్బరి, జీడిపప్పు, యాలకులు వేసి ఈ వంటకాన్ని చేస్తుంటారు.



'ఒడిశాలో 'ధనుమువాన్' అని పిలిచే ఈ వంటకం తెలుగులో ధనుర్మువ్వలుగా మారింది. పంటలు చేతికొచ్చే సమయంలో బలవర్ధకమైన పోషకాహారంతో చేసిన వంటకం ఇది. ఇప్పుడు వీటిని తింటే ఏడాదిపొడవునా వ్యాధినిరోధకశక్తిని పెంచుకోవడానికి కావాల్సిన పోషకాలని ఈ వంటకం అందిస్తుందని మన పూర్వీకులు నమ్మేవారు. అందుకే ధనుయాత్రలో ఇది ప్రత్యేకం అంటారు చెఫ్ అజయ్ సాహో.



**హృదయాకారంలో....** హృదయాకారంలో అందంగా కనిపించే ఈ మువ్వ చెక్కీలను శ్రీకాకుళం ప్రాంత వాసులు బంధు మిత్రులకు, వియ్యాల వారికి వీటిని అందించి మైత్రిని పదిలపరచుకుంటారు. ఈ మిఠాయిని 'గుడియా' సామాజికవర్గం వారు ఎక్కుగా తయారు చేస్తుంటారు. ఒకప్పుడు వీటిని తయారు చేసే సంస్థలు ఒడిశా, బ్రహ్మాపురకే పరిమితం కాగా, ఇప్పుడు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం పరిసర ప్రాంతా ల్లోనూ రూపుదిద్దుకుంటున్నాయి. మార్చిలోగా సుమారు రూ.50 కోట్ల వ్యాపారం జరుగుతుందంటే, వీటికి ఉన్న ఆదరణ అర్థం చేసుకోవచ్చు. వీటి తయారీలో మొదట కొత్తధాన్యం వేయించి, పేలాలు తయారు చేస్తారు. అనంతరం పంచదార పాకంలో పేలాలు వేసి వివిధ ఆకృతుల్లో చెక్కీలుగా మారుస్తారు. వాటికి కొబ్బరి, కిస్మిస్, జీడిపప్పు, ఖర్జూరాలను చక్కగా సృజనాత్మకత మేళవించి అతికించి ప్యాకింగ్ చేస్తారు. నేతితో పాటు, రుచికోసం సుగంధద్రవ్యాలను వేసిన వీటిని కిలో రూ.500 వరకూ అమ్ముతారు. సాధారణ రకాలయితే రూ.140-180కు విక్రయిస్తామని తయారీదారులు చెబుతున్నారు.



❑

# జ్ఞాపకశక్తి మాయం!

ప్రతీది మర్చిపోవడం, అయోమయం, దేనిమీదా దృష్టి పెట్టలేక పోవడం, దిగులుతో ఇబ్బంది పడటం.. ఈ పరిస్థితినే 'బ్రెయిన్‌ఫాగ్' అంటారు. స్త్రీలలో మెనోపాజ్ సమయంలో ఎక్కువగా ఎదురయ్యే ఈ సమస్య కెరియర్‌కీ సవాల్‌గా మారుతుందంటోంది మెల్‌బోర్న్‌లోని మెనాష్ విశ్వవిద్యాలయ అధ్యయనం. ఇందులో ఇంకా అనేక ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. నెలసరులు పూర్తిగా



ఆగిపోయిన దశలో దాదాపు సగం మంది జ్ఞాపకశక్తి సమస్యలతో బాధపడుతున్నారట. చాలామందికి ఎదుటివ్యక్తి పేరు కూడా చప్పున స్ఫురణకు రాదు సతమతమవుతూంటారట. ఈ సమస్యలు పని వాతావరణంలో ఉత్పాదకతని దెబ్బతీయడంతోపాటు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయేలా చేస్తాయట. అండాశయాలు విడుదల చేసే ఒక రకం హార్మోన్ విడుదల ఆగిపోయి అది మెదడుపై ప్రభావం చూపించడమే ఈ పరిస్థితికి కారణం అంటున్నారు అధ్యయనవేత్తలు. దీన్నుంచి ఉపశమనానికి.. ముందు నుండే రోజూ ధ్యానం చేయడం, అనవసర మందుల వాడకాన్ని తగ్గించుకోవడం మార్గాలని సూచిస్తున్నారు. ❑

# గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే..

**ప్రత్యేకించి మహిళలు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే నెలసరి సమస్యల్ని తగ్గించుకోవడం, పిసిఓఎస్‌ను అదుపు చేసుకోవడంతోపాటు మరికొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలంటున్నారు నిపుణులు.**

▸ వ్యాయామం ఎలాంటి సమస్యకైనా విరుగుడుగా పనిచేస్తుంది. ఎక్సర్‌సైజ్ చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. తద్వారా గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం తక్కువని కొన్ని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అందుకే క్రమం తప్పకుండా వర్కవుట్‌ను రొటీన్‌లో భాగం చేసుకోవడం మంచిది. రోజూ కనీసం పది వేల అడుగులు వేయడం, మెట్లెక్కడం, భోజనం తర్వాత కాసేపు నడవడం.. ఇలా శరీరనికి కొస్త శ్రమ కలిగించినా చక్కటి ఫలితం ఉంటుంది.

▸ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే బరువును అదుపులో ఉంచుకోవడం కూడా కీలకమే. ఈ క్రమంలో ఎత్తును బట్టి ఎంత బరువు (బిఎంఐ) ఉండాలో నిర్ధారించుకోవాలి. మీ బిఎంఐ ఎంతో తెలుసుకొని.. మీరు బరువు పెరగాలా, తగ్గాలా. దాని కోసంఎలాంటి ఆహార నియమాలు పాటించాలి?, ఎలాంటి వ్యాయామాలు చేయాలి?



వంటి విషయాలన్నీ నిపుణులను అడిగి తెలుసుకుంటే మంచిది. ఇలా బిఎంఐని అదుపులో ఉంచుకోవడం వల్ల గుండె సమస్యలు వచ్చే అవకాశం 32 శాతం తగ్గుతుందట.

▸ రక్తంలో చక్కెర స్థాయులు బిపి ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం వల్ల ఏమైనా హెచ్చుతగ్గులుంటే డాక్టర్ సలహా మేరకు వాటిని అదుపు చేసుకోవచ్చు.

▸ చిరుతిండ్లు, నూనె సంబంధిత పదార్థాలంటే ఎవరికైనా ఇష్టమేః కానీ వాటిని అమితంగా తీసుకుంటే మాత్రం బరువు పెరిగిపోయి తద్వారా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి ఇలాంటి ఆహార పదార్థాలను మితంగా తీసుకోవడం లేదా వీటిని పూర్తిగా పక్కన పెట్టేయడం మంచిదంటున్నారు నిపుణులు.

▸ శరీరానికి తగిన పని చెప్పకుండా గంటల తరబడి ఒకే చోట కూర్చుండిపోయే వారికి గుండె జబ్బులు మధుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువని చెబుతున్నాయి. అధ్యయనాలు కాబట్టే శరీరానికి తగినంత వ్యాయామం అందేలా జాగ్రత్తపడాలి.

▸ మానసిక సమస్యలు కూడా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కాబట్టి మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ధ్యానం, యోగా, శ్వాస సంబంధిత వ్యాయామాలు సహకరిస్తాయి.

ఇలా మనం తీసుకునే జాగ్రత్తలన్నీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచమే కాదు.. ప్రత్యుత్పత్తి వ్యవస్థలో లోపాలు, నెలసరి సమస్యలు ఇతర అన్యాగ్యాల నుంచి కూడా విముక్తి కలిగిస్తాయి. కాబట్టి వీటిని గుర్తుపెట్టుకొని పాటిస్తే గుండె ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చు. ❑

# వాగ్దేవి నమో నమః

ఆధ్యాత్మికం

సరస్వతీ దేవికి వాగ్దేవి అని మరో పేరు చదువుల తల్లిగా మనకు బాగా తెలుసు. సరస్వతీ దేవి అపారా జ్ఞానవంతురాలు చక్కని చదువు ఉంటే అన్ని సమస్యలు తీరతాయని పండితుల బాషణ. సరస్వతీ దేవి కటాక్షం కలగాలంటే నిత్యం ఆ తల్లి ప్రార్థన అలవర్చుకోవాలి. తద్వారా ఓ నీతివంతమైన క్రమబద్ధమైన ప్రణాళికతో కూడిన జీవితం అలవడుతుంది. సుందరమైన ఆ తల్లిచిత్రం చూడగానే ఓ మంచి భావం పుట్టుకొస్తుంది. శేష వస్త్రాలు ధరించి బంగారు పీఠంపై ఆసినురాలయిన తల్లి ఓ చేతిలో వీణ మరో చేతిలో పుస్తక ధారణ, పాదాల దగ్గర హంసుండటం చూస్తే ఆ తల్లి బహు ప్రజ్ఞావంతురాలు అనే భావన కలుగుతుంది. ప్రతి గృహంలో సరస్వతీ దేవి చిత్ర పటం ఉంటే ఆ గృహాలలో చదువులకు కొరత ఉండదు నేడు చాలా మంది పసిపిల్లలకు అక్షరా భ్యాసం బాసరలో సరస్వతీ దేవి విగ్రహం ముందు చేయుట కద్దు. ఆ తల్లి సమక్షంలో అక్షర జ్ఞానం జరిగితే ఎనలేని ప్రజ్ఞ పిల్లలకు అలవడుతుందని ఓ నమ్మకం, విశ్వాసం బాసర వెళ్లలేని వారు వారి గృహాలలోనే ఓ పెద్ద పాత్రలో బియ్యం పోసి, వాటి ముందు సరస్వతీ దేవి చిత్ర పటం ఉంచి చక్కగా అలంకరించి, భక్తి శ్రద్దలతో పిల్లలకు 'అ, ఆ'లు దిద్దుసద్దుంటారు. ఓ వైపు పురోహితుడు మంత్రోచ్ఛారణ జరుగుతుండగా, మరో వైపు పిల్లలకు ఆ దేవి కటాక్షం ఉండాలని కోరుకుంటారు. తల్లి దండ్రులు, సరస్వతీ దేవి అందరిని కరుణించే దయా మాత ప్రతి దినం సరస్వతీ దేవి శ్లోకం లేదా 'సరస్వతీ నమస్తుభ్యం' అని మనసులో ఆనుకుంటే కూడా అపార విజ్ఞాన సంపదలు మనకు కలుగుతాయి. కలువ పుష్పంపై వీణ వాయిస్తూ చక్కటి రాగాలాపన చేసిది ఆ సరస్వతీ మాతనే మాఘ శుద్ధ పంచమి రోజు సరస్వతీ దేవి జన్మదినం దీన్నే వసంత పంచమి శ్రీపంచమీ అని కూడా పిలుస్తారు. సరస్వతీ దేవికి మరో పేరు వాగ్దేవి మన హక్కు మన ప్రవర్తన, జీవన శైలి అంతా ఆమెకు అవగాహన ఉంటుంది. సమస్యలకు కృంగిపోకుండా ఆ దేవి స్మరణ విశేషమైన ఫలం కలుగుతుంది. బుద్ధి, జ్ఞానం అంతా ఆ దేవిలోనే విక్షిప్తమై ఉన్నాయి సరస్వతీ దేవి కటాక్షంతోనే సమస్త విజ్ఞానం అలవడుతుంది. విజ్ఞానం, విద్య ఎక్కడ ఉంటుందో అక్కడ డబ్బు పుష్కలంగా వస్తుంది. విద్య శోభిస్తే లక్ష్మీ మనవెంట ఉంటుంది. అందుకే చదువుల తల్లి అనుగ్రహం ఉండాలంటారు. నేడు మేదో సంపన్నులకు అపారా జ్ఞానం కలవారిని చదువుల తల్లి వారిని కరుణించిందని అటువంటి వారిని సరస్వతీ పుత్రుడు సరస్వతీ పుత్రిక అని పిలువడం చూస్తూనే ఉన్నాం. చక్కటి తైల వర్ణ చిత్రం గృహంలో ఉంచి పూజిస్తే ఆ వాగ్దేవి కరుణ ఉంటుంది. వాగ్దేవి నమో నమ అని తలుస్తుంటే చాలు దేవి ఆశిస్తులు ఉంటాయి. అందుకే నేడు పరీక్షల సమయంలో ప్రతి విద్యా సంస్థ ముందుగా సరస్వతీ దేవి పూజ గావించి, దేవి ఆశిస్తులు తీసుకుంటారు. అదే వారి విజయానికి సూచిక ఏదో మొక్కు బడిగా సరస్వతి దేవి పూజ చేశాం. మాకు విజయం వస్తుంది అని మూఢ భావంతో కొందరు ఉంటారు అటువంటి మూఢ భావాలను ఆ తల్లి దగ్గరకు తీసుకుపోరాదు. అటువంటి హియమైన వాటికి విలువ ఉండదు. ప్రతి రోజు ఉదయ కాలం రేడియోలో వచ్చే సంగీత సుప్రభాతం వింటే దాలు దుష్ట శక్తులు పారిపోయి శుభం కలుగుతుంది. ప్రతి ఒక్కరూ శుచిగా ఆ దేవిని మనసులో స్మరించుకుని క్రమశిక్షణతో చదువు కుంటే ఉత్తమ ఫలితాలు సాధిస్తారు.

- కనుమ ఎల్లారెడ్డి

# నీది నాది కాదు.. మనది !

**సంసారమన్నాక మనస్పర్థలు, గొడవలు సహజమే! అయితే దంపతుల్లో ఎవరో ఒకరు రాజీపడి వీటిని సద్దుమణిగేలా చేస్తేనే కాపురం సజావుగా ముందుకు సాగుతుంది. కానీ ఇలా అర్థం చేసుకునే తత్వమున్న దంపతులు ఈ కాలంలో చాలా అరుదుగానే కనిపిస్తున్నారంటున్నారు నిపుణులు.**

ఇందుకు ఆర్థిక స్వాతంత్ర్యం, అసూయాద్వేషాలు, పురుషాధిపత్యం.. వంటివెన్నో కారణాలు కావచ్చు. అయితే వీటి కారణంగా ఇద్దరి మధ్య పలు విషయాల్లో వచ్చే చిన్న చిన్న భేదాభిప్రాయాలు అనుబంధాన్ని తెగే దాకా లాగుతున్నాయని కొన్ని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. మరి, ఇలా జరగకూడదంటే ఈ కాలపు దంపతులు కొన్ని విషయాలు దృష్టిలో ఉంచుకోవాలని చెబుతున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు.



**ఓ మెట్టు దిగండి....** వివాహ బంధమంటే ఎన్నో బరువు బాధ్యతలతో కూడుకున్నాది. పెళ్లి కాక ముందు వరకు ఎలా ఉన్నా.. పెళ్లయ్యాక మాత్రం దంపతులిద్దరూ ఒకరికొకరు కొన్ని విషయాల్లో సర్దుకుపోవడం తప్పనిసరి! అయితే ఈ కాలపు దంపతుల్లో ఇది కొరవడుతోందని చెబుతున్నారు నిపుణులు. ఒకరి మాటలు-అభిప్రాయాలతో మరొకరు ఏకీభవించకపోవడం, పరిణతితో ఆలోచించలేకపోవడం.. వంటివే ఇద్దరి మధ్య గొడవలకు కారణమవుతున్నాయి. అయితే వీటిని ఇలాగే వదిలేస్తే అనుబంధానికే ముప్పు వాటిల్లచ్చు. కాబట్టి ఇలాంటి కలతల్ని దూరం చేసుకోవాలంటే.. ఇద్దరూ కూర్చొని మాట్లాడుకుంటేనే సాధ్యమవుతుంది. ఒకవేళ భార్యాభర్తలిద్దరిలో ఒకరు కాస్త మొండిగా ఉన్నా.. మరొకరు ఓ మెట్టు దిగితే తప్పులేదు. ఫలితంగా గొడవలూ సద్దుమణుగుతాయి. ఎదుటివారూ మీ ఓపికను అర్థం చేసుకొని వారి ప్రవర్తననూ క్రమంగా మార్చుకునే అవకాశాలుంటాయి.

**ఇద్దరిదీ.....** ఈ తరం దంపతుల్లో భేదాభిప్రాయాలు రావడానికి ముఖ్య కారణమేదైనా ఉంది అంటే అది డబ్బే అంటున్నారు నిపుణులు. ఇద్దరూ రెండు చేతులా సంపాదించడం, ఆర్థికంగా ఒకరిపై ఒకరు ఆధారడకపోవడం, పొదుపు-మదుపు విషయాల్లో ఎవరి నిర్ణయాలు వాళ్ల తీసుకోవడం వల్ల.. ఇద్దరి మధ్య దూరం అగాథంలా పెరిగిపోతోంది. ఒకానొక దశలో ఇది బయటపడి.. తెగతెంపుల దాకా వెళ్లినా ఆశ్చర్యపోనవసరం లేదు. అందుకే భార్యాభర్తలిద్దరూ ఎవరెంత సంపాదించినా, ఎంత ఖర్చు పెట్టినా, ఎంత పొదుపు చేసినా.. దాపరికం లేకుండా అన్ని విషయాలు పంచుకోవడం అత్యుత్తమం అంటున్నారు నిపుణులు. అలాగే ఆస్తులు కొన్నా, రుణాలు చెల్లించినా.. కలిసే పెట్టుబడి పెట్టడ వల్ల ఇద్దరూ బాధ్యతాయుతంగా వ్యవహరించే అవకాశముంటుంది. ఈ కలుపుగోలుతనమే ఆలుమగలిద్దరినీ శాశ్వతంగా కలిపి ఉంచుతుంది. ❑




# మూడో వన్డేలోనూ భారత్‌దే విజయం

## కివీస్‌తో వన్డే సిరీస్ 3-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసిన భారత్

### 90 పరుగుల తేడాతో మూడో మ్యాచ్ గెలుపు

**ఇండోర్:** కొత్త ఏడాదిలో టీమిండియా మంచి జోరు మీద కనిపిస్తోంది. ఇప్పటికే శ్రీలంకతో జరిగిన టి20, వన్డేసిరీస్‌లను నెగ్గినభారత్ తాజాగా న్యూజిలాం డ్‌పైనా అదే జోరుతో విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. ఒక్కమ్యాచ్‌ను కూడా కివీస్‌కు వదలకుండా మొత్తంమూడు మ్యాచ్‌ల విజయం సాధించింది. ఇండోర్‌లో జరిగినమూడో వన్డేలోభారత్జట్టు 90 పరుగులతేడాతో న్యూజిలాండ్‌పై భారీ విజయంసాధించింది. 386 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిననన్యూజిలాండ్ 41.2 ఓవర్లలో 295 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ డెవాన్ కాన్వే 100 బంతుల్లో 138 పరుగులు చేసాడు. 12ఫోర్లు, ఎనిమిది సిక్సర్లు సాధించాడు. ఒంటరిపోరాటమే చేశాడు. హెన్రీ నికోల్స్ 42 పరుగులతో పర్వాలేదనిపించాడు. ఇద్దరుమినహా మిగిలిన ప్లేయర్లు దారుణంగా విఫలం అయ్యారు. దాంతోభారత్ ఖాతాలో మూడో వన్డేకూడా చేరింది. భారీ లక్ష్యఛేదనతో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు హార్దిక్ పాండ్యా తొలి ఓవర్‌లోనే డెబ్బతీసాడు. డేంజరస్ బ్యాటర్ ఫిన్ అలెన్‌ను బౌల్డ్‌చేసి భారత్‌కు తొలివికెట్‌ను అందించాడు. అయితే వన్‌డౌన్‌లో వచ్చిన నికోల్స్‌తోకలిసి మరో ఓపెనర్ కాన్వేజట్టును ముందుకు కొనసాగించాడు. ఇద్దరూ రెండో వికెట్‌కు 105 పరుగులజోడించారు. ప్రమాదకరంగా మారిన ఈ జంటను కుల్దీప్ విడదీశాడు. నికోల్స్ కుల్దీప్ బౌలింగ్‌లో ఎల్బీగా ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన డారిల్‌మిచెల్ 24 కాసేపు కాన్వేకు అండగా నిలిచాడు. కాన్వే మిచెల్‌జంట మూడో వికెట్‌కు 78 పరుగులు జోడించింది. అయితే ఈదశలో బౌలింగ్‌కువచ్చిన శార్దూల్ వరుస బంతుల్లో మిచెల్, టామ్ లాథమ్‌లను ఔటచేసి భారత్‌కు బ్రేకిచ్చాడు. సెంచరీ అనంతరం కాన్వేకూడా ఔట్ అయ్యాడు. ఆతలుపెట్టకున్న బ్రేస్‌వెల్‌ను ఇషాన్‌కిషన్ స్టంపౌట్‌చేసాడు. దాంతో కివీస్‌ఓటమి ఖాయం అయింది. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన భారత జట్టులో ఓపెనర్లు శుభమన్‌గిల్, రోహిత్‌శర్మలు శతకాలతో చెలరేగారు. గిల్ 789 బంతుల్లో 112 పరుగులు చేసాడు. 13 ఫోర్లు ఐదు సిక్సర్లు రోహిత్‌శర్మ ఐదు సిక్సర్లుసాధించా డాడు. రోహిత్‌శర్మ 85 బంతుల్లో 101పరుగులుచేసాడు. తొమ్మిదిఫోర్లు, ఆరుసిక్స్ లతో చెలరేగిపోయారు. వీరిధాటికి భారత్ ఒకదశలో 24.1 ఓవర్లలో 200 మార్కునమోదుచేసింది. ఆసమయంలో భారత్ 450కిపైగా పరుగులుచేస్తుందని అంచనాచేసారు. అయితే సెంచరీలతర్వాత వీరిద్దరూ ఔట్ అవడం, తర్వాత వచ్చిన బ్యాటర్లు విఫలం కావడంతో భారత్ 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 385 పరుగులుచేసింది. కివీస్ బౌలర్ డఫీ, టిక్నర్‌లు చెరో మూడువికెట్లుతీసారు.



## ఓపెనర్ల సెంచరీలతో కివీస్‌కు వణుకు!

**ఇండోర్:** భారత్ న్యూజిలాండ్‌జట్లమధ్య జరుగుతున్న మూడో వన్డేలో స్టార్ ఓపెనర్లు రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్‌సెంచరీలుసాధించారు. న్యూజిలాండ్‌తో ఇండోర్‌వేదికగా జరుగుతున్న చివరి వన్డేలో ముందుగా రోహిత్‌శర్మ సెంచరీ సాధించగా ఆవెంటనే యువ ఓపెనర్‌శుభమన్‌గిల్ శతకం సాధించాడు. రోహిత్‌శర్మ 85 బంతుల్లో తొమ్మిదిఫోర్లు, ఆరుసిక్సర్లతో సెంచరీ సాధించాడు. 101 పరుగులుచేసాడు. గిల్‌కూడా 73 బంతుల్లో 13 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 104 పరుగులుచేసి చెలరేగిపోయాడు. ఈ సిరీస్‌లో గిల్‌కు ఇది రెండోసెంచరీకాగా మూడేళ్ల తర్వాత రోహిత్‌శర్మ శతకం సాధించాడు. చివరిసారిగా 2020లో బెంగుళూరువేదికగా ఆసీస్ సెంచరీబాదిన రోహిత్ గడచిన మూడేళ్లగా నిలకడలేమి ఫామ్‌తో ఇబ్బందిపడ్డాడు. ఈసెంచరీతో అత్యధిక సెంచరీలు బాదిన జాబితాలో రికీపాంటింగ్ సరసన రోహిత్ నిలిచాడు. 365 ఇన్నింగ్స్‌లో రోహిత్ రికీ 30 సెంచరీలుచేస్తే రోహిత్‌శర్మ 234 ఇన్నింగ్స్‌లోనే ఈరికార్డుసాధించాడు. సచిన్ టెండూల్కర్ 49సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు. కోహ్లీ 261 ఇన్నింగ్స్‌లో 46 సెంచరీలతో రెండోస్థానంలో ఉన్నాడు. మ్యాచ్‌కుముందే సెంచరీచేస్తానని చెప్పిన రోహిత్ మాట నిలబెట్టుకున్నాడు. ఆరుసిక్స్‌లు బాదిన రోహిత్‌శర్మ వన్డేక్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన బ్యాటర్లజాబితాలోనిలిచాడు. ఈక్రమంలోనే శ్రీలంక దిగ్గజం సనత్‌జయసూర్య 272ను రోహిత్ అధిగమించాడు. షాహిద్ ఆఫ్రిది 351, క్రిస్‌గేల్ 331 రోహిత్‌కంటేముందున్నారు.

## పేసర్ షమీకి షాక్.. మాజీ భార్యకు భరణం ఇవ్వాల్సిందే!



**కోల్‌కతా:** భారత స్టార్‌పేసర్ మహ్మద్‌షమీకి కోర్టులో చుక్కెదురయింది. షమీ మాజీ భార్య హసీన్‌జహాన్‌కు ఆతడు నెలకు లక్షా 30 వేల చొప్పున భరణం చెల్లించాలని కోల్‌కతాకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఇందులో రూ.50వేలు మాజీ భార్య హసీన్‌ఖర్చుల నిమిత్తం కుమార్తెపోషణకోసం మరో 80వేలు ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ జంట విడిపోయిన అనంతరం కూతురు తన తల్లి హసీన్‌జహాన్‌వద్దే ఉంటోంది. ఈ భరణంపై హసీన్ అసంతృప్తి వ్యక్తంచేసింది. తమ ఖర్చులకోసం భరణం కింద నెలకు రూ.10 లక్షలు ఇవ్వాలని ఆమెకోరింది. ఇందులో రూ.7 లక్షలు తన ఖర్చులకోసం కాగా మిగిలిన ఖర్చులుమూడు లక్షలు తన కుమార్తెకోసమని ఆమె చెపుతోంది. ఈ కేసుపై ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు సోమవారం తీర్పుచెప్పింది. ఈతీర్పుపై అసంతృప్తి వ్యక్తంచేసిన హసీన్‌జహాన్ ఉన్నతన్యాయస్థానంలో అప్పీలుచేస్తామని ప్రకటించింది.

## రాహుల్ అతియాల వివాహబంధం

### ఖండాలాలో ఇరుకుటుంబాలమధ్య ఒక్కటయిన జంట



ముంబయి: భారత స్టార్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఇంటివాడయ్యాడు. కొన్నేళ్లుగా తానుప్రేమిస్తున్న సినీ నటి అతియాశెట్టిని సోమవారం వివాహమాడాడు. మహారాష్ట్రలోని ఖండాలాలో అతియా తండ్రి బాలీవుడ్‌నటుడు సునీల్‌శెట్టికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో వీరి పెళ్లిజరిగింది. ఇరుకుటుంబాల సభ్యులు సన్నిహితు లసమక్షంలో రాహుల్, అతియాలు ఒక్కటయ్యారు. పెళ్లి అనంతరం ఈ జంట బయట వేచిఉన్నమీడియా ప్రతినిధుల ముందుకువచ్చి ఫోటోలకు ఫోజులిచ్చింది. తమ పెళ్లిఫోటోలను రాహుల్ అతియా సామాజిక మాధ్యమాల్లోకూడా పోస్టుచేసారు. అతియా వెలుగులో నేను ప్రేమించడం నేర్చుకున్నా. ఈరోజు అత్యంత ఇష్టమైన వ్యక్తులమధ్య మా ఇంట్లోమేం పెళ్లిచేసుకున్నామని తెలిపారు. ఇది మాకెంతో ఆనందాన్నిచ్చే అంశమని, మా ఈ ప్రయాణానికి మీ అందరి ఆశీస్సులుకావాలని రాహుల్ అన్నాడు. 30 ఏళ్ల రాహుల్ తనతో సమాన వయసున్న అతియాతో కొన్నేళ్లనుంచి ప్రేమలో ఉన్నాడు. కొంతకాలం తమ ప్రేమను దాచి ఉంచిన ఈ జంట తర్వాత బహిరంగపరిచింది. పెళ్లికోసమే రాహుల్ న్యూజిలాండ్‌తోవన్డే, టి20 సిరీస్‌లకు దూరంగా ఉన్నాడు.

## ఐసిసి టీమ్ ఆఫ్‌ది ఇయర్ ఎంపిక

### మహిళల్లో ముగ్గురు, పురుషుల్లో ఇద్దరు భారత్‌జట్టునుంచి ఎంపిక



**న్యూఢిల్లీ:** వన్డేఫార్మాట్‌లో గత ఏడాది అద్భుతంగా రాణించిన ఆటగాళ్లతోకూడిన వన్డే టీమ్ ఆఫ్‌ది ఇయర్ 2022ను ఐసిసి ప్రకటించింది. పురుషులు, మహిళల జట్లను ఐసిసి విడుదలచేసింది. వీటిలో ఐదుగురికి ఛాన్స్‌రాగా ముగ్గురు మహిళా క్రికెటర్లు న్నారు. పురుషులవిభాగంలో టీమిండియా నుంచి ఇద్దరు ఆటగాళ్లకు అవకాశం దక్కింది. ఇందులో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, మాజీ సారథి విరాట్‌కోహ్లీ. డబుల్‌సెంచరీసాధించిన ఇషాన్‌కిషన్, గిల్‌కు ఐసిసి ప్రకటించిన జట్టుకు పాకిస్తాన్ సారథి బాబర్ ఆజమ్‌ను కెప్టెన్‌గా ఎంపికచేసింది. భారత్‌నుంచి మిడిలార్డర్ బ్యాటర్‌తోపాటు బౌలర్ సమ్మెకు సెలక్షన్‌చేయడం విశేషం. గత ఏడాది వరుసగా అర్ధశతకాలుసాధించిన శ్రేయస్ అయ్యర్‌తోపాటు వన్డేల్లో అద్భుతంగా బౌలింగ్‌చేసిన సిరాజ్‌కు మాత్రమే అవకాశం దక్కింది. అయ్యర్ 17 మ్యాచ్‌ల్లో 724 పరుగులుసాధించగా సిరాజ్ 15 వన్డేల్లో 24 వికెట్లుతీసాడు. జింబాబ్వేకు సంచలన విజయాలు అందించిన ఆ జట్టు బ్యాటర్ సికిందర్‌రజాను ఎంపికచేసిన ఐసిసి బంగ్లా ఆల్‌రౌండర్ మెహిదీ హాసన్‌ను కూడా తీసుకుంది. ఆస్ట్రేలియా యువబ్యాటర్ ట్రావిస్ హెడ్, వెస్టిండీస్‌నుంచి షైహోప్, న్యూజిలాండ్ తాత్కాలిక కెప్టెన్ టామ్ లాథమ్‌ను ఎంపికచేసింది. ఇ మొత్తం11మంది సభ్యుల్లో ఇద్దరు ఆల్‌రౌండర్లుండగా, ఐదుగురు స్పెషలిస్టు బ్యాటర్లు, మరోనలుగురు బౌలర్లు ఉన్నారు. కేవలం ఒకేఒక్క స్పిన్నర్ ఆడమ్‌జంపామాత్రమే తుదిజట్టులోకి తీసుకున్నారు. ఎంపిక, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్‌లనుంచి ఒక్కరికీ ఛాన్స్‌లేదు. ఐసి మహిళా జట్టులో మహిళల వన్డే టీమ్ ఆఫ్‌ది ఇయర్జట్టులోనూ ముగ్గురుభారత్‌ప్లేయర్లుస్థానం సంపాదించారు. ఇద్దరు బ్యాటర్లు కాగా మరొకరు బౌలింగ్ జాబితాలో దక్కించుకున్నారు. టీమ్ ఇండియా మహిళా కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్, వైస్‌కెప్టెన్ స్మృతి మంధాన, టాప్ బౌలర్‌రేణుకాసింగ్‌ను ఐసిసి ఎంపికచేసింది. స్మృతి మంధాన గత క్యాలెండర్‌సంవత్సరంలో ఒకసెంచరీ ఆరు అర్ధశతకాలను నమోదుచేయగా కెప్టెన్ హర్మన్ రెండుసెంచరీలు, ఐదు అర్ధశతకాలను చేసింది. ఇరేణుకాసింగ్‌కేవలం ఏడు మ్యాచ్‌ల్లోనే 18 వికెట్లుతీసింది. ఐసిసి ప్రకటించిన 2022 జట్టులో అలిస్సా హీలీ, బెత్‌మూనీ, స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్‌కౌర్, రేణుకాసింగ్, లారా వోల్వార్ట్, అయబొంగా ఖాకా, షబ్నిమ్ ఇస్మాయిల్, నాట్‌స్కైవర్‌సోఫీ ఎక్లెస్టోన్ అమేలియా కెర్ వంటి స్టార్లున్నారు.

## ఆటో రంగంలోనూ ఉద్యోగాల కోత షురూ

**వాషింగ్టన్, జనవరి 24:** ఇప్పటి వరకు ఐటి రంగంలోని కంపెనీలు మాంద్యం, ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో భారీగా ఉద్యోగుల కోతలను ప్రకటించాయి. అయితే ఇప్పుడు ఈ కోతలు దావానలం ఇతర రంగాలకు కూడా పాకుతోంది. ఈ క్రమంలో అమెరికాకు చెందిన ప్రముఖ కార్ల తయారీదారు ఫోర్డ్ కూడా ఉద్యోగుల తొలగింపులకు దిగుతోంది. యుఎస్ కార్ల తయారీ సంస్థ ఫోర్డ్ యూరోప్‌వ్యాప్తంగా 3,200 మంది ఉద్యోగులను తొలగించేందుకు ప్రయత్నిస్తోంది. దీనికి తోడు కంపెనీ కొన్ని ఉత్పత్తుల అభివృద్ధి పనులను యుఎస్‌కి మార్చాలని ప్లాన్ చేసినట్లు తెలిసింది. అందుకే కంపెనీ అభివృద్ధి పనులలో 2,500 మంది, అడ్మిన్ డిపార్ట్‌మెంట్లో 700 మందిని తొలగించాలని చూస్తోంది. కంపెనీ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల జర్మనీకి చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభావితమవుతారని తెలుస్తోంది. కార్‌మేకర్ కొలోన్ సైట్‌లో దాదాపు 14వేల మంది ఉద్యోగులను కలిగి ఉంది. అలాగే ఐరోపాలో సుమారు 45వేల మంది ఉద్యోగులకు ఉపాధి కల్పిస్తోంది. అయితే ఈ తొలగింపులు జర్మనీకి పరిమితం అవుతాయా లేక రానున్న కాలంలో మరింతగా పెరుగుతాయా అనే విషయంపై ఎలాంటి స్పష్టత లేదు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా రవాణా వాహనాలను శిలాజ ఇంధనం నుంచి ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలని ప్రభుత్వాలు నిర్ణయించాయి. దీనిలో భాగంగా ఆటో తయారీ సంస్థలకు, జట్టు వినియోగదారులకు మంచి ప్రోత్సాహకాలను కూడా అందిస్తున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని ఫోర్డ్ మోటార్స్ కొత్తగా 7 ఎలక్ట్రిక్ మోడళ్లను మార్కెట్లోకి తెచ్చేందుకు సిద్ధమవుతోంది. వీటి కోసం జర్మనీ, టర్కీలలో తయారీ సైట్లను కూడా ప్లాన్ చేస్తోంది.




## సంపన్నుల్లో అదానీ నంబర్ 4

**న్యూఢిల్లీ, జనవరి 24:** ప్రపంచ సంపన్నుల జాబితా నుంచి బిలియనీర్, అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, గౌతం అదానీ నాలుగో స్థానానికి పడిపోయారు. తాజా బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఉన్నారు. గత 24 గంటల్లో అదానీ నికర విలువ 872 మిలి యన్ డాలర్లకు పడిపోయింది. గత యేడాది నుంచి అదానీ 683 మిలియన్‌డాలర్ల సంపదను కోల్పోయారు. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, ఫ్రెంచ్ విలాసవంతమైన బ్రాండ్ లూయిస్ విట్టన్ వ్యవస్థాపకుడు బెర్నార్డ్ ఆర్నాల్ట్ మొత్తం నికర విలువ 188 బిలియన్ డాలర్లు టాప్‌లో ఉన్నారు. టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ 45 బిలియన్ డాలర్లతో నికర విలువతో రెండో స్థానంలో ఉండగా, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 121 బిలియన్ డాలర్లతో మూడోస్థానంలోకి దూసుకొచ్చారు. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ 84.7 బిలియన్ డాలర్ల నికర విలువతో ప్రపంచంలోని పదకొండవ సంపన్న వ్యక్తిగా నిలిచారు. అంతకుముందు ముఖేష్ అంబానీ తొమ్మిదో స్థానంలో ఉన్నారు. మరో వైపు చైనాలో మాంద్యం దెబ్బ చైనాకు చెందిన బిలియనీర్ హుయ్ కా యాన్‌ను గట్టిగా తాకిం ది. అతిపెద్ద రియల్ ఎస్టేట్ ఎవర్‌గ్రాండే గ్రూప్‌కు చైర్మన్ యాన్ సంపద ఏకంగా 93శాతం కుప్ప కూలింది. 42 బిలియన్ డాలర్ల సంపద కాస్తా 3 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఇండెక్స్‌లో అదానీ ఈ జాబితాలో మూడో స్థానం నుంచి ప్రస్తుతం నాలుగవ స్థానం లో



## ఐఐఎఫ్ఎల్ ఫలితాలు భేష్

**ముంబై, జనవరి 24:** ఐఐఎఫ్ఎల్ వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసిక ఫలితాలను తాజాగా విడుదల చేసింది. ఈ క్రమంలో 10శాతం ఆదాయ వృద్ధిని నమోదు చేస్తూ రూ.415 కోట్లకు చేరుకుంది. మూడవ త్రైమాసికంలో మంచి ఫలితాలతో పాటు తన ఇన్వెస్టర్లకు మరిన్ని లాభాలను అందించాలని కంపెనీ నిర్ణయించింది. మంచి ఆర్థిక ఫలితాలను నమోదు చేసిన కంపెనీ ప్రతి షేరుకు రూ.17 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. దీనికి తోడు ఇన్వెస్టర్లు కలిగి ఉన్న ఒక్కో షేరుకు మరో షేరును బోనస్ రూపంలో ఐఐఎఫ్ఎల్ అందించనుంది. దీనికి తోడు షేర్లను 1:2 రేషియోలో స్ప్లిట్ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు మార్కెట్లో లిక్విడిటీని పెంచాలని కంపెనీ భావిస్తోంది. దీనికి తోడు 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను కూడా ప్రకటించారు. ఐఐఎఫ్ఎల్ వెల్త్ మేనేజ్‌మెంట్ డిసెంబర్ త్రైమాసికంలో నికర లాభం 12.2శాతం పెరిగి రూ.171.54 కోట్లకు చేరుకుంది. మూడవ త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ.530.95 కోట్లుగా ఉంది. గత యేడాది ఇదే త్రైమాసికంలో రూ.570.62 కోట్లతో పోలిస్తే ప్రస్తుతం 7శాతం తగ్గింది. ప్రకటనల నేపథ్యంలో స్టాక్ తన యేడాది గరిష్టస్థాయి ధర అయిన రూ.2,029.65 స్థాయికి చేరుకుంది. డివిడెండ్ చెల్లింపుకు జనవరి 30, 2023ని రికార్డు తేదీగా కంపెనీ నిర్ణయించింది. కంపెనీ డివిడెండ్ సొమ్మును ఇన్వెస్టర్లకు ఫిబ్రవరి 18, 2023 కొవలాం లేదా అంతకుముందు చెల్లిస్తుందని తెలుస్తోంది. ఇదే క్రమంలో మార్చి 18, 2023 నాటికి స్టాక్ స్ప్లిట్ పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్ల తెలియ చేయలేదు. కనక 2023

## 'లాకర్' గడువు పొడిగించిన ఆర్‌బిఐ

**ముంబై, జనవరి 24:** సవరించిన సేఫ్ డిపాజిట్ లాకర్ల ఒప్పందాలను కస్టమర్లతో బ్యాంకులు కుదుర్చుకోవాల్సి ఉండగా, ఇందుకు ఈ యేడాది చివరి వరకు గడువును ఆర్‌బిఐ పొడిగించింది. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుగుణంగా లాకర్ల ఒప్పందాల్లో మార్పులు చేసి, వాటిపై కస్టమర్ల సమ్మతి తీసుకోవాలంటూ 2021 ఆగస్టులోనే ఆర్‌బిఐ అన్ని బ్యాంకులను కోరింది. "పెద్ద సంఖ్యలో కస్టమర్లు సవరించిన లాకర్ ఒప్పందాలపై సంతకాలు చేయాల్సి ఉన్నట్లు మా దృష్టికి వచ్చింది. గడువులోపు లాకర్ ఒప్పందాలను తిరిగి కుదుర్చుకోవాలంటూ కస్టమర్లకు చాలా వరకు బ్యాంకులు ఏప్రిల్ 30 నాటికి లాకర్ ఒప్పందాలను తిరిగి కుదుర్చుకోవాల్సిన విషయాన్ని కస్టమర్లకు బ్యాంకులు విధిగా తెలియచేయాలని కోరాం. జూన్ 30నాటికి కనీసం 50శాతం, సెప్టెంబర్ 30నాటికి కనీసం 75శాతం కస్టమర్లతో ఒప్పందాలు చేసుకోవాలి. ఒప్పందం కాపీని కస్టమర్‌కు అందించాలి" అని తాజా ఆదేశాల్లో ఆర్‌బిఐ పేర్కొంది. జనవరి1 నాటికి ఒప్పందాలు చేసుకుని లాకర్లను స్తంభింపచేస్తే, వాటిని తిరిగి విడుదలచేయాలని ఆదేశించింది.




## 'వాషింగ్టన్ పోస్ట్' అమ్మేస్తున్న బెజోస్

**న్యూయార్క్, జనవరి 24:** అమెరికాలో ప్రధాన వార్తాపత్రిక అయిన వాషింగ్టన్ పోస్ట్‌ను దాని యజమాని జెఫ్ బెజోస్ విక్రయించనున్నారంటూ ఆగ్రహాజ్యంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఫుట్‌బాల్ క్రీడను అమితంగా ఇష్టపడే ఆయన ఓ జట్టును కొనుగోలు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. అందుకోసమే ఆయన వాషింగ్టన్ పోస్ట్‌ను విక్రయించాలనుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ 'న్యూయార్క్ పోస్ట్' ఓ కథనాన్ని ప్రముఖంగా ప్రచురించింది. వాషింగ్టన్ పోస్ట్ అధికార ప్రతినిధులతో పాటు స్వయంగా జెఫ్ బెజోస్ కూడా వార్తల్ని ఖండించటమే కాని 'సిఎన్ఎన్' తెలిపింది. వాషింగ్టన్ పోస్ట్‌ను విక్రయించే ఆలోచన లేదని బెజోస్ స్వయంగా చెప్పినట్లు వెల్లడించింది. న్యూయార్క్ పోస్ట్ ప్రచురించిన కథనంలో ఏ మాత్రం వాస్తవం లేదని వారు పేర్కొన్నట్లు తెలిపింది. ఇదేవిషయాన్ని ఇటీవల వాషింగ్టన్ పోస్ట్ సీనియర్ ఉద్యోగులతోనూ బెజోస్ స్పష్టం చేసినట్లు రాసుకొచ్చింది. అయితే ఇటీవలే ఆయన సిఎన్ఎన్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో 'వాషింగ్టన్ కమాండర్స్' అనే ఫుట్‌బాల్ జట్టును కొనుగోలు చేసే ప్రయత్నాల్లో ఉన్నామనటమే పరోక్షంగా సంకేతాలిచ్చింది. 'వాషింగ్టన్ కమాండర్స్' జట్టు యాజమాన్యంలో చాలా నిర్వహణాలోపాలు ఉన్నట్లు వాషింగ్టన్ పోస్ట్ గతంలో పలు కథనాలను ప్రచురించింది. స్వయంగా జట్టుయజమాని డ్యాన్ స్నైడర్‌పైనా అనేక ఆరోపణలున్నాయని తెలిపింది.

## వాణిజ్యం

## కంపెనీ వృద్ధి కోసమే తొలగింపులు: పిచాయ్

**వాషింగ్టన్, జనవరి 24:** కంపెనీ వృద్ధి నెమ్మదించిన నేపథ్యంలోనే ఉద్యోగుల తొలగింపు విషయంలో కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ అన్నారు. ఈ విషయంలో స్పష్టమైన కట్టింపుతో, ముందస్తుగా నిర్ణయం తీసుకోకపోయి ఉంటే సమస్య మరింత పెద్దదై పరిస్థితి చాలా దారుణంగా మారి ఉండేది అని ఆయన అన్నట్లు బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. ఉద్యోగులతో నిర్వహించిన అంతర్గత సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు వెల్లడించింది. కేవలం ఉద్యోగుల తొలగింపులు ఈ ప్రక్రియ ఆగిపోదని కూడా పిచాయ్ తాజా సమావేశంలో స్పష్టం చేసినట్లు సమాచారం. బోనస్‌లు కంపెనీ వృద్ధికి అను సంధానించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో బాధ్యతాయుత నాయకత్వ హోదాల్లో ఉన్న అందరికీ ఈ యేడాది బోనస్‌లు తగ్గుతాయని ఆయన స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు సుదీర్ఘకాలం కంపెనీలో పనిచేసి తాజాగా ఉద్యోగం కోల్పోయిన వారికి పరిహార ప్యాకేజీని సిద్ధం చేస్తున్నట్లు మరో ఉన్నతాధికారి పేర్కొన్నారు. ప్రాధాన్య అంశాల్లో పెట్టుబడులను కొనసాగించి, కంపెనీ భవిష్యత్తును పరి రక్షించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రుత్ పోరాట్ అన్నారు. ఈ విషయంలో వీలైనంత త్వరగా, స్పష్టంగా వ్యవహరిస్తేనే దీర్ఘకాల పెట్టుబడులు పెట్టే సామర్థ్యం ఏర్పడుతుందని తాము భావించినట్లు ఆమె అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయంగా 12వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు గత శుక్రవారం గూగుల్ వెల్లడించిన విషయం విదితమే.




## సెన్సెక్స్ లాభం, నిఫ్టీలో నష్టం

**ముంబై, జనవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 37.08 పాయింట్లు పెరిగి 60,978.75 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ మాత్రం 0.25శాతం క్షీణించి 18,118.30 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.64గా ఉంది. టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, టెక్ మహీంద్రా, ఐటిసి, భారతి ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా కమ్యూనికేషన్స్ షేరు మంగళవారం 4.26శాతం క్షీణించి రూ.1,324 వద్ద నిలిచింది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీలాభం 7.3 శాతం కుంగడమే దీనికి కారణం. ఈయేడాది మూడో త్రైమాసికంలో జెన్సార్ టెక్ లాభాలు వార్షిక ప్రాతిపదికన రూ.56.8 కోట్ల నుంచి రూ.76.5 కోట్లకు పెరిగాయి. దీంతో కంపెనీ షేరు 3.18 శాతం పెరిగి రూ.228.50 వద్ద నిలిచింది. డిసెంబరు త్రైమాసికంలో మారుతీ సుజుకీ లాభం రెండింతలకుపైగా పెరిగింది. దీంతో ఈ సంస్థ షేరు 3.27 శాతం పెరిగి రూ.8,698.60 వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.